వారకాంత

[illegible]

పండిత

శ్రీపాటసుబ్రహ్మణ్యశాస్త్రులవారిచే

[illegible]

Te
894.8132
Su 566 v

కళాభివర్ధనీ పరిషత్తు నుండి

(ప్రకటింపబడినది)

రెడ్డి బ్రదర్సు, రాయవరము, గోదావరి

శ్రీ మేరీ ముద్రాక్షరశాల

రాయవరము, గోదావరిజిల్లా

అయ్యా!

గత పదునెనిమిదేండ్ల క్రిందట ఇచ్చట ముద్రాక్షరశాల నెలకొల్పి పంచాంగములు, పుస్తకములు, ఇతర చిల్లరపనులు స్వల్పకాలములో చక్కగ ముద్రణము గావించి యిచ్చుచున్నారము.

చక్కని అచ్చు. బాగమైన బయిండు. చౌకరేట్లు. ఒకసారి పనినిచ్చి చూడుడు!

ఇట్లు,

బ్రదర్సు

గోదావరిజిల్లా

DBA000005244TEL

కలాభివర్ధనీపరిషత్తు

వారకాంత

౬ అంకముల నాటకము

పండితశ్రీపాదసుబ్రహ్మణ్యశాస్త్రులవారిచే

రచియింపఁబడినది

రెండవ కూర్పు

కలాభివర్ధనీపరిషత్తునుండి

ప్రకటింపఁబడినది

వేంకట్రామ అండ్ కో

పబ్లిషర్సు అండ్ బుక్ సెల్లర్సు

౧౯౩౩ ఒంగోలు.

సర్వస్వామ్యసంకలితము వెల ౧—౦—౦

Re 1/-

Te
894.8132
Su 566 v

SHELF LISTED

మల్లిడి సత్తిరెడ్డి గారిచే

రాయవరమున శ్రీ మేరీముద్రాశాలలో

ముద్రింపఁబడినది

NATIONAL LIBRARY
NO. 5244
DATE 4.12.61
CALCUTTA

కళాభివర్ధనీపరిషత్తు

రాజపోషకులు

మ. రా. శ్రీ శ్రీరాజా నాయని వేంకటరంగారావుబహదరువారు మదరాసు

పోషకులు

మ. రా. శ్రీ	దామెర వేంకటలక్ష్మీనరసింహారావుగారు	వీరవరము
,,	పచ్చెళ్ల పద్దయ్యగారు	కొంకుదురు
,,	వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రిగారు	మదరాసు
,,	తూములూరి శివరామయ్యగారు బియే బియల్ వకీలు	నెల్లూరు
,,	పొణకా శేషారెడ్డిగారు	పోట్లపూడి
,,	తిక్కవరపు రామరెడ్డిగారు	నెల్లూరు
,,	పొణకా వీరారెడ్డిగారు	అల్లూరు
,,	మల్లిడి సత్యనారాయణరెడ్డిగారు	కుతుకులూరు
,,	ద్వారంపూడి రామారెడ్డిగారు	అనపర్తి
,,	కట్టి చిన వేంకటరెడ్డిగారు	రంగూను

కథ

అనగనగా కల్లూరి వేంకటేశ్వరరావు అని ఒక బ్రహ్మచారి రాజమహేంద్రవరములో ఉండేవాడు. బియే పరీక్షకు చదువుచుండగా అతనికి ఒక వితంతువుమీద మోహము కలిగినది. అంతట అతడు యుక్తిచేసి ఆమె యింటికి రాకపోకలు మొదలు పెట్టెను. సరాగాలు లోకాభిరామాయణాలు ప్రారంభమైనవి. ఇంట్లో ఎవరునులేనప్పుడు ఇద్దరూ కూడబలుక్కొన్నారు. పెండ్లి నిశ్చయమైనది.

అయితే మరునాడే ఆమె మేనమామ యింటికి కాకినాడ వెళ్లవలసి వచ్చినది. అక్కడ ఆమెకు జబ్బుచేసి హెచ్చుకాగా తండ్రి రాజమహేంద్రవరము తీసికొనివచ్చెను. వేంకటరావు ఆమెను చూచుటకు వెళ్లి మంచముమీదనే కూర్చుండెను. ఆమె అతని చేతులలో తన చేతులనుంచి ప్రాణములు విడిచినది.

తరువాత అతడు ఒకనాడు కోటిలింగాలకు స్నానమునకు వెళ్లి వచ్చుచుండగా ఒక బీదబ్రాహ్మణుని మీదనుండి గుఱ్ఱపుబండి పోయెను. వేంకటరావు అతనిని ఆసుపత్రికి తీసికొనివెళ్లెను; గాని అతడు బ్రతుకలేదు. చచ్చిపోవుచు ఆబ్రాహ్మణుడు తన కొమార్తెను వేంకటరావునకు అప్పగించెను.

ఆమె అతని యింట చాల నమ్మకముగా పెరుగుచుండెను. వేంకటరావునకు ఇద్దరుముగ్గురు పిల్లనిచ్చెదమనివచ్చిరి. తుదకతడు ఆమెను పెండ్లియాడుటకు నిశ్చయించుకొనెను. వేంకటసోమయాజి అనే ప్లీడరు ఆమెను వేంకటరావునకిచ్చి మహావైభవముతో పెండ్లిచేసెను.

ఈకథ చాల చమత్కారముగా పెంచి వ్రాయబడినది. గ్రంథముపేరు అనాథబాలిక. అచ్చులోనున్నది. వెల 0—12—0

కళాభివర్ధనీపరిషత్తు

రామవరము. గోదావరిజిల్లా

కలాభివర్ధనీపరిషత్తు

రాయవరము—గోదావరిజిల్లా

యజమానులు పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు

ఈపరిషత్తునుండి నవలలు, నాటకములు, పద్యకావ్యములు, చరిత్రలు, వివ్యాసములు మున్నగు గ్రంథములు ప్రకటింపఁబడుచున్నవి. మా గ్రంథములు అన్నియు అద్భుతకథా కల్పనా విలసితములై, మనోహరవర్ణనా బంధురములై, సముదారభావ పూరితములై, మనోజ్ఞపదలలితమగు నిర్దుష్టభాషలో వ్రాయఁబడి తళతళలాడు వెండిరేకులవంటి కాగితములమీద మిలమిల మెఱయు ముత్యములఁబోలు అక్షరములతో ముద్దులు మూటగట్టు నట్లుముద్రింపఁబడి ప్రకటింపఁబడుచున్నవి. మా పరిషత్తునుండి

ప్రబుద్ధాంధ్ర

అను సచిత్రమాస పత్రిక గూడ ప్రకటింపఁబడుచున్నది. ఈపత్రికను పెద్దపెద్దలు చాల ఘనముగా పొగడి యున్నారు. ఇందు వ్యాఖ్యానములు అను శీర్షికక్రింద లోకవృత్తములు చాల చక్కఁగా విమర్శింపఁబడుచున్నవి. సంవత్సరమునకు

చందా 2—0—0

గీతమంజరి

ఈ పేరుతో వివిధ విషయములను గుఱించి వ్రాయఁబడిన గీతములు ప్రకటింపబడినవి. ఇందలి లేఖినీగీతము, కర్షకగీతము మున్నగు వానిని అనేకులు మెచ్చుకొనియున్నారు. రెండవ కూర్పు అచ్చులో నున్నది. వెల 0—8—0

పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి గారిచే

వ్రాయఁబడిన యితరగ్రంథములు

వీరపూజ	భారతీయవీరుల చరిత్ర	1—0—0
శ్మశానవాటిక	పేరుపొందిన నవల	1—0—0
మిథునానురాగము	పొగడ్తలందిన నవల.	0—12—0
రామదేవవిజయము	నాటకము	0—6—0
సాహసిక రాజపుత్రము	,,	0—6—0
శృంఖల	విమర్శనము	0—6—0
విజయనగరరాజులకథలు		0—3—0
చిత్తూరురాజులకథలు		0—4—0
ఢిల్లీచక్రవర్తులకథలు		0—4—0
గోల్కొండనవాబులకథలు		0—2—0

కలాభివర్ధనీపరిషత్తు—రాయవరము—గోదావరిజిల్లా.

పీఠిక

ఈగ్రంథముయొక్క పేరును బట్టి యిది రెండవకూర్పు; గాని మొదటి కూర్పునకును దీనికిని ఏమియు సంబంధము లేదు. కథ అంతయు మారినది. పాత్రలు కొన్ని క్రొత్తవి చేర్పఁబడినవి. ప్రాఁతవి కొన్ని తొలఁగింపఁబడినవి. ఈతీరున అన్నివిధములను ఇది క్రొత్తనాటకము. ఇది మొదటి కూర్పు.

ఇది శ్రీరాజా మంత్రిప్రగడ భుజంగరావుబహాదరు వారి వారకాంత అను గ్రంథమును అనుసరించి వ్రాయఁబడినది; గాని మూలకథకును, దీనికిని చాల వ్యత్యాసము ఉన్నది. కొన్ని కారణముల వలనకథయిప్పటివఱకును కొనితేఁబడినది. గ్రంథము చదువునపుడు పాఠకులకు ఆవిషయము విశద మగును.

చాల కాలమునుండి దీనిని ప్రకటింపనుత్సాహము కలదు. అది యిప్పటికి నెఱవేఱినది. ఈచిన్ని నాటకమును వినీతుండనై ఆంధ్రసోదరుల యెదుట నుంచుచున్నాను.

మహేంద్రవాడ ఇట్లు

దుందుభి మాఘ పూర్ణిమ గ్రంథకర్త

ఇందలి పాత్రలు

పురుషులు

కేశవరావు
రామదాసు
నారాయణశాస్త్రి
గోపాలశాస్త్రి
వేంకటరాయఁడు
వెంకయ్య
సుబ్బారాయఁడు
వేంకటరావు
సుబ్బయ్య
వెంకన్న

స్త్రీలు

లక్ష్మి
పద్మాక్షి
కనకాంగి
పాప
చతురిక
పార్వతి

శ్రీ

వారకాంత

నాందీ—ప్రస్తావన

శ్రీకలితుండ నైతి సరసీజముఖీ, సగమేనఁ దాల్చి నిన్
లోకము లెల్ల మెచ్చ నని లోలత నగ్గొనియాడియాడి, మా
యాకలితుండనై శిరమునందు మఱొక్కతెఁ దాల్చి తన్న గా
నీకమలాస్య ముద్దుగొని ప్రేమముఁ జూపు భవుండు ప్రోచుతన్

సూత్రధారుఁడు—(ప్రవేశించి) అబిరా, ఇంకను నిశ్చితసమయము గాలేదు. అయిన నప్పుడే నాటకశాల యంతయు నిండి క్రిక్కిరిసిపోయినది. నటరాజానుగ్రహమా? రూపకనామప్రభావమా యిది? ఔరా, నేఁడిట్టిఁ జేరి సభా రంజనము రసికులే. మాప్రయాస వ్యర్థము గాదు. (ముందునకుఁ జని చేతులు జోడించి) రసికుల యెదుట ఇది విజ్ఞాపనము.

గీ. కార్యపరతంత్రులగువారి గౌరవమ్ము
బుధులకు విమర్శకుల రుచిమూలకమ్ము;
చెలిమి, పగయును మూలమ్ము సేయుచున్న
వదిరెయు గరువమ్ము, కర్తల కదిరెయు పూజ.

కాలము వాయువేగమనోవేగములఁ జనుచున్నది. వినాయకాన్వాహమును అందుల కనురూపముగ పొంగి పొరలు చున్నది. నదులకు వేసేల ఆనకట్టలు వేయవలెను? ఇదిగో తరలితిని—

(పోఁబోవును)

నటుఁడు—(ప్రవేశించి—సూత్రధారుని చేయిపట్టుకొని నిలిపి) బావా,

తొందర వలదు. గంట యోర్చినవారికి నిమిషము కష్టము గాదు. సభాస్తారుల యెదుటఁ జదువు మని గ్రంథకర్త పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి యీచీటి నంపెను.

(ఇచ్చును)

సూత్రధారుఁడు—(అందికొని) ఇదే చదువుచున్నాను. ఓసభాసదు లారా,

గీ. నూతనగభీరభావబంధురులు మీరు
గోల సుకుమారి నాకవితాకుమారి:
ముగ్ధకపిలుండ దాఁగిలిమూఁత లాడు
భావకౌముది విహరింపఁ బ్రార్థనమ్ము.

ఇఁక నొకటి;—

వ: గతిచెడి నీతిమాలి, మనకంటె నొకించుక హెచ్చుగా నధః
పతనము గన్న రోచాలుల వర్తనముల్ సరిసేయఁగా బహి
ష్కృతి కరణీయమో, చదువు చెప్పి వివేకము గొల్పి వారికి సం
చితగతి చేర్ప నౌనొ, యెటు సేయుట ధర్మమొ చర్చసేయుఁడీ:—

(నిష్క్రమించును)

ప్రథమాంకము—ప్రథమరంగము

ఊరిబైట శివాలయపు కోనేరు గట్టు

(సుబ్బారాయఁడు, వేంకటరావు కూర్చుండియుందురు)

వేంకటరావు—సుబ్బారాయఁడుగారూ, ఇంతకును భోగమువాళ్లు అంటే మీకంత పట్టుదల యెందులకు?

సుబ్బారాయఁడు—మిమ్ము నేనడిగే మాటకూడ అదే. ఏదో పూర్వు లేర్పఱిచిన నియమము. దానిని మనము ఉపయోగించుకొనకున్న మానె, దుర్వినియోగము చేయకుండినఁ జాలును.

వేంకట—అయితే పూర్వు లేర్పఱిచినంత మాత్రమున ఈకాలమున దానిని మనము అంధప్రాయముగ అనుసరింపవలసినదేనా? మన బుద్ధికుశలతకు వినియోగము వలదా? మన స్వాతంత్ర్యమును నిలుపుకొన నక్కఱ లేదా?

సుబ్బా—బుద్ధికుశలతను వినియోగించుకొనుటకును, స్వాతంత్ర్యమును నిలుపుకొనుటకును మూలము పూర్వులనిర్ణయమును తలక్రిందులు సేయుటయేనా?

వేంకట—సంస్కరణము అక్కఱ లేదంటారా మీరు?

సుబ్బా—చేయండి. అయితే దానికి మీకు ఒరవడి యేమి?

వేంకట—చూడండి పాశ్చాత్యసంఘమును?

సుబ్బా—నేనుగూడ అదే చెప్పుచున్నాను. చూడండి పాశ్చాత్య సంఘమును.

వేంకట—మీయభిప్రాయము నాకు తెలియుట లేదు.

సుబ్బా—పాశ్చాత్యులలో నృత్యమును, అభినయమును ఉన్నవి గావా?

వేంకట—అవును.

సుబ్బా—అవిగూడ మనకు ఉండవలెనా అక్కఱలేదా?

వేంకట—ఉండవలెను.

సుబ్బా—వానిని వారెట్లు ఉపయోగించుకొనుచున్నారు? వారి నృత్యమును మీరు చూచియేయుందురు.

వేంకట—చూచినాను. చాల ఆనందమైనది.

సుబ్బా—వారు నూర్గురో, ఇన్నూర్గురో చేరినంతమంది స్త్రీలును పురుషులును కలిసి—ఒక స్త్రీయు, నొక పురుషుఁడును కౌఁగిలించుకొని నృత్యము సేయుదురు. ఎవని భార్యతో వాఁడు నృత్యము సేయఁగూడదు. ఒకమాఱు నృత్యము చేసిన వారితో రెండవమాఱు నృత్యము సేయఁగూడదు. ఈసంగతులుగూడ మీరు తెలిసియుందురు.

వేంకట—తెలియును.

సుబ్బా—మఱి మనలోఁగూడ నృత్యకళ ఉండవలెనుగాదా!

వేంకట—ఉండవలె ననుటకు ఇది రెండవమాఱు.

సుబ్బా—నాకు బోధపడుటకు అడిగినచే పదిసార్లు అడుగుట అలవాటు. తమకు కోపము వద్దు. మనసంఘములో భోగమువాళ్లు—అనగా ఆశోలకు సంగతి గాదు. పెండ్లిచేసికొనకుండ స్థానములుగా నుండు స్త్రీలు ఉండఁగూడదుగాదా?

వేంకట—మేము పట్టుదలతో వాదించే విషయ మదే.

సుబ్బా—చిత్తము. మఱి మనవృత్యకళకు వినియోగ మెట్లు?

వేంకట—(ఆలోచన నభినయించుచు) ఇది యోచింపతగినదే.

సుబ్బా—అంత యోచన యెందులకు? పాశ్చాత్యులలో మన వేశ్యల జాతివంటి ప్రత్యేకజాతి యొకటి లేదు; గాన మనలోఁగూడ వలదు. వారు ఒకని భార్య నొకఁడు కౌఁగిలించుకొని నృత్యము చేయుదురు; గాన మన ముగూడ—అట్లే—

వేంకట—(మొగము చిట్లించుకొనును)

సుబ్బా—ఏమి? చూడండి పాశ్చాత్యులను?

వేంకట—మనము నృత్యమునే తీసివేసికొనిన బాధ యేమి?

సుబ్బా—బళే! అయితే స్వామీ! పాశ్చాత్యులు ఒకని భార్యను ఒకఁడు కాఁగిలించుకొనుట కైన నంగీకరించి నారు; గాని నృత్యము తీసి వేసికొనలేదే?

వేంకట—అట్లని మనలో వ్యభిచారమున కని ప్రత్యేకముగ నొక జాతి యుండవలసినదేనా?

సుబ్బా—వేశ్యల వృత్తి వ్యభిచారమే యని మీ రెట్లు చెప్పెదరు?

వేంకట—ఇప్పుడు వారు చేయుచున్న దేమి?

సుబ్బా—నృత్యమును అభినయమును సభలలోఁ బ్రదర్శించి మనల నానందపెట్టి ఎంతో కొంత ధన మార్జించి కాలము బుచ్చుట.

వేంకట—వారు వ్యభిచరించుట లేదా?

సుబ్బా—భర్త లుండినను వ్యభిచరించు సంసారిణుల సంగతి?

వేంకట—(శిరఃకంపము గావించి) సరే మీ యుపన్యాసము కానిండు.

సుబ్బా—భారతజాతియొక్క సాంప్రదాయములు వేఱు. ఇతరజాతుల కన్నిటికిని సాంప్రదాయములలో నేదో యొకింత సంబంధము ఉన్నది; గాని భారతజాతిని బోలినది మఱిలేదు. అన్నివిషయములయందును దీనికి ప్రత్యేకతయే. కుండలు చేయుట కొక జాతి. రెండవజాతివాఁ డాపని చేయఁడు. బట్టలునుకుట కొక జాతి. ఆయుష్కర్మ చేయుట కొక జాతి. బట్టలు నేయుట కొక జాతి—

వేంకట—వ్యభిచరించుట కొక జాతి.

సుబ్బా—అదే పొరబాటు. భారతదేశమున వర్ణాశ్రమాచారధర్మముల నేర్పఱిచినవారిమీఁద మీ కెంత కోప మేల కలిగినదో తెలియదు. భోగము వాండ్రమీఁద మీ కిట్టి కటాక్ష మేల కలిగినదో తెలిసికొనఁజాలకున్నాను. వేశ్యాకులము వ్యభిచరించుటకు గాదు.

వేంకట—(కలయూఁపి) సరే చెప్పుఁడి.

సుబ్బా—ఇప్పటికిఁగూడ ఆనిబంధన ప్రకారము ఎవరి వృత్తిని వారే

చేసికొనుచున్నారు.

వేంకట—లేదు. మదరాసు నగరాలలో బట్టలుదుకువారందఱును చాకలండ్రుగారు. ఆ క్షురవృత్తి చేయువారందఱును మంగళ్లుగారు. వారిలో పిళ్లలున్నారు. మొదలియారులున్నారు. నాయుడులున్నారు. తురకలున్నారు.

సుబ్బా—అట్లే నృత్యమునుగూడ ఇతర స్త్రీలు—

వేంకట—అదేమన్నమాట? అది వ్యభిచరించు స్త్రీలలోనున్న విద్య.

సుబ్బా—అయితే వ్యభిచారమును మీరు విడిచిపెట్టరు కాబోలు.

వేంకట—(పెద్దనవ్వునవ్వి) అతికినది శ్లేష.

సుబ్బా—అయితే యుక్తికూడ అతుకదద్దా? మీరు పాశ్చాత్యులను గుఱిపెట్టుకొని సానులు ఉండకూడదనుచున్నారు. వారికే గుఱిపెట్టుకొని మన మందఱము—స్త్రీపురుషులు కలిసియుండి నృత్యము చేసి ఏల యానందింపఁగూడదు?

వేంకట—ఇందులకు నేను అంగీకరింపను. పాశ్చాత్యదేశములయందలి శీతోష్ణస్థితి వేఱు. మనదేశపు శీతోష్ణస్థితి వేఱు. వారి యాచారములన్ని మనకు వ్యతిరేకమే. మనదేశమున స్త్రీల కంతటి స్వేచ్ఛ యిచ్చుటకు వీలు లేదు. మన సంఘము అందులకు అంగీకరింపదు.

సుబ్బా—ఎవరో కొందఱు మీవంటి స్వపక్షపక్షపాత నిర్ధూమధాములు—కోపము వద్దు, పలదనిన నృత్యాభినయములను విడిచిపెట్టుకొనుటకును, వానియందు అతిశేతిన వేశ్యల నాదరింపకుండుటకును మాత్రము సంఘము అంగీకరించునా? పాశ్చాత్యదేశముల శీతోష్ణస్థితులు వేఱయినచో పాశ్చాత్యసంఘము మన కుదాహరణము కావచ్చునా? అక్కడ పదునాఱేండ్లు దాఁటనిదే కన్యలు రజస్వలలు కారు. మఱి యిక్కడ గూడ అట్లగుట కేర్పాటులు చేయఁగలరా? వారి యాచారము లన్ని మనకు వ్యతిరేకమే అంటారు గాని వారివలె నుండవలెనని ఉబలాట మెందులకు?

వేంకట—అట్లని పాశ్చాత్యులను అనుకరింపవలెనంటారా?

సుబ్బా—ఎందులో? ధైర్యస్థైర్యములయందు, పట్టుదల యందు, స్వదేశమతాభిమానములయందు, ఇంకను మన సంఘమునకు వినాశకములు కాని యిట్టి సకలవిషయములయందు ననుకరింపుఁడు. అట్లు అనుకరించిన మన మింతకు ముందే బాగుపడియుండమా?

వేంకట—సరే. ఇదంతా మఱియొక విషయము. సంసారిణులు పురుషులతోఁ గలిసి గాని, ప్రత్యేకముగ గాని సభలలో గాని మఱియెక్కడను గాని నృత్యము చేయఁగూడదు.

సుబ్బా—నృత్యాభినయములనుగూడ విడిచిపెట్టఁగూడదన్నమాటేనా?

వేంకట—అ—న్న—మా—టే—మ—టి

సుబ్బా—సానులు ఉండగూడదా? సంసారిణులు గజ్జె కట్టఁగూడదా? ఇక సంసారిణీలు అయ్యుండియు వ్యభిచరించువాండ్రున్నారు; గాని సభలకు వచ్చి నృత్యము చేయలేరు. అభినయింపలేరు.

వేంకట—అవి చిన్నతనమునుండియు నలవాటు కావలెను.

సుబ్బా—ఇది కన్న మీరే చెప్పెదరు. నిజముమాత్రము అంగీకరింపరు. ఒకవేళ ఏసంసారిణియైన—వ్యభిచారము చేయుచున్నది సుమండీ. నృత్యము చేయునేని, అభినయింపఁగల దేని ఆసభలోఁ గూర్చుండుట మనకు తప్పు. అది అవమానకరము.

వేంకట—ఏల?

సుబ్బా—శాస్త్రులు గూడ పెండ్లిమాని నృత్యమునే యావజ్జీవమును ప్రధానవృత్తిగాఁ బెట్టుకొనిన స్త్రీని ఆకలో వారితేరినచో బ్రహ్మార్థము గూడఁ బెట్టెదరు. గానివ్యభిచారము వృత్తిగాఁ బెట్టుకొనిన అంగీకరింపరు.

వేంకట—వారికివ్యభిచారము పనికిరాదు

సుబ్బా—ఎందుకు లెండు. ఒకజాతిని గుఱించి మఱియొకజాతివారు సూక్ష్మవిమర్శన చేయఁగూడదు.

వేంకట—దానికేమిగాని వీరేశలింగముపంతులుగారు ఆకాలములో

ఈవేశ్యలను గురించి చాలపని చేసినారు. అప్పుడు వేశ్యలనోళ్లలో కరక్కాయలు పడినవి. విటుల యాటలు కట్టుబడినవి.

సుబ్బా—ఇప్పుడు?

వెంకట.—వేశ్యలదే రాజ్యముగా నున్నది. విటులకు లోటు లేదు.

సుబ్బా—కారణము?

వెంకట—పంతులుగారి యనంతరము వారిల అంతటివారు ఈయుద్యమమును చేపట్టకపోవుటయే.

సుబ్బా—అదే భ్రాంతి. పంతులుగారి కాలములో భోగమువాండ్రు మన్నుగొట్టుకొనిపోలేదు. విటులు తగ్గిపోలేదు. "మేము భోగముమేళము ఉన్న సభకుపోము" అని వ్రతముపట్టినవారు,—"ఈవ్రతము జీవితాంతముదనుక కొనసాగింతు" మని నిండుసభలలో సంతకములు చేసినవారు, ఈయుద్యమమున పంతులుగారిచే మెచ్చుకొనబడినవారు కొందఱు—కొందఱు మాత్రమే—ముఖ్యులుసుమండీ—నాటినుండి నేటివఱకు సానులను విడువలేదు—

వెంకట—అక్రమము. మీరు వచ్చి అబద్ధము లాడుచున్నారు.

సుబ్బా—ఈవిషయమును తరువాత మీకు ఋజువు చేసెదను. ఇది వినండి. పంతులుగారి ప్రయత్నమువలన పరిభ్రమున మార్పు జరుగలేదని కాదు. ఫలము కలుగలేదు.

వెంకట—ఎట్లు?

సుబ్బా—కొన్ని కుటుంబములలో శుభకార్యములకు, పండుగలకు, మిత్రుల గమనాగమనములయందు భోగముమేళములను పెట్టుట తగ్గినది. ఇంతవఱకే పంతులు ప్రతిష్ఠ. దీనివలన వేశ్యలలో గానవిద్యానైపుణ్యము, నాట్యాభినయముల నేర్పు, తదభిలాషయు సన్నగిల్లినవి. రసికులకు నాట్యాభినయములయెడల గల యభిలాష చంపుకొనవలసివచ్చినది; గాని విటులకు భోగాభిలాష చంపుకొనవలసిన యవసరము రాలేదు. వేశ్యలలో పడుపువృత్తి తగ్గలేదు. నాట్యాభినయముల స్థానము నది యాక్రమించినది.

వేంకట—(తలయూంచి) సరే చెప్పండి.

సుబ్బా—పంతులు కలము పట్టకపూర్వము సంఘమునకు భయపడెడి విటులు కొందఱుండెడివారు. వారు వేశ్యల యిండ్లకు అతిరహస్యముగా బోయెడివారు; గాని తరువాత చేసిన సంతకములకును, పట్టిన వ్రతములకును, జంకి ముసుంగులు వేసికొని వేశ్యల కొంపల దూరు సంస్కర్తలు విటుల సంఖ్యను హెచ్చించిరి.

వేంకట—ఇందులకు నేనంగీకరింపను. ఇది అతిశయోక్తి.

సుబ్బా—తరువాత మీకిది యొకనాడు ప్రత్యక్షము చేసెదను. ప్రకృతము. నాన్ కోఆపరేషనులో వేశ్యాబహిష్కారముగూడ చేరినది. గంధిగారు వేశ్యల వ్యభిచారమువలన ఆంధ్రదేశము కుళ్లిపోయిన దనుచున్నారు.

వేంకట—అవును.

సుబ్బా—వారు వేశ్యాబహిష్కారమును వీరేశలింగముపంతులుగారి కంటెను తీవ్రముగ నుపదేశించుచున్నారు.

వేంకట—అవును.

సుబ్బా—ఫలము?

వేంకట—సున్న.

సుబ్బా—నిజము చెప్పినందులకు ఆనందము. వారి శిష్యులు, నాన్ కో ఆపరేటర్లలో ప్రముఖులు, క్రొత్తవారికి గురువులు,—ఏమి చేయుచున్నారు?

వేంకట—చీటికినిమాటికిని భోగముమేళములు పెట్టుచున్నారు వేశ్యలు ముతకగుడ్డలు కట్టిన చాలును. వాండ్రను "స్వదేశిభోగమువాం"డ్రనిపిలుచుచున్నారు.

సుబ్బా—ఇంక నొక పేరున్నది.

వేంకట—గాంధిగారి భోగమువాండ్రు—

సుబ్బా—హరహరా, దేశస్థితి యిట్లున్నది. సాధ్యాసాధ్యవిచారణ లేదు. అవసరమా అనవసరమా యనుచర్చలేదు. కేవలము పాశ్చాత్యుల యను

కరణము. అది మంచివిషయములలో మాత్రము గాదు.

వెంకట—నాల్గుదినములలో మదరాసులో పెద్ద సభ జరుగుచున్నది. అందు ఈవిషయము చర్చకు వచ్చును. నేను ఆసభకు వెళ్లుచున్నాను.

సుబ్బా—పోయిరండు. బాగావినవలెను.

వెంకట—మీరు చేసిన ప్రశ్నలలో కొన్ని రూఢింపవలసినవి గలవు. వానిని గురించి విచారణ చేసెదను.

సుబ్బా—సంతోషము. మీరు వేశ్యల నుండనిచ్చినను సంతోషమే లేకున్నను సంతోషమే. నృత్యమును అభినయమును నశించిపోకుండమాత్రము చూడుఁడు. మానసంరక్షణమునకు వస్త్రములు గట్టుకొనుట అవసర మనుట యెఱుంగని ఆటవికులు మొదలు ఇంటిలోఁగూడ స్త్రీలకు ఆపాదమస్తకము బురకాలను తగిలించిరే యుంచు సంకేయాత్మకులవఱకును గల సకలజాతులయందును ఈ రెండుకళలకును మహోన్నత సత్కార మున్నది.

వెంకట—అవును.

సుబ్బా—సంధ్యావందనమునకు సమయ మగుచున్నది. స్వామిదర్శనమునకు వేళ యగుచున్నది. ఇక ఈప్రస్తావన చాలింతము. దయచేయండి ముందు సంధ్యావందనము చేసికొందము

వెంకట—నేను మఱచిపోయినాను.

సుబ్బా—ఏల? పాశ్చాత్యులు వారి మతాచారములను విడువరే?

తెరదించవలెను

ప్రథమాంకము—ద్వితీయరంగము

(అంతఃపురమున సోఫామీఁదఁ గూర్చుండి లక్ష్మి ప్రవేశించును)

లక్ష్మి—(సవితర్కముగా) నేఁడింకను నాథుఁ డేల రాఁడయ్యెను? (గడియారముఁ జూచి) తొమ్మిదిన్నర యైనది. ఇక పది యగునా? పదింటికి నాథునకు నిద్రాసమయమా! నేఁడు రామాయణపాతమునకు అనధ్యాయమా?

నేఁడుసీతాకల్యాణము కాదూ? కాదూ? ఔనదియట్లే, ఏమి ప్రియమోఅది దూర దూరమునకుఁ బోవును. వినుటానికి నాకే యిట్లున్నది. ఆసీతారాముల కెట్లుండునో? (నవ్వుకొని) అయ్యో, నేను వినునంతవఱకు సీతారాములకు పెండ్లి కాదనుకొనుచున్నాను. అది త్రైతా యెన్ని యుగము లైనది? అంతయు నైపోయినది; గాని నాయెదుట నేఁడు జానకి పెండ్లికొఱకు కెదురుచూచుచున్నది. రామచంద్రున కాధ్యానమే లేదు. నేఁడు చూడఁగా నాథునకుఁగూడ నామీఁద ధ్యానము లేనట్లున్నది. (ముందునకుఁ జూచి బల్లమీఁది మల్లెపూలదండలను జూచి) నేఁడు మల్లెపూవులకు కఱవు వచ్చినది. తెలివితక్కువ పార్వతి (ఒకదండయెత్తి) దీని కైదు పేటలు కట్టి, (ఇంకొకదండయెత్తి) దీనికిమూడు పేటలే కట్టినది. (యోచననభినయించి తలయూఁచి) ఇది బాగానే యున్నది. ఆలస్యము చేసినందులకు శిక్షగా హృదయేశ్వరునకు నేఁడు ఈచిన్నిదండనే వేసెదను. అంతే కావలెను. ఏమి? వేళ యేల తప్పవలయును? (తిరిగి యోచన నభినయించి) ఇది తగదు. ధర్మము గాదు. సరసము గాదు. ఇందు సుఖము లేదు. ఆనందము లేదు. నామెడలో నున్న హారమువలన నాకనులకు తృప్తి కలుగదు. హృదయమునకు వికాసము గలుగదు. ఇది ప్రాణేశ్వరుని వక్షస్స్థలము నలంకరించిన నాకెంత నేత్రానందము. ఆసౌభాగ్యమును దిలకించిన నెంత యానందము. ఈశిక్ష గాదు. నానాథుఁడు వచ్చునప్పటికి నేను పరుండి నిద్ర నభినయింతును. (అని శయ్యమీఁదికిఁ బోయి పరుండి అంతలో లేచికూర్చుండి) ఇది తగునా? నేను ప్రత్యుత్థానము చేసి కౌఁగిటఁ బొదివిపట్టకున్న నాథుని మనసు చివుక్కుమనదూ? ఏమి చేయుదును? (యోచించి) యోచనల తోడనే కాలము గడచిపోవుచున్నది. అప్పుడేమి తోఁచిన అది చేసెదను. (సవితర్కముగా) అమ్మో, మనోహరునకు కష్టముగలిగించు తలంపు గలుగునేమో?—ఊరకుండుటమంచిది. ఎట్లూ? పలుకకుండఁగనా? అమ్మయ్యో, అది నావలన కాదు. ఏమియుఁ జేయక యూరకుండుదును.—అయ్యో, నాకుమతి పోవుచున్నది.

(అప్పుడు కేశవరావు ప్రవేశించును)

కేశవరావు—(స్వగతము) అక్కడ నానతిపించుకొనుట కింత పట్టినది. ఇచట నిక్కడ నెంత పట్టునో? నిజముగా నీకార్యమును గురించిన ప్రతిప్రయత్నమునందును నాకు తల ప్రాణము తోకకు వచ్చుచున్నది. (యోచించి) కష్టము లేకున్న సుఖము అధిక మెట్లగును?

(లక్ష్మిదేవి జూచుచు ద్వారమువద్ద నిలిచియుండును)

లక్ష్మి—(స్వగతము) ఇంకను ఆలస్యమా?

(అప్పుడు గడియారము పదిగంటలు కొట్టును)

లక్ష్మి—(స్వగతము) అబ్బా, అప్పుడే పదిగంటలైనది. స్నేహితులతో నాటకము చూచుటకు పోయియుందురా? (యోచించి) మెట్లవఱకును పోయి చూచివచ్చెదను.

(అని మంచము దిగి కొంచెము ముందునకు నడచి మోమెత్తి కేశవరాయుని జూచి ఆశ్చర్యముతో)

ఇంత దొంగతనమా? (అని యాతనిం గౌగిలించుకొని సోఫా చెంతకు గొనిపోవును) ఈ గడుసుదన మెప్పటినుండి?

కేశవ—(పలుకక మందహాసము చేయుచుండును)

లక్ష్మి—ఈమౌన మెప్పటినుండి? (అని కేశవరాయుని సోఫామీఁద కూర్చుండఁజేసి తాను ప్రక్కన గూర్చుండి) ఏమి మాటలాడరూ? (అని మోము వైపు చిఱునవ్వుతో చూచును)

కేశవ—నేఁడేమైన వింత ఉన్నదా?

లక్ష్మి—లేకేమి? అన్నియు వింతలే. ఇది యొక వింత— మఱియొక వింత యున్నది. నేఁడు పార్వతి పల్లెదండలు ఒకటి పెద్దదిగను, ఒకటి చిన్నదిగను గ్రుచ్చినది. (అని పెద్దదండ కేశవుని మెడలో వేసి చిన్నదండ చేతఁ బట్టుకొని) ఇది షోకు చాల బాగుగ నున్నది. (అని మెడలోని దండను సవరించును)

కేశవ—(స్వగతము) నాహృదయమును రంజించుటకు లక్ష్మి యున్ని విధములఁ బ్రయత్నించుచున్నదే. దీనియెడల నేఁడు నేనప్రియము చేయ వచ్చునా? (యోచించి) నిజముగ నిది అప్రియ మగునా? కాదు. లక్ష్మియె డల నేను ద్రోహము తలంచుట లేదు. ఇది అప్రియము గాదు.

లక్ష్మి—(భర్తముఖము జూచుచు) ఏమో దీర్ఘాలోచన చేయుచు న్నట్లున్నది. నేఁడేమియును నప్రియము సంఘటిల్లలేదుగదా?

కేశవ—అ—ప్రి—య—మే—గా—దు. (సంకోచించును)

లక్ష్మి—అది యేమైన నేమి? నామనస్సు తత్తరపడుచున్నది. (హృ దయముమీఁద జేయిడికొని) గుండెలు టకటక కొట్టుకొనుచున్నవి. మన స్సున కారాట మగుచున్నది. (భర్తవక్షస్థలముమీఁద చేయిడి) అయ్యో, మీగుండెలుగూడ కొట్టుకొనుచున్నవి. ఏల? అప్రియము గాదూ?

కేశవ—కాదు. అప్రియ మనుటకు వీలులేదు; గాని నెలదినముల వియోగము.

లక్ష్మి—(ఉలికిపడి) ఏమి వియోగమా? నెలదినములా? ఎవరికి? మనకు కాదుగదా?

కేశవ—మనకు గాకున్న నేను గుండె లేల కొట్టుకొనును?

లక్ష్మి—నాకేమో భయ మగుచున్నది. (అని భర్త యురమునఁ దన శిరము వానించి) వియోగము రాకుండఁజేయు నుపాయములు లేవా?

కేశవ—లేవు, లక్ష్మి లేవు. (అని యామెను బొదివిపట్టి) నేను నెలదిన ములు చెన్నపట్టణములో నుండవలెను.

లక్ష్మి—అయిన నేనును వచ్చెదను. ఇఁక వియోగ మేల?

కేశవ—నీవు రాఁగూడదు.

లక్ష్మి—కోర్టుపనికిఁ బోయెదరో?

కేశవ—కాదు. అట్లయిన నీకభ్యంతర మేమి? ఒక బొంబాయిస్నే హితుఁడు చెన్నపట్టణము వచ్చుచున్నాఁడు. అతఁడు నెలదినము లచ్చట

తనతో నుండుటకు రమ్మని వ్రాసినాఁడు. నాయనగారివద్ద సెలవు తీసికొనుట యైనది.

లక్ష్మి—అతనికి పెండ్లి యైనదా?

కేశవ—లేదు. బ్రహ్మచారి.

లక్ష్మి—(భర్తను విడిచి నిస్పృహతోడను, ముంగోపముతోడను)• అట్లయినఁ బోవుఁడు. మీకు బ్రహ్మచారులతో స్నేహము మెండాయెను అక్కడ సెలవు పుచ్చుకొనుట యైన దనుట యిఁక మాఱుపలుకవద్దనట కాఁబోలు. పోయిరండు. ఇంతమాత్రమున కింత యేల? (అని లేచి శయ్యమీఁదికిఁబోయి అవ్వలి మొగమై పరుండును)

కేశవ—(స్వగతము) ఇఁక పలుకరించిన ప్రయోజనము లేదు. ప్రయాణమునకు సమయ మగుచున్నది. (అని మెడలోని మల్లెదండను దీసి బల్లమీద నుంచి) లక్ష్మి సవతితోడి కాపురము లక్షణము లప్పుడే వెల్లడించుచున్నది. (లేచి) ఇంతమాత్రమున ధైర్యము గోలుపోయిన నేమగును? ఈమె ప్రణయలహరి నాప్రణయసాగరమున సంగమించినది. ఇఁక నాక్రొత్తప్రణయవాహినికి స్వాగత మీయవలదా? (ద్వారము చెంతకు వచ్చి లక్ష్మిదెసఁ జూచుచు) నేను వెళ్లుట నీకు ప్రత్యక్షముగ నెట్లు తెలియదో యీవియోగవ్యథగూడ తెలియకుండ నట్లే కడచిపోవుఁగాక. లక్ష్మి,

గీ. కలవు నాప్రేమలహరికి గతులు రెండు
నందన మెఱుంగ దుశ్చింత పజ్జ నరుఁగ;
స్వీకరింపెద శృంగారవీరభోజ్య
మలఘుదక్షిణనాయకాధ్యక్షపదవి.

(వెడలిపోవును.)

లక్ష్మి—(పరుండియే మొగ మివ్వలకు త్రిప్పి చూచి) ఏమి? నాథుఁడు వెడలిపోయెనా? (లేచి సోఫాచెంతకు వచ్చి) చెప్పకయే పోవుటా? సెలవు అడుగనక్కఱలేదా? (బల్లమీఁది మల్లెదండను జూచి చేతులు పిసికొ

నుము) పూలదండ యిక్కడనే యున్నదేల? నేఁడు ఈతిరస్కార మేల? (యోచించి) బొంబాయిస్నేహితుఁడా? ఇఁకను పెండ్లి కాలేదా? బ్రహ్మచారియా? (సవిలాసముగా) చెన్నపట్టణములో పెండ్లియాడునా? వితంతువివాహమైయుండునా? అయిన బొంబాయిలో వితంతువులు లేరా? నాథుఁడు ఇప్పుడు క్రొత్తగా వితంతువివాహములఁ జూడఁబోవునా? —ఏమయినను నాకు ఫల మొక్కటే. నెల దినముల వియోగము. అక్కటా,

గీ. వచ్చితి వియోగబాధ నోర్వంగ లేక
యిచ్చటకు నిన్న నాపుట్టినింటనుండి,
నామనోమోహనుని సదనమునఁగూడ
నదియె ఘటియిల్లె నాయభాగ్యమ్ముకలన.

(సోఫామీఁద కూర్చుండి) ఇఁక నెలదినములవఱకు అపూర్ణచంద్రమండలము కాన్పింపదా?

(అప్పుడు పార్వతి యను పరిచారిక ప్రవేశించును)

పార్వతి—అమ్మా, చిన్నదొరగా రెక్కడకుఁ బోవుచున్నారు?

లక్ష్మి—(అన్యమనస్కురాలై) ఎక్కడకా? ఎవరు? (చూచి) పార్వతీ నీవటే? (మరల అన్యమనస్క యగును)

పార్వతి—(స్వగతము) నేఁడీమె వాలక మిట్లున్న దేల? (ప్రకాశము) అమ్మా, ఏమంటివి?

లక్ష్మి—పార్వతీ, బండికదలెనా?

పార్వతి—ఇప్పటికి మైలుదూరము పోయియుండును.

లక్ష్మి—అట్లా? పార్వతీ, నాకు భయమగుచున్నదే.

పార్వతి—ఏమితల్లీ, (పట్టుకొనును)

లక్ష్మి—నన్ను శయ్యచెంతకుఁ గొనిపొమ్ము.

తెరదించవలెను.

ద్వితీయాంకము—ప్రథమరంగము

చెన్నపట్టణము—సముద్రతీరమునందలి కాముకపథము

(పాప, చతురిక అను ఇరువురు వేశ్యలు ప్రవేశింతురు)

చతురిక—(ఆశ్చర్యము నభినయించుచు) పాపా! వారిముదివాలనుండి మన మిక్కడికి వస్తూవున్నాము; గాని యీసముద్రతీరము ఒకనాటికంటె ఒకనాడు వింతగా కనిపిస్తూవుంది.

పాప—సుఖాభిలాషతో నలుగురూ చేరేచోట వింతల కేమికొదువ?

సీ. లలనల రూపవిలాసమ్ము లరయుచు
యెందరో కవిరాజు లిచటఁ గలరు
కైదండ లంది పక్కగా విహరించుచు
యెందరో దంపతు లిచటఁ గలరు
యువతుల మనము లుజ్జ్వలత లాగించుచు
యెందరో తరళాక్షు లిచటఁ గలరు
కోమలాంగులఁగాంచి గ్రుక్కిళ్లు మ్రింగుచు
యెందరో మోహాంధు లిచటఁ గలరు

గీ. చపలదృక్పాతముల చాకచక్య మెల్ల
చూపు ప్రచ్ఛన్న వేశ్య లిచ్చోటఁగలరు
కాముకోజ్జీవకమ్ము సైకతము గలదు
ఇంక నిచ్చోట వింతల కేమి కొదువ?

చతురికా, ఇప్పు డేమున్నది? రాత్రి పదిగంటలవఱకు నుండినఁగాని యిచ్చటి వింతలు చూచుట పూర్తిగాదు. పదిదాఁటినతరువాత కొందఱు గోషాస్త్రీలు వత్తురు. అప్పుడుగూడ చూడవలసినదే.

చతురిక—అప్పుడుగూడ ఇంత జనసంఘ ముంటుందా?

పాప—దీనితో పోల్చుటకు వీలులేదు. అదిగాక, ఇంతజన సంఘము.

పనికిరాకరో. వారప్పుడు వచ్చుట. రసికపురుషులు కేవలే గోషాస్త్రీలు రారుగదా? పరపురుషుల కంటఁ బడకుండుటకే అర్ధరాత్రి వచ్చువారు ఒక్కచోట ఎట్లు చేరుదురు? ఈసముద్రపుకెరటముల రొదలో, పండువెన్నెలయందో, కటికిచీకటియందో, చల్లగాలిలో ఏజట్టున కాజట్టు సుఖించుటే వారి సంకల్పము. ఈవింత జనులలోటి ఈవినోదములలోటి వారికి పనిలేదు. పనియున్నా వీలులేదు.

చతురిక—ఇది యెప్పుడూ నేను వినలేదు. ఇది యన్నిటికంటెను వింతగానున్నది. నిశీథమున నేమి విహారమమ్మా?

పాప—ఏమి చేయవచ్చును? సంఘాచారంఇట్టిసమయములయందు ఇలు వెడల నీయదు. హృదయము మిచ్చట విహరింపవలె ననే కుతూహలమును విడువఁజాలదు. నిశీథమున నిదియు, నదియుఁగూడా నెఱవేఱునగదా?

చతురిక—ఈయుక్తి గడుసుదనముగానే వుంది.

పాప—ఇంతకంటే గడుసుఁదనపు యుక్తులున్నాయి. వానినిఁ గనులారఁ జూచితేనే సొగసు.

చతురిక—ఈసొగసుల కేమి గాని, మనము వచ్చి వారమునా లైనది కేశవరావుకోసం ఎదురుచూడటంతోటే మనకు కాలము గడచిపోతూంది ఈనగరమునందలి వింతలు చూడటం యెన్నఁడో?

పాప—ఒసే, కేశవరావుతో నీవుకూడా ఒకటిరెండుసారులు మాట్లాడినావుగదా? అతని సంగతి కనిపెట్టితివా?

చతురిక—కనిపెట్టడాని కేముంది? అతనివిషయమున నాకు చాలా సందేహముగా నుండి. తండ్రి చండశాసనుఁడు. ఈతఁడు పిరికిపంద. తండ్రి ఈయకుండిన ఈతనిచేత నొక దమ్మిడీగూడ నుండదు.

పాప—అతఁడు మనలను మోసము చేయునందువా?

చతురిక—అందులకు కారణము కనబడదు.

(అప్పు డొక యేఁబదియేండ్ల వితంతువు ప్రవేశించును)

వితంతువు—కమలాక్షీ నన్నెద్పింటకే ఇటురావే.

పాప—ఎవరి నమ్మా పిలుస్తారు?

వితంతువు—మాఅమ్మాయిని, దూరమునుండి చూచి ఈమెను మాఅమ్మాయి అనుకొన్నాను.

పాప—మీదేయూరు?

వితంతువు—తిరుపతి.

పాప—మీయమ్మాయి ఎటుపోయినదో మీరెఱుంగరా?

వితంతువు—పొరుగింటివారి అల్లుండు కాన్పింపఁగా కుశల మడిగెద నని వచ్చినది. ఎటుపోయినదో కనఁబడదు.

పాప—మొదట ఎక్కడ కూర్చున్నారో అక్కడకు పోయి కూర్చోండి. ఎందు కామెను పిలుస్తారు?

వితంతువు—ఇంటికిఁ బోవుటకు.

పాప—అల్లుండు కేల? ఇదే యిక్కడ వివాహసమయము. ఇప్పు డింటికిఁ బోవుట యేమి సొగసు?

వితంతువు—సొగసు బాగానే యున్నది. అందువాండ్రిచ్చటకు రాఁగూడదమ్మా. వేంకటరమణుని సన్నిధానమా? మంగళాయారు సేవా?

పాప—ఇక్కడ అందువాండ్రకు వచ్చిన బాధ యేమి?

వితంతువు—నన్నాక్షేపించకండమ్మా. (వెడలిపోవును)

పాప—చతురికా, చూచేవా ఆమె బెంగ? ఎట్టివా రైనను లోకసామాన్యధర్మ మైతే సౌజన్యమునుపోలె దౌర్జన్యమునుగూడా రూపుమాపఁజాలరుసుమా. వెఱ్ఱిసంస్కర్తలు వారకాంతలపై దండెత్తెదరు; గాని కులటలను లగ్గింపరావో! వెఱ్ఱిలోకము!

చ. పగటి విభావసుండు పయివచ్చిన స్థానము లేదె దాఁగ న
ద్రికుహాలయుండు చీకటికి? దీపము వెక్కసుఁ ద్రిప్ప గ్రమ్మదే
వెలుగమున నంధకారము? సుభ్రాజ్యాలు గల్గిన లేర దుర్జనుల్? . .

అగునె విధాత కేని అకుంఠావృత్తి శేం శుభయుక్త గూర్పఁగన్?

(నేపథ్యమున)

చతురికా, ఇటురావే.

పాప—చతురికా, కనకాంగితో ఎవరో యొక వృద్ధుఁడు మాట్లాడు చున్నాఁడు. పోయిరా.

(చతురిక వెడలిపోవును)

పాప—(స్వగతము) కేశవరాయని కథ యేమీ బాగాలేదు. ఈవ్యవహార మెంతవఱకు కొనసాగుతుందో తెలియదు. "అంగడిలో నన్ని ఉన్నవి. అల్లుని నోట శని యున్న" దన్నట్లు కేశవరావునకు ఊఁబలాట మేమో చాలాగలదు; గాని స్వాతంత్ర్యములేదు. మాకు ఇట్టి యస్వతంత్రులతోడి సంబంధము వలన నొకవిధమున నష్టము. ఒక విధమున లాభము. (ఆలోచించి) నారాయణశాస్త్రి కార్యము చెడిన ఊరకుంటాడా? అతఁడు చాల యుక్తిపరుఁడు. అతని ప్రయత్నము రామదాసున కేమైనా తెలిసి యుంటుందా? అట్లయితే కష్టమే; గాని శాస్త్రి చాలా గంభీరుఁడు. అట్టిది తటస్థించి యుండదు. కేశవరావు ప్రయాణమునకు రామదాసు ఇంతవఱకూ సమ్మతించియుండకపోవచ్చును. అయితే—మాకిమధ్యమున నారాయణశాస్త్రి యింతకష్టపడుటకు కారణ మేమి? (నవ్వుకొని) కనకాంగి తన ఇష్టము వచ్చినట్లు మసలుకొను నను ఊహ. తలచినప్పుడెల్ల దానిపాట వినవచ్చు ననుఆశ; గాని వీనివలన మాకు నష్ట మేమి? (గర్వముతో) నారాయణశాస్త్రి శ్రీమతి దుగ్గిరాల కనకాంగి యింటి దూతయై యుండుఁగాక. కుక్కయై యుండుఁగాక.

(అప్పుడు కనకాంగి చతురిక ప్రవేశింతురు)

చతురిక—నిన్నటి జమీందారే మళ్లీ వార్త పంపేడు. కన్నెతీశము చేయుఁడఁట. కనకాంగి కావాలిట.

పాప—ఏమయినది?

చతురిక—ఇక్కడ వెలతికరు లంటామనీ, మా పంతులు గారు

ఏమంటేమున్న నాఁడు కబురంపుతామనీ, చెప్పినాను.

పాప—బాగున్నది. చతురికా, చూడు. ఏది యెప్పటికో తెలియదు గదా?

ఆ. వె. చేదియుండువారు విటులు నాయిలు సేరి
నాహార్యామునందు సన్న గోరి;
వాటి కిప్పు డర్పె నాయింటి కాసౌరు
వింటె నాయనుంగుబిడ్డవలన?

మన జాతిలో కనకాంగివంటి పుత్రికలు పుట్టుకుంటె అందువాండ్ర కదృష్ట మేమున్న దే?

ఆ. వె. తన జయమ్ము గాదు తన ప్రతాపము గాదు
కాదు ధనము పార్వ కారణమ్ము,
కన్నబిడ్డ జయమె కారణం బగుఁ జూడ
భాగ్య మదియె జన్మఫలము నదియె.

చతురిక—ఔనమ్మా, నీయదృష్టము మంచిది. కనకాంగిని చూచి "ఆహా పాప యదృష్టము" అని యబ్బురంపడని స్త్రీ మన జాతిలో లేదుగదా?

పాప—ఇంకా ఇప్పు డేమున్న దే? కేశవరావు కనకాంగిచేతి కీలుబొమ్మ కావాలి. సుబ్బిసెట్టి కుమారుని మనస్సు కనకాంగిమీఁదికి మరలాలి. ఎల్ల యూటకచేరీలయందు కనకాంగిపేరు మాఱుమ్రోగిపోవాలి. ఓసే, అప్పు డుగదా నేను బ్రహ్మానంద మనుభవించుట? అప్పుడుకదా పాప యదృష్టము "ఒరా" యని కొనియాడఁ బడుట?

కనకాంగి—(స్వగతము) నేనంత అదృష్టవంతురాలనా? (అనిగర్వించును)

(అప్పుడు నారాయణశాస్త్రి ప్రవేశించును)

పాప—దండాలు శాస్త్రిలుగారికి. జ్ఞాపక మున్నదా?

కనకాంగి—సాహిత్యచక్రవర్తికి వందనములు. (నమస్కరించును)

నారాయణశాస్త్రి—(మందహాసముతో) కోరుకొన్న ఫలము నెఱవే

National Library Calcutta 27 5244 4.12.61

అయినఁగాక. (స్వగతము) వారిశక్తి యొక్క కనకాంగికిమాత్రమే తెలియును. అట్టి రసికవరాలు మెచ్చిన సాహిత్యచక్రవర్తిని నేను. నాయెదుట తక్కిన సాహిత్యగాండ్రందఱు పందలేగదా? ఏకీ? ఒక్క సారస్యము తీయుమను చూతము? ఒక్క కల్పన యొత్తుమను. లౌక్యములోమాత్రము? ఏకీ? ఎంత నిరోగియైన సరే నావలె నొక్క కార్యమును సంఘటింపు మను చూతము. అహ్హా. నారాయణశాస్త్రి సామాన్యుఁడా? రంగని కుచ్చుగదా?

పాప—(స్వగతము) కనకాంగి సాహిత్యచక్రవర్తి అనుటలోఁడనే అయ్యవారి పూరి యెక్కినది. కనకాంగినిచూచిన ఎప్పుడూ ఇట్లే యుండుఁగాక. (ప్రకాశముగా) శాస్త్రులుగారూ, కేశవరావేమో మోసగానివలె కాన్పిస్తున్నాఁడు. మనమిక్కడకు పంపుటలో అతని యభిప్రాయ మేమో బోధపడుట లేదు.

నారాయణ—ఏమయిన నేమి? ఇప్పుడు మీకేమి నష్టము వచ్చినది?

పాప—నష్టము గాకేమి? రెండు నెలలనుండి యీవ్యవహారము జరుగుచున్నది. నేటి కింకను కాయో పండో తేలదయ్యెను. అయినవారి నందఱను త్రోసివేయించెను. స్త్రీల ప్రాయము శిలాక్షరముగా నుండిపోవు ననుకొనుచున్నారా?

నారాయణ—ఈనష్ట మంతయు నొక్క క్షణములో కూడివచ్చు నదిరయే.

పాప—మఱి సుఖము? గతించిన దినాలు తిరిగిరావుగదా?

నారాయణ—ఎప్పు డెప్పు డనిపించుకొని సుఖము సుఖమా?

పాప—మీతత్వవిచారము కట్టిపెట్టండి. మఱి నాయానందము?

ఆ. వె. ఎపుడు విభుఁడు గూడు నెప్పుడు సుఖపెట్టు
సాటివార లెపుడు సన్నుతింత్రు
నానినుంగు? ననుచు నేఁకుంటి నాశతో
నొక్క నిమిష మొక్క యుగము గాఁగ.

శాస్త్రులుగారూ, వారెందుకోసము మీ కేమి తెలియును? పడుమ దవిములో నున్నారు; గావున మించిపోయిన దేమనుకొంటారు. వాకట్లు కాదుగదా? అంతయునైనది. పరలోకములో నారాయుర్దాయము లెక్కిం చుచున్నారు. కడుపునఁ బుట్టిన యీ యొక్క బిడ్డ సుఖపడుట చూచు భాగ్య మున్నదో లేదో?

నారాయణ—పాపా, ఇట్టి మాటలాడెద వేల? నీకేమి లోపము?

పాప—ఇంక ఏమి లోప మని నింపాదిగా నడుగుచున్నారా? రజస్వలయైన పిదప రెండేండ్లయినను కన్నెతనము ఏల కాలే దని సానులలో బయలుదేఱు గుసగుసలు విని యెట్లు సహించియుండగలను?

నారాయణ—ఇఁక గతజల సేతుబంధన మేల? మీ కిక్కడ ఖర్చుల నిమిత్తము ఆతఁడు రెండువందల రూపాయ లిచ్చియే యున్నాఁడుగదా? ఆతఁడు మోసగాఁడని యెట్లు చెప్పెదవు?

పాప—ఇట్టి నగరములో శ్రోత్రవారికి రెండు వందలంటే ఎంత?

చతురిక—బండికే దినానికి నాలుగు రూపాయ లవుతున్నాయి, మొన్న పాపకు శూలనొప్పి రాఁగా వైద్యుఁడు పాతిక రూపాయలు పుచ్చుకొన్నాఁడు.

నారాయణ—నేఁడాతఁడు రానే వచ్చెను.

పాప—ఇన్నిదినము లేల జాగయ్యెను?

నారాయణ—తండ్రిచాటువాఁడు. పైగా భార్యను వదలించుకొనుట యెంత కష్టము?

పాప—ఇంతకూ రొక్క మేమాత్రము తెచ్చినారు?

నారాయణ—మూఁడువేలు

పాప—అంతేనా?

నారాయణ—అక్కడకే చాలకష్టమైనది.

పాప—అంతా రొక్కమేనా?

నారాయణ—అవును. ఖర్చులనిమిత్తము పైగా అయిదు వంద లని రొక్క బాపతుగా దాఁచినారు.

చతురిక—నగలు లేలేదా?

నారాయణ—ఎక్కడినుండివచ్చును?

చతురిక—పూర్వదిన తంగేడుచెట్టు ఇంట్లో వుండగా లోప మేమి? చేతి కి అడ్డుకలదో?

నారాయణ—తప్పుతప్పు. అపని యిప్పుడే కాఁగూడదు. అల్లరి అగును. ఎప్పటికైనా అవన్నీ కనకాంగివే.

(కనకాంగితొనచూచి కన్నులు తేలవేయును)

కనకాంగి—(సిగ్గుతో) నాభార మంతా మీదే.

నారాయణ—(స్వగతము) ఆహా, ఇట్టి రమణీమణి వశమున నుండుట నాయదృష్టముగదా? (గర్వముతో తలయూఁచి) ఒకో, పాండిత్యమునకు తగిన రసికత. రసికతకుఁ దగిన యనుభవము. ఇంకేమి కావలెను?

పాప—కనుట, పెంచుటమాత్రమే నావంతు. ఇఁక కనకాంగిని బాగు చేయవలసినవారు మీరే.

నారాయణ—పాపా, ఆమాటలు నీవు పదిసారులు అనవద్దు. చూడు కనకాంగికీ, నాకూ భేద మేమి? అయితే. ఒకటి చెప్పవలసియున్నది. కన్నెలికపు కట్నము నగలకొఱకు వెచ్చింపవలదు. నగలదారి నగలదే. నేనున్నానుగదా? ఇఁక కనకాంగి రెండలికి బంగారముతో మలామా.

పాప—ఇక్కడ నుండుట యెన్ని దినములు?

నారాయణ—నెలదినములకంటె నాతఁ డిక్కడ నుండఁడు.

(అప్పుడు కేశవరావు ప్రవేశించును. కనకాంగిమందహాసము గావించి సిగ్గుతో తల్లివెనుకకుఁ బోవును. చతురిక వినయము చూపును. శాస్త్రి మందహాసము చేయును)

పాప—దండాలు. శెట్టిగా దయగలిగినది?

కేశవ—(కలయూఁపి నమస్కారి మందుకొని) నేఁటికి సెలవియివనా?

నారాయణ—ఇఁక నిక్కడ నుండుట యెందులకు? బసకు పోఁగూడదా?

పాప—అట్లే చేయవచ్చును. ముహూర్తము రేపేనా?

నారాయణ—సందేహ మేమి?

కేశవ—శాస్త్రిలుగారూ, నేఁడేల కాఁగూడదు.

నారాయణ—ఇంకను సన్నాహములు ఏమియు కాలేదుగదా!

పాప—మీకు తెలియని వేడుక లేమియున్నవి? అదీగాక. శాస్త్రిలుగారూ, నేఁడు నవమిగాదా?

నారాయణ—అవును. పాప చెప్పినది బాగున్నది.

పాప—శాస్త్రిలుగారూ, తమకు సందేహము కలదు. పంతులుగారికి లోపము ఉండఁగూడదు. అడిగినదే పదిమారులు అడుగుట, చెప్పినదే పదిమారులు చెప్పుట, నాకు అభ్యాసము. నేను చెప్పిన విషయము జ్ఞాపకమున్నదా?

నారాయణ—దానికేమిలే? పన్నైదు వంద లని నేను చెప్పలేదా?

పాప—ఇదియా మీ జ్ఞాపకము? (ముఖము చిట్లించుకొనుచు) రెండు వేలకు తక్కువ కల్లగా దని నేను నాఁడే చెప్పలేదా?

నారాయణ—(కేశవరావు దెసకుఁ జూచి యూరకుండును)

కేశవ—శాస్త్రులుగారూ, ఇప్పు డిది యేమి?

నారాయణ—తమరు సెలవిచ్చిన సంగతిని గురించి నేను చాల దూరము చెప్పినాను. అప్పటినుండీ పాప యిట్లే చెప్పుచున్నది.

కేశవ—(చురచురఁజూచుచు) పాపా, నావలన ఇఁక నేమియుముట్టదని తలఁచితివా?

పాప—తమరు అట్లెప్పుడూ సెలవీయఁగూడదు. మీ భాగ్యము అక్షయము కావాలి. మీయింట బంగారు వాన కురియాలి. ఇది ఆనందసమయము.

ఇప్పుడు కలుపోటి రసికులు స్వల్పవిషయములో వెనుకముందులు చూచుట ధర్మము గాదు.

కేశవ—సేటితో తీసిపోయెదవా?

పాప—అట్లేల యగును? మా కనకాంగి మీకొఱకు పుట్టెను. మీకొఱకే పెరిగినది. అది యింక మీసొత్తే. ఇంతకూ మేము మీయన్నము తినవలసినవాళ్లము.

కేశవ—(స్వగతము) ఇంక బాధము లేదు. (అంగీకారమును సూచించును)

నారాయణ—(స్వగతము) కనకాంగిని చూచుటతోడనే మనస్సులిగి పడిపోవది. (ప్రకాశము) పాపా, పంతులుగారు ఉదారహృదయులు. వారి చేతి కిముక లేదు. దానకర్ణులు. విధరదేవేంద్రులు. నీవు కోరినట్లేయగును. రేపు ముహూర్తము నిశ్చయము. రేపు అంగడికి పోయెదము.

పాప—మకు తెలియని వేడుకలు లేవుగదా? (చేతులు జోడించి) దాసురాలు తమయాజ్ఞకు బద్ధురాలు.

కేశవ—ఇంక పోదమా శాస్త్రులుగారూ, (కనకాంగిని జూచి బయలుదేఱును)

నారాయణ—చిత్తము.

(ఇరువురును వెడలిపోవుదురు)

పాప—(ముందునకు రెండడుగులు వేసి) అయితే శాస్త్రులుగారూ, మనవి.

నారాయణ—(వెనుకకు వచ్చును)

పాప—మన బస యెక్కడ? (జనాంతికము) కనకాంగికి చెవిజ్కా—జాకెట్టుమీఁద ఉఁజలాటనుగా నున్నది.

నారాయణ—(జనాంతికము) అంతెంత సేపు? (ప్రకాశము) తిరువల్లిక్కేణి పెద్దవీధిలో. మీయన్నదివాఁడెవఁడు! నారాయణవెంబలియా? సెట్టి

యా? ఎవనివీధి?

పాప—నారాయణ మొదలివీధి. తిరువల్లిక్కేణి గాదు. జార్జిటవును.

చతురిక—కుదా మొదలూ లేని వీధులు ఈనగరములో చాలా గలవు. ఇది మొదలు మొదలికి మొదట మీపేరు చెప్పుకోండి

నారాయణ—వా, జాతిలక్షణము నిలిపినావు. ఇట్లే నూఱేండ్లు వర్ధిల్లు (పాపతో) రేపుసాయంత్రము ఆఱుగంటలకు సిద్ధము.

(వెడలిపోవును.)

పాప—చతురికా, బండి త్రిప్పమను.

చతురిక—సరే. (వెడలిపోవును)

పాప—రావే తల్లీ, రా. పెన్నిధిని నీవశము చేస్తున్నాను. ఏమి చేస్తావో తెలియదు. మన కిచ్చు రెండు వేలూ గాక కేశవరావువద్ద పదునైదువంద లుంటాయి. చీరల కనిరో, రైకల కనిరో, పాపడల కనిరో, వానిలో వేయిరైన లాగవలయును. మొగమోటము వలదు. మొగమోటమునకును మోక్షమునకును దూరము.

తెరదించవలెను.

ద్వితీయాంకము—ద్వితీయరంగము

(బసలో పడకటింట కేశవరావు ప్రవేశించును)

కేశవరావు—(స్వగతము) ఎంతపని జరిగినది! నావంటి మెక్కడ? భోగముదానికి కన్నెఱికము చేయుట యెక్కడ? నాలుగుదినములనుండియు ఈ విషయము నాహృదయమునకు కట్టుమనే యున్నది. నారాయణశాస్త్రి స్నేహము లేకున్నచో ఇది జరిగియుండకపోవునేమో? పరస్త్రీలను కన్నెత్తి చూడనివాడు కన్నెఱికమునే చేయుట ఎంతకైన వింతయే. (నవ్వోని)

పాపము లక్ష్మి నేను చెప్పినదే నమ్మి నాకొఱకు ఎదురు చూచుచుండును. గాని ఆమె యెంత అమాయకురాలు? నేననిన ఎంత భక్తి? ఎంత ప్రేమ?— అయితే నేనిపుడు క్రొత్తగా చేపట్టిన కనకాంగిగూడ అట్టిదే. కన్యాలికము చేయుట నావంశమర్యాదకు తగనిదైనా కనకాంగివంటిపిల్లమాత్రము దొరకదు. (శిరఃకంపము గావించి) అయిన దేమో అయిపోయినది. ఇఁక నిప్పుడు ప్రాంత సంగతి యెందులకు?

(అప్పుడు నారాయణశాస్త్రి ప్రవేశించును)

నారాయణ—రావచ్చునా పంతులుగారూ, పెద్ద తగవు వచ్చిపడినదే.

కేశవ— ఏమిటది?

నారాయణ—వీళ్లంతా చూచుచుండఁగా మీరు నాకు నూటపదార్లు ఇచ్చుట మంచిపని కాలేదు. జామాతుమాత్రము ఇచ్చి అప్పటికి ఊరకుండ వలసినది.

కేశవ— మీనూటపదార్లకోసము ఇప్పుడు తగవు పెట్టుచున్నవా రెవరు?

నారాయణ—తగవన్న తగవా? పాపగోల పట్టజాలకుండ యున్నది.

కేశవ—పాప దానిలో వాటా పెట్టుమనునా యేమి

నారాయణ—దాని మొగము దానిలో వాటా యేమిటి? కాక అడిగితే మాత్రము నేను పెట్టెదనా?

కేశవ—ఇఁక నేమి? తనకుగూడ నూటపదార్లు కావాలంటుందా యేమిటి?

నారాయణ—తెలుసు బోధపడని దేమున్నది? అదే సంగతి. లేకలేక కలిగిన పిల్ల. అదేనా ఒక్కపిల్ల. ఎప్పుడెప్పు డని కన్నులు కాయునట్లు వేచి యుండఁగా నేఁటికి కన్యాలికపు మహోత్సవము. ఒక్క నూలుచీరగుడ్డ ముసలిదాని మొగముమీద కొట్టినా రంటుంది.

కేశవ—నివాళిపళ్లెములో ఏఁబది రూపాయలు ఉంచలేమే.

నారాయణ—ఆ. కేవలమే అన్నాను. అంటే అదేమున్నమాట? ఒకటి ఉంచినా, నాలుగు ఉంచినా, నూటపదార్లు ఉంచినా, నివాళిపళ్లెము నివాళిపళ్లెమే. మరి నాకు బహుమతి యేమంటుంది.

కేశవ—బాగా సేయున్నది.

నారాయణ—బాగున్న బాగా? అంతా బాగానే యున్నారు. మధ్య ఈవిడగు నామీఁద పడినది.

కేశవ—ఏమంటుంది?

నారాయణ—ఏమనట కేమున్నది? ఎన్నిసారలు లెక్క చూచినా అదే. అయ్యగారు ముప్పదిరూపాయల జామరు, నూటపదార్లు ఇవ్వఁగా నడీ, దప్పుడు లేకుండా పుచ్చుకొని మీరు నిమ్మకు నీరుపోసినట్లు ఊరకున్నారు. నాకు ముప్పదిరూపాయల నాలుచీరమాత్రమే యిచ్చి యూరకుండఁగా మీరుగూడ ఊరకున్నారు అంటుంది.

కేశవ—మరి రేమి చేయవలసినదని దాని భావము?

నారాయణ—నేను తమకు చెప్పి తన కేమీ యిప్పించలేదని. ఇంకో సంగతి. మహారాజులాగ అయన—అంటే తమరు—ఉండఁగా పాదసేవకు దాంద్రము మేము ఉండఁగా మధ్య మీరెవరు? మీరు చేసిన నిర్వాహకత్వ మేమున్నది? మీరు లేకపోతే మాత్రము మాకీవ్యవహారము కుదరదా? మేమే పోయి ఆమహారాజుగారికాళ్లమీఁద బడి ప్రార్థించుకోలేమా? అంటుంది. ఇవ్వక పోయినా తమరు మహారాజులే. మీరన్నా, వాళ్లన్నా, మధ్య నన్నేకదా?

కేశవ—అదేమిటి? నిన్ను నేనేమన్నాను?

నారాయణ—అన్నా, అన్నానని కాదు బాబయ్యా, అనినా అనకపోయినా రాయబారుల స్థితి అట్టిదని విశదమునిమిత్తము నావవిచేసికొన్నాను.

కేశవ—సరే ఇప్పుడు చేయవలసిన దేమో చెప్పండి.

నారాయణ—ఏమున్నది? ఇంకేమీ కనకాంగి రేమయినా తమతో

యీసంగతి చెప్పినదా?

కేశవ—(నవ్వి) అమాయకురాలు. దాని కేమి తెలియును?

నారాయణ—(స్వగతము) ఇప్పు డమాయకురాలే. (ప్రకాశము) అయినా కదలించి చూడండి.

కేశవ—సరే.

నారాయణ—చిత్తము. అయితే బాబయ్యా, ఒక్క మనవి. పాపము చతురిక పట్టి అమాయకురాలు. అది మీరు చేసే చాకిరీకి లెక్క లేదు. దానికి మాత్రము మఱి పది రూపాయలు అదనముగా యిచ్చి సంతోష పెట్టవలెను.

కేశవ—అల్లే చేయుదము.

నారాయణ—అయితే యీసంగతి మాత్రము ముళ్లుముప్పి ఉన్నదే పాప? దానికి తెలియనీయకూడదు.

కేశవ—అవును—అల్లే

నేపథ్యమున

చతురికా, పంచదార చాలదంటే అంతసేపటే?

నారాయణ—తమకు ఫలహారము, కాఫీ, పట్టుకొని కనకాంగి వచ్చుచున్నది. మఱి నాకు సెలవు.

(నారాయణశాస్త్రి వెడలిపోవును)

నేపథ్యమున

ఎంతసేపూ, మగనికి ఫలహారమూ, తనకు ఉపాహారమూను. కన్నతల్లి ముండసంగతి చూడనక్కఱ లేదు. నానాపాట్లు పడి పెంచినందుకు ఇట్లు కావలసినదే.

(అప్పుడు పళ్లెములో ఉప్మా, పండ్లు మున్నగునవి ఉంచుకొని చెంబుతో కాఫీ పట్టుకొని కనకాంగి ప్రవేశించుచున్నది.)

కనకాంగి—(రుసరుసలాడుచు) అబ్బా, ఎముకలు కొఱుకుకొని తినుచున్నది యీముండ. ఎంతసేపూ ఒకటే గోల. (అని తెచ్చినవానిని బల్ల

మీఁద నుండి పైటచెఱఁగు మొగమునకు కప్పుకొని కటాలున కేశవరావుప్రక్కకిలో కూర్చుండి మొగ మతని భుజముమీఁద వాలుచుకొని చేతులు మెడకు పెనవేసి) ఈముసలిముండతో నేను వేగలేను. మనము ఇంటికి పోదాము రండి.

కేశవ—(కనకాంగి ముఖమును ఎదుటకు త్రిప్పుకొని ముంగురులు నిమురుచు) వెళ్లేదానా, మన మింటికే పోయిన మీయమ్మమాత్రము రాదా?

కనకాంగి—(శిరము వంచుకొనియే యుండి) మరెక్కడకైనా తీసి కొనిపోండి నన్ను.

కేశవ—ఇప్పు డేమి వచ్చినది?

కనకాంగి—దానికి బహుమతీ కావాలట. నాకు రెండువేలు, శాస్త్రి గారికి నూటపదార్లు ఇచ్చేరట. తన్ను చూడలేదట. ఒక చీరమాత్రము మొగ మున కొట్టినారట.

కేశవ—నివాళిపళ్లెములో ఏఁబదిరూపాయలు వేయలేదా?

కనకాంగి—(ముఖము పైకెత్తుకొని) వాని దాసివానిదేనట. అవి నివాళి యిచ్చినందుకు తప్పరట.

కేశవ—మరి యిప్పు డేమి చేయవలయును?

కనకాంగి—ఏమీవద్దు. గప్ చిప్ గా ఊరకోండి.

(నేపథ్యమ్మున)

౧ పాపమ్మపిన్నమ్మా, కాఫీపుచ్చుకోడానికి రా.

౨ కాఫీలాగే వున్నది వాలకము. కాఫీ పుచ్చుకునే యోగముంటే నాకు చిన్నతన మెందుకు చేస్తారూ?

కనకాంగి—(ద్వారముదెసఁజూచి) నీబ్రతుకునకు చిన్నతనము వచ్చినది ఎన్నేళ్లు వచ్చినా అదే మాట. (కేశవరావుతో) ముసలిముండకు ఒక్క దమ్మిడీ యివ్వవద్దు.

కేశవ—లేకపోతే నిన్నూ, నన్నూ ఇల్లే పీకుకొనితినుచుండును. స్వేచ్ఛగా నుందా మని యిక్కడకు రాఁగా యిక్కడఁగూడ దన్యాయపుపోరైతే యెట్లు?

కనకాంగి—చేతిలో డబ్బు ఉన్నదో లేదో. క్రొత్తసంసారము. ఇంటికి వెళ్లేదాఁకా ఎంతో కొంత చేతిలో ఉండుట మంచిది. ఇంటికి వెళ్లిన పిదప ఏడువరాదా? అంటే. ఎప్పటి ముచ్చట అప్పటిది. నేఁడే యిస్తారో, రేపే యిస్తారో అని మామగార్లు చూచిన దట. రేపకేసి చూచినవారు లేకపోరే రట. నాలుగోనాఁడు తెల్లవారింది. అప్పుడే తగవు. రాకాసిముండ కాఫీ అయినా పుచ్చుకోకుండా దీని మొగాన బహుమతీ గ్రుమ్మరించాలంటుంది.

కేశవ—ఎప్పుడైనా అప్పుడే. ఇదిగో తాళము. నూఱురూపాయల నోటొకటి, చిల్లర రూపాయలు పదాఱు తీసి యిచ్చిరా.

కనకాంగి—నాచేతితో నేనీయను ఆపాడుముండకి. మీరే ఇచ్చుకోండి. (అని కేశవరాయని చేతిని త్రోసివేయును)

కేశవ—అయితే పెట్టె తీసి నాచేతికి ఇమ్ము. ఇదిగో తాళము పుచ్చుకో.

కనకాంగి—(చేతిని మఱల త్రోసివేసి చుఱచుఱఁజూచుచు) కాఫీ పుచ్చుకొనీదాఁకా నైనా ఉండఁగూడదా యేమిటి? ఊరుకోండి కనింత సేపు తరువాత నన్నవతలకు పోనిచ్చి యిచ్చుకోండి మీఅత్తగారికి.

కేశవ—ఎప్పుడిచ్చినా మీయమ్మ నాకు అత్తగారే.

కనకాంగి—(చిఱునగవుతో కేశవరావు బుగ్గమీఁద పొడిచి) ఏమి టాకొంటెమాటలు!

తెర దింపవలెను.

తృతీయాంకము—ప్రథమరంగము

కేశవరావు గృహము

(కచేరీసావడిలో కేశవరావు తండ్రి రామదాసు ఒక సిద్ధాంతి ప్రవేశింతురు. సిద్ధాంతి జాతకము చూచుచుండును)

రామదాసు—సిద్ధాంతిగారూ, రాజయోగములకేమి లెండు. అవయోగము లేకున్న సుయోగ మున్నట్టే. మీరు చేసేదేమో గొప్ప ప్రయోజకుఁడ వని చెప్పుచున్నారు; గాని పిత్రార్జితము తక్క నే నేమియు నెఱుఁగను.

సిద్ధాంతి—పిత్రార్జితమును భద్రము చేయుట గొప్ప ప్రయోజకత్వము గాదా?

రామదాసు—అట్లయిన మీమాట యథార్థమే. నేను స్వంతముగ నొక్క కాసయిన సంపాదించి యెఱుఁగను. అట్లే పైతృకముగు వసతిని రవంతయున పాడుచేసి యెఱుఁగను. జపతపములతోడనే నాకు కాలము సరిపోవుచున్నది. ఇఁక లౌక్యవ్యాపారములు చేయుటకు అవకాశ మెక్కడిది?

సిద్ధాంతి—మీది యోగజాతకము; గావున కష్టపడి యెఱుఁగరు. దేవేంద్రవైభవ మున్న మీదే. ఏఁడీ మహావైదికులలో మీయంత యదృష్టవంతుని జూపుఁడు.

రామదాసు—ఏమి యదృష్టమండీ? ఈ జగత్తంతయు కేవలము మిథ్య. ఇది యథార్థ మనుకొని భోగము లనుభవించువాఁడు ఆముష్మికజ్ఞానము లేని కిరాతుఁడు. కేవలము వ్యాపారకుఁడు.

సిద్ధాంతి—(స్వగతము) ఈతఁ డిట్టివాఁడు కావుననే అపారధన మార్జించుట కెన్నో అవకాశము లుండియు ముక్కుమూసికొని కూర్చున్నాఁడు. ఎట్టిగుణములు గలవాఁడు అట్టిగుణములనే బోధించును. (ప్రకాశముగ) మీరు

చెప్పినది యథార్థము; గాని జగన్మిథ్యాత్వజ్ఞానము పురాకృతపుణ్యఫలమువలన గాని కలుఁగదు.

రామదాసు—అవియంతయు మంతటితో కట్టిపెట్టుదము. నాకిపుడు కావలసినది వేఱు. అయినది యేండ్లు గడచినవి. కళత్రవియోగము గలిగినది. కుఱ్ఱవాఁడు పెద్దవాఁడై నేఁడో రేపో సంసారభారమును వహింపనున్నాఁడు. ఇప్పుడైన నాకు సన్న్యాసయోగ మున్నదా లేదా?

సిద్ధాంతి—(జాతకము చూచి వ్రేళ్లు లెక్కించి ఆకసమువంకఁ జూచి) ఆసన్నమై యున్నది.

రామదాసు—అనఁగా?

సిద్ధాంతి—కొలఁదికాలములోనే మీకాయోగ మున్నది.

రామదాసు—సిద్ధాంతిగారూ, మీరు నిజమే చెప్పుచున్నారా?

ఆ. వె. ఎపుడు సన్న్యసింతు—నీఘోరసంసార
జలధిదాఁటి యెపుడు సౌఖ్యమందు?
నేఁడొ, రేపొ, దినము నిర్ణయింపఁగలేరొ
అవధియైనఁ దెలుపు డంతె చాలు.

సిద్ధాంతి—(స్వగతము) ఈతనికి సన్న్యాసముమీఁద నెంత కాంక్ష యున్నది. జాతకమున సన్న్యాసయోగము గలదు; గాని తుదకు భ్రష్టుఁడగునట్లు తోఁచుచున్నది.

రామదాసు—ఆలోచింపుఁడు. తొందరలేదు. సందేహము వలదు. మొగమాటమి వలదు.

సిద్ధాంతి—(మరల యోచించి) కాషాయవస్త్రములు ధరించియుండఁగా నెలలోపున మిమ్ము చూచెదను.

రామదాసు—(బ్రహ్మానందముతో) నిజమేనా? నెలలోపుననేనా? సిద్ధాంతిగారూ, మీమాటయే నిజమయినచో నిఁక నాకును మీకును నేటితో ఋణము తీఱిపోయినట్లే గదా? మిమ్ము సత్కరించుట యెట్లును తప్పదు.

మీమాట యథార్థమో దబ్బరయో పరీక్షింత మన్న—కటాలున సన్న్యాసినైనవో నప్పుడేమి చేయుటకును లేదుగదా? కావున నిప్పుడే కానిండు. (సందుకా పెట్టె తెఱచి) పదిరూపాయలే యున్నవి. ఇవే స్వీకరింపుఁడు.

సిద్ధాంతి—(పుచ్చుకొని) మీవంటివారు నాప్రజ్ఞను పరీక్షించుటయే పదివేలు. అయినను బీదవాఁడను; గావున సత్కారము పొందవలసినది. (అని పుచ్చుకొనును) ఇఁక, సెలవు.

రామదాసు—చిత్తము. తఱచు దర్శన మీయవలెను.

సిద్ధాంతి—తమ సెలవునకు బద్ధుఁడను.

(వెడలిపోవును)

రామదాసు—(స్వగతము) నెలలో సన్న్యాసయోగ మున్న దనియా యాయన చెప్పెను? ఇది యేమగునో! అబ్బా, సంసార మెంత నిస్సారము

వెంకన్న—(ప్రవేశించి) రెండు జాబులు వచ్చినవి. టపాబంట్రోతు నిన్ననే యిచ్చినాఁడు. (ఎదుట నుంచును)

రామదాసు—నేను రాత్రియే వచ్చియుండఁగా నప్పుడేల చూపలేదు?

వెంకన్న—మఱచితిని.

రామదాసు—సరేపో.

(వెంకన్న నిష్క్రమించును)

రామదాసు—(ఒకజాబు విప్పి చూచి) ఈన్యాయవాదుల కొప్పునకను సొమ్ము పంపు మనియే గోల. (దానిక్రింద నుంచి రెండవజాబు విప్పి) ఏమిది? "మీకుమారుని ప్రవర్తనమును గుఱించి సందేహించుటకు మీకు ఎప్పుడయిన హేతువులు కనఁబడినవా" యని ప్రశ్న. దీని కర్థ మేమి? కేశవుని ప్రవర్తనమును గుఱించి యిప్పుడేమి గందరగోళమువచ్చినది? ఇంతకు ఈజాబువ్రాసిన యాతఁ డెవ్వఁడు? (కండ్లు చికిలించుకొనుచుఁ జూచి) దిక్కుమాలిన సంతకము వలెనే యున్నది. మొదట చూచిన ఇంగ్లీషు. సంతకము నిపిందాబ్రాఁత (మఱలఁజూచి) సూర్య......సూర్తియా? నడిమి యక్షరములు అలుముకొని

పోయినవి. (బాగుగా చూచి) ఏడిచినట్లే యున్నది. నారాయణకు వచ్చిన పాట్లా యివి? న్యాయవాది గుమాస్తాగాఁడు లేఁడు. జాబు చూతము.

“నిన్న మధ్యాహ్నము బజారులో మీకుమారుఁడు కాన్పించినాఁడు. కూడ నొక తరుణి యున్నది. మొదట మీకోడలనుకొంటిని. కేవలము కుల స్త్రీల కుచితముగ లేదు. వారిరువురును ఒక యింగ్లీషుదుకాణమునకుఁ బోయిరి. నేను సందేహించి వారు వెడలిపోయిన తరువాత వాకబు చేయఁగా మూఁడు వందలరూపాయలకు పట్టుగుడ్డలు తీసినట్లు తెలిసినది. సొమ్ము అతఁడే యిచ్చెను. బిల్లు ఆస్త్రీపేర నున్నది. దుగ్గిరాల కనకాంగి యఁట. ఆమె యెవతె? నేను భ్రాంతిపడినచో క్షమింపవలెను.

సూర్యనారాయణమూర్తి”

(జాబు క్రిందఁబడవేసి) ఏమిది? దుగ్గిరాల కనకాంగియా? మూఁడువందల రూపాయలకు పట్టుగుడ్డలా? కేవలము కులస్త్రీల కుచితముగ లేదా? ఈయూరున “దుగ్గిరాల” అను నింటిపేరుగల వారకాంతలు కలరు. కనకాంగి యెవతె? (ద్వారము దెసఁజూచి) ఎవఁడురా?

వెంకన్న—(ప్రవేశించి) ఏమి సెలవు బాబయ్యా?

రామదాసు—సూరయ్యను తీసికొనిరా.

వెంకన్న—ఏసూరయ్య బాబూ,

రామదాసు—హాస్యగాఁడురా. ఎఱుఁగవూ?

వెంకన్న—ఇప్పుడే ఈవీధిని వెళ్లుచున్నారు.

(అనిపోవును)

రామదాసు—(స్వగతము) మనస్సు కలఁగిపోవుచున్నది. కేశవునిమతి చలించినదా?

(అప్పుడు సూరయ్య ప్రవేశించును

సూరయ్య— ఏమి బాబయ్యా, సెలవు?

రామదాసు.—ఏమీ లేదయ్యా; మా బంధువుల యింట శుభకార్యమఁట

మేళము కావలె నంటు.

సూరయ్య—అభ్యంతర మేమిటి బాబూ? నీలాచలము మేళము ఉన్నది సుభద్రాచలము మేళము ఉన్నది. వీరభద్రము మేళము ఉన్నది. వేంకటరత్నము మేళము ఉన్నది. మాణిక్యము మేళము ఉన్నది. సూర్యకాంతము మేళము ఉన్నది. అమ్మాజీ మేళము ఉన్నది. శ్రీనివాసరాజ్యము మేళముగూడా ఇక్కడనే ఉన్నది. ఇంకా చిల్లర మేళాలు చాలా ఉన్నవి. ఏది కూడమన్నా తమ సెలవుకు అడ్డులేదు.

రామదాసు—మీరే మేళములో నున్నారు?

సూరయ్య—ఈరేడు విడిపోయినాను. కొందఱు సానులు కోరు చున్నారు. ఇంకా ఎక్కడా కుదరలేదండి.

రామదాసు—ఏమయ్యా, హాస్యములో పూర్ణవిద్వాంసుడవు. నీకే ఇట్లు ఖాళీగా నుండవలసివచ్చినదా?

సూరయ్య—ఏమి విద్వత్తు బాబయ్యా? తమవంటి ప్రభువులు సభలలో కూర్చుండుట మానివేసిన పిదప విద్వత్తు చూచేవారే లేరు. అందులోనూ వీరేశలింగముగారు బయల్దేరిన తరువాత ముఖ్యముగా నాన్‌కోఆపరేషను వచ్చిన పిదప విద్యలను చూచువారే లేరు. పిల్లలు అందముగా ఉంటే చాలును. ముతక గుడ్డలు కట్టి గాంధి పాటలు పాడితే చాలు. ఈదెబ్బతో ఇప్పుడు అంతా నాయకురాళ్లే. అంతా వాంగుడాళ్లే. మావంటివాళ్లకి ఇప్పుడు ఆదరములేదండి.

రామదాసు—సరే. ఇప్పుడదంతా యెందుకు? మీరు చెప్పిన మేళము లేవీ పనికిరావు. దుగ్గిరాల కనకాంగి యంట. దాని మేళము కావాలి.

సూరయ్య—చెప్పడము మఱచితిని. అది మంచిదే. తెలివయినదే. మఱల ఒక దశ వెలిగింప గలిగినదే; మనయింటికి వస్తూ పోతూ వుండే నారాయణ శాస్త్రులుగారు దానికి సంస్కృతము చెప్పినారు.

రామదాసు—(చకితుండగును)

సూరయ్య—దానికి, ఫాకా మాటలు లేవండి.

రామదాసు—(స్వగతము) కనకాంగిది యీయూరేనా? నారాయణ శాస్త్రి దానికి గురువా? శాస్త్రి గొంతుకు కోసినాఁడా? (ప్రకాశము) దాని మేళము కావలెను. మఱియెట్లు?

సూరయ్య—అయినా అది యిప్పుడు గ్రామములో లేదండి.

రామదాసు—(స్వగతము) గ్రామములో లేదా? అన్నీ యీబాబునే ధృవపఱచుచున్నవి. (ప్రకాశము) ఎక్కడ నున్నది?

సూరయ్య—చెన్నపట్టణము వెళ్లినట్లు తెలిసినది.

రామదాసు—(స్వగతము) చెన్నపట్టణమే వెళ్లినదా? ఇఁక సందేహమేల? హా, నాయవస్థ,

ఆ. వె. చెడెను సుతుని గుణము చెడెను ధనం బెల్ల
చెడెను గౌరవమ్ము చెడెను కొంప.
గణిక కోడ లయ్యె తనయుండు విటుఁ డయ్యె
కూలఁబడితి నరకకూప మందు.

ఇంతకంటె మరణము మేలుగదా?

సూరయ్య—ఏమి సెలవు బాబయ్యా?

రామదాసు—కనకాంగి చెన్నపట్టణము వెళ్లి యెన్ని దినము లయినది? ఏల వెళ్లినది?

సూరయ్య—వెళ్లి నెలయైనది.

రామదాసు—(చకితుఁ డగును)

సూరయ్య—ఏదో జబ్బు చేయఁగా బాగుచేయించుకొనుటకు వెళ్లినట్లు తెలిసినది బాబయ్యా.

రామదాసు—(స్వగతము) సరే. కేశవుఁడు వెళ్లిగూడ నెల యైనది. జబ్బుచేసినదా? బాగుచేయించుకొనుటకా? (ఉద్వేగముతో) కాదు. కన్నెతికము చేయించుకొనుటకు.

సూరయ్య—ఏమి సెలవు బాబయ్యా?

రామదాసు—సరే వెళ్లండి. ఈ సంగతి వారికి వ్రాసి జవాబు తెప్పించెదను.

నారయ్య—చిత్తము. తరువాత నాకే వర్తమానము చేయించండి, ఏదో యొక మంచి మేళము రాయితీగా కుదిర్చెదను.

(వెడలిపోవును)

రామదాసు—(స్వగతము) అహో, దైవమాయ

ఆ. వె. తలంచుకొనిన ఫలము తప్పించుకొనిపోవుఁ
దలంచుకొని వెళ్లఁ దారపిల్లు;
వాన కురియు ననిన వడగండ్లు పడు; పిల్ల
పిడుగు పడును, వీచు పెద్దగాలి.

నాకొడుకు మంచివాఁడని పలుకరిలోను పొగడితిని. ఇప్పుడు పదుగురు నాకొడుకును నాయెదుటనే తెగడుదురు. ఇంతకంటె శృంగభంగ మేమున్నది? పన్నీటి జల్లున కాసింపఁగా క్రాఁగిన యాముదపువాన కురిసినది. మంచిగంధపుకట్టై యనుకొనఁగా విష్ణ్వాగ్ని నెత్తిమీఁద పొడిచినది. దీపము అంధకారమును తొలఁగించు ననుకొనఁగా కొంప కూలిద చేసినది. హా, తల తిరిగిపోవుచున్నది. (పైకిచూచి) నారాయణశాస్త్రీ, నాసంసారమును నట్టేటఁ గలిపితివిగదా? (ఉద్వేగముతో) బీదవాఁడటా. పండితుఁడటా. ఆస్తికుఁడటా. తలఁచుకొనిన ఒడలు మండిపోవుచున్నది.

గీ. పేదయై వచ్చి పులి యయి మీఁదఁ బడియె,
పక్కిరై వచ్చి సింగమై కొంపముంచె,
శాస్త్రియై వచ్చి శత్రువై చక్కఁడంచె
ఆస్తికుఁడ నంచు కాలాగ్ని యయి దహించె.

ఇరువది రూపాయలు బహుమానము గొనిన శాస్త్రియా వీఁడు? మంచి యాశీర్వచనమే చేసినాఁడు. ఫలము ప్రత్యక్షముగ ——ఇహమునందే— నేటనే కలిగినది. ఆహా! తిన్నయింటి వాసాలు లెక్కించుట! ఎక్కడి విశ్వాసము? ఎక్కడి న్యాయము? అన్యాయమయమగు విద్యయందు

జీవనుగూడ సమానముగ నున్నదిగదా?—ఛీ, ఈప్రపంచమునకిదే యుక్తిది. (యోచించి) కాని కేశవునకు ధన మెట్లు వచ్చినది?——పిల్లజమీందారునకు ధనమున కేమి లోపము? కలదుగదా తలిదండ్రుల నాటిబారికి అప్పిచ్చి కొంపలుదీయు ధనికులు! (మరల యోచించి) ఇట్టి కేమైన దొంగతనము జరిగియుండునా? సందేహ మేల? కలదుగదా నోరెఱుంగని ముద్దరాలు, నగలతో నిండి పూచిన తంగేడువంటి లక్ష్మి, నాగారాబుకో దేలు? కేశవుండు వెళ్లిన నాటనుండియు, ఆమె యొడలిమీద నగ లుండుట చూడలేదు. ఆమె పతి యూరున లేకుండుటచే నగలను ధరించుట లేదా? దొంగిలింపబడుటచే ధరించుట లేదా? అరయవలెను. (అని లేచి పరికించి) ఆమె యిప్పు డేమి చేయుచుండునో? (ఒక్క అడుగు వెనుకకు వేసి) అయినను సంకోచించుటకిది సమయము గాదు. (అని మేనమామ్లు యెక్కుటు నభినయించి చూచి) అంతఃపురము నిశ్శబ్దముగా నున్నది. పిలిచెదను. (ముందుకుచూచి) పార్వతీ,

నేపథ్యమున

బాబయ్యా, వచ్చుచున్నాను.

(తలుపు తెఱచుకొని పార్వతి ప్రవేశించును. మంచముమీదకూర్చుండి లక్ష్మి కాన్పించును)

రామదాసు—నేను లక్ష్మిని జూడవలెను.

లక్ష్మి—(స్వగతము) ఇప్పుడిది యేమి?

పార్వతి—దయచేయవచ్చును. (లోపలికి బోయి) మామగారు వచ్చినారు. తల్లీ!

రామదాసు—(ద్వారము చెంతకు వచ్చి) అమ్మా, లక్ష్మీ.

లక్ష్మి—(సిగ్గుతో) ఎందులకు మామయ్యా?

(మంచము దిగును)

రామదాసు—ఏమియు లేదమ్మా, నీనగ లన్నియు నొక్కమాఱు చూడవలెను.

లక్ష్మి—(స్వగతము) ఇప్పుడు పగలపని యేమివచ్చినది? (ప్రకాశము) మామయ్యా, తెచ్చుచున్నాను. (అని పెట్టె తెఱచి ఎదుట నుంచి జనాంతికముగ పార్వతితో) ఎందులకో నీవు ఎఱుగుదు వటే?

పార్వతి—ఏమో నమ్మా.

(లక్ష్మి పార్వతి మాట రామదాసు వినెనేమో యని చకితరాలై పౌదు గఱచి జంకెనచూపులతో పార్వతి నదలించి నోరుమూసి వదలును)

రామదాసు—ఏమియు లేదమ్మా, నిన్న రాత్రి యీనగలు అన్నియు దొంగలు దోచుకొనిపోయినట్లు స్వప్నమయినది. నా మనస్సును నేను నమ్మలేక చూచితిని.

పార్వతి—(సిగ్గును, ఆనందమును అభినయించుచు) బాబయ్యా, ఒక సంతోషవార్త.

(లక్ష్మి అదియేమో అని చెవులొగ్గివినును)

రామదాసు—అదియేమో చెప్పుము.

పార్వతి—ఇంక ఆఱుమాసాల్లో మీరు మనుమని యెత్తుకొంటారు.

లక్ష్మి—(జనాంతికము) ఓసీ, ప్రేలకి, ఇదేంటే? (అని పార్వతిబుగ్గల మీదపొడిచి దూరమున శిరమువంచుకొనినిలుచును)

రామదాసు—(స్వగతము) అగ్నిగుండములో చందనవృష్టి. ఈశ్వరా, నీనిర్ణయ మవాఙ్మానసగోచరముగదా?

చ. ప్రకృతి ఘటించు నోషధి కరాళవిషమ్మున, ఉక్కుతీవలం
దతిమృదునాదమున్, దహనమందు ప్రకాశము, నుప్పునీటిలో
రతనము, లాణిముత్తెముల్, రాళ్లను కప్పకు జీవనంబులున్
జతురతఁగూర్చు నీ కెయ్యది యసాధ్యము? నీకిఁక లోకబాంధవా!

పార్వతి—(లక్ష్మి చెంతకుఁ బోవును)

లక్ష్మి—(పార్వతి బుగ్గలు నులిమి జనాంతికము) ఆమాట యిప్పుడెందులకుఁ జెప్పితివే?

పార్వతి—(జనాంతికము) తప్పేమమ్మా?

రామదాసు—(స్వగతము) ఇంక నేమి చేయుదును? హా, యిక నిక్కడ నుండలేను. (అని మెట్లు దిగుట నభినయించును)

లక్ష్మి—(జనాంతికముగ) నేఁడు మామయ్యవాలక మెట్లో యున్నది చాటున నుండి కనిపెట్టిరావే. (అని పార్వతిని ముందునకు గెంటును)

పార్వతి—సరే. (అని బయలుదేఱును.)

రామదాసు—(దిగివచ్చి) కేశవునకు సొమ్ము ఎట్లు వచ్చినది? ఎవరిచ్చిరో తెలిసికొనవలెను. (అని వీధిదెసకుఁ జూచి) అదిగో టపాబంట్రోతు. వానివలన కొన్ని విషయములు తెలిసికోవచ్చును. వెంకన్నా, (అని పిలుచును)

వెంకన్న—(ప్రవేశించి) ఏమి బాబయ్యా?

రామదాసు—వీధిలో టపాబంట్రోతు అట్లు పోవుచున్నాఁడు. తీసికొనిరా.

(వెంకన్న వెడలిపోవును)

(రామదాసు సందుకావద్ద కూర్చుండును. వెంకన్న టపాబంట్రోతుతో ప్రవేశించును. అప్పుడు పార్వతివచ్చి తలుపుచాటునపొంచియుండును)

టపాబంట్రోతు—ఏమి సెలవు బాబయ్యా, (అని చేతులు జోడించి నుదుటి కానించుకొని నిలుచును)

రామదాసు—విశేషములు ఏమియు లేవురా. అయితే మా కేశవరావు దస్తూరీ నీవు ఎఱుఁగుదువుగాదూ?

టపాబంట్రోతు—అరెర్యా, బాబయ్యా, అంతమాత్రమే తెలియదా?

రామదాసు—అతనిపేర ఇక్కడ నుండి ఏమయిన జాబులు పోవుట గాని అతనివద్దనుండి యిక్కడకు—నాకుఁగాక—మఱియెవ్వరికైన జాబులు వచ్చుట గాని జరుగుచున్నదా?

టపాబంట్రోతు—లేకేమి దొరగారూ, వారముదినాలక్రిందట నాచేతులతో నేను చిన్నదొరగారి సంతకముతో వచ్చిన రెండు జాబులు ఇచ్చేను

సుబ్బిసెట్టిగారికి. మఱి—(అర్థోక్తి)

రామదాసు—(చకితుఁడై) సుబ్బిసెట్టికా?

టపాబంట్రోతు—చిత్తము బాబయ్యా,

రామదాసు—(స్వగతము) సుబ్బిసెట్టిగూడ ఈకుట్రలోఁ జేరియు న్నాడా? (ప్రకాశము) ఇంక నేమిరా?

టపాబంట్రోతు—నాలుగురోజులనాఁడు సుబ్బిసెట్టిగారు మాకచేరీ లో చిన్నదొరగారి పేర నాలుగువందల రూపాయలు కట్టినారండి.

రామదాసు—నాల్గువందలేనా?

టపాబంట్రోతు—ఔనండి.

రామదాసు—సరే పో.

(టపాబంట్రోతు వెడలిపోవును)

పార్వతి—(స్వగతము) సుబ్బిసెట్టి చిన్నదొరకు రూపాయ లెందుకు పంపినాఁడు?

రామదాసు—(స్వగతము) ఇక్కడ కంతయు తేలిపోయినది. కేశవునకు దుర్బుద్ధి పుట్టించినవాఁడు శాస్త్రి. అగ్గిగుండములోనికి గెంటినవాఁడు సెట్టి; గాని కస్టేటీకమునకు నాల్గువందలేమి చాలును? చెన్నపట్టణములో రసికునకు నాల్గువందలు నెలబత్తెమునకే చాలవే. ఈనాల్గువంద లయినను నాల్గుదినముల క్రిందట వెళ్లినవే. వెంట కొంత సొమ్ము తీసికొనిపోయిరయే యుండును.

(అప్పుడు సుబ్బయ్య ప్రవేశించును)

రామదాసు—(స్వగతము) ఇడిగో శాస్త్రి తమ్ముఁడు సుబ్బయ్య. వీనిని నిర్బంధించినచో తక్కిన సంగతు లన్నీ తెలియును.

సుబ్బయ్య—(స్వగతము) తన వ్యాపారము తండ్రికిఁ దెలిసినదియు లేనిది యుఁ గనుగొని ప్రతిదినమును తనకు జాబు వ్రాయుచుండవలసిన దని కేశవరావు చెప్పెను; గాని నేఁటివఱకును నాకు తీరికయే లేకపోయినది.

రామదాసు—రావోయి సుబ్బయ్యా, రా. కూర్చో.

సుబ్బయ్య—నేను ఈనడుమ పెలదినములనుండి పరగ్రామములోనుండుటలేదు. క్షేమమా?

రామదాసు—ఆ మీదయవలన క్షేమమే. (ద్వారముదెసఁజూచి) వెంకన్నా,

వెంకన్న—(ప్రవేశించి) ఏమి సెలవు బాబయ్యా?

రామదాసు—తలుపులు బిగించి నాముచ్చెలు తీసికొనిరారా.

(సుబ్బయ్య వెలవెలబోవును. వెంకన్న వీధితలుపులువేసి ముచ్చెలుతెచ్చి అక్కడనుంచి తాను నిలిచియుండును)

రామదాసు—(ఎడమచేత సుబ్బయ్య జుట్టుపట్టుకొని కుడిచేతముచ్చెయొకటి పట్టుకొని) చెప్పుము. నీవును నీయన్నగాఁడును గలిసి కేశవుని విషయమున చేసిన కుట్ర అంతయుఁ జెప్పుము. (అని చెంపమీఁద కొట్టును)

సుబ్బయ్య—(వడఁకుచు) నన్నెందుకు కొడతారు? నన్నెందుకు కొడతారు? బాబోయి, బాబోయి, రామదాసుగారు నన్ను చంపేస్తున్నారు.

(బొబ్బలు పెట్టును)

రామదాసు—(చెంపమీఁద కొట్టి) నోరు మూసికో. ప్రేలకు. జరిగినదంతా చెప్పు.

వెంకన్న—అట్టే తెగనీలక్క- చేసిన దొంగతన మేంటో చెప్పకయ్యా యెముక లిరగదన్నేను. (తన్నబోవును)

సుబ్బయ్య—ఓరిబోడ్డీ, నీవు నన్ను తన్నెద వటరా? (అని వెంకన్నను జూచి గద్దించును)

పార్వతి—(స్వగతము) ఎప్పుడూలేనిది పెద్దదొరగారు నేడిట్లుకోపము చేస్తున్నా రేమి చెపుమా? (ఆశ్చర్యపడును)

రామదాసు—తన్నవా తన్నిచూపువా? ఏదీ? వెంకన్నా, కానీరా.

వెంకన్న—చెప్పుతావా లేదా? యేలాకోల మనుకున్నా వేంటి నాసంగతి? (తన్నును)

సుబ్బయ్య—(గింజుకొనుచు రామదాసుతో) కాపాడిచేత తన్నిస్తావుటయ్యా బ్రాహ్మణ్ణి? నీవు బ్రాహ్మడవుకావూ?

రామదాసు—కాపువానిచే తన్నించెదవా? మాదిగవానిచే నీడ్పించెదవా? ఇంకను నిజము చెప్పవా? (మఱల కొట్టును)

సుబ్బయ్య—నన్నెందుకొట్టడతావయ్యా? ఏమి చెప్పమంటావోయేదు

రామదాసు—ముందు నోరు సరి చేసికో. (అని నోటిమీఁద కొట్టి) ఇప్పుడు చెప్పుము. నీవు నీయన్నగాఁడు కలిసి కేశవునివిషయమున చేసిన కుట్ర అంతా చెప్పుము.

సుబ్బయ్య—అయితే సావకాశముగా విను. నీకొడుకున్నాఁడే కేశవరావు? నీకుమారరత్నము? నీవంశోద్ధారకుఁడు? నీచిట్టిబాబు?

రామదాసు—(నోటిమీఁద మఱల కొట్టి) అధికప్రసంగము చేయకు.

సుబ్బయ్య—ఆమహానుభావుఁడు దుగ్గిరాల కనకాంగికి కన్నెఱికము చేయడానికి చెన్నపట్టం వెళ్లేడు. సుబ్బిసెట్టికి నోటు రాసియిచ్చి మూడు వేల రూపాయలు పట్టుకు వెళ్లేడు. అందులో రెండువేలు కన్నెఱికపు కట్నం తక్కినవి ఖర్చులకి. అవిచాలక ఉత్తరం రాస్తే సెట్టి మళ్లీ నాలుగువందలు పంపేడు. తెలిసిందా? ఇఁక చాలా,

రామదాసు—(మఱల నాలుగుదెబ్బలు కొట్టి) ఇఁక చాలునా? పోపోడీ, (అని త్రోసివేసి) వెంకన్నా, వీనిని వీధిలోనికి గెంటివేయరా.

సుబ్బయ్య—(తీక్ష్ణముగా చూచుచు నిన్నూ, (వెంకన్నను చూపి) ఈ వెధవనీ కైదులో పెట్టించేస్తాను చూడు.

రామదాసు—పోరా పూర్వసువాసినీ, నీకు దిక్కున్నచోట చెప్పుకో

వెంకన్న—పిరాదు రాసి కుంపట్లో దాఖలు చేసుకో తీరుస్తరు

(ఒకచెంపకాయ కొట్టి వీధిలోనికి త్రోసివేయును)

పార్వతి—(స్వగతము) అదిరా, ఎంత పని జరిగింది?

లక్ష్మి—(ప్రవేశించి తలుపుదాటున నిలిచి చిటికెలువేసి పార్వతిఁ

నిలిచి జనాంతికము) ఆగండరగ్గోళ మంతా యేమిటే?

పార్వతి—(జనాంతికము) అది చాలా వుంది. ఇక్కడగాదు. చెబు తానురా అల్లీ,

(ఇరువురు వెడలిపోవుదురు)

వెంకన్న—ఏమిటి బాబయ్యా యీగోలకలి?

రామదాసు—ఇదియా? ఇది ప్రళయాగ్నివిజృంభణము. నీవు వెలి యటు పో.

వెంకన్న—(వెడలిపోవును)

రామదాసు—(స్వగతము) అంతయుం దెలిసినది. హా, ఇంక నేటి బ్రతుకు ఏటి సంసారము? ఇంక నిక్కడ నుండిన లోకులు నెత్తిమీద వెండ్రుక లుండనీయరు. వారిచే ఆయవస్థను పొందనేల? (వెడలిపోవును)

తృ తీ యాం క ము—ద్వితీయరంగము

అంతఃపురము

[మంచముమీద కూర్చుండి లక్ష్మి, చెంత నిలిచి పార్వతి ప్రవేశింతురు]

లక్ష్మి—పార్వతి, నీవెఱింగినంతవఱకు నేనెప్పుడయిన నాథునకు వ్యతిరేకము చేసితి నేమో చెప్పఁగలవా? లేకుంటే ఈప్రళయమేల కలుగ వలెను?

పార్వతి—మీమీఁద దోషారోపణ చేసేవారు పురుగు లోడి చస్తారు చిన్నదొరగారు చేసిన యీపనికి నారాయణశాస్త్రుల్లుకంటే కారణ మెవరున్నారు?

లక్ష్మి—ఔను—సంక్రాంతిపండుగు నాఁడు నాథుఁడు నాచేత శాస్త్రులుకు ఒక కాసు ఇప్పించెను. శాస్త్రులుకు నేనేమి అపకారముచేసినాను.

పార్వతి—మీరు చేసిన దానం ఇట్లు ఫలించినది.

లక్ష్మి—ఔనుపార్వతీ, ఔను. నాదానా లిట్లు ఫలించినవి. నానోము లిట్లు ఫలించినవి. నాపూజ లిట్లు పరిణమించినవి. అన్నిటికంటె నాపాపము ఇట్లు పండి బ్రద్దలైనది. ఒకళ్ల ననవలసిన పని యేమున్నది? పరకాంతలను కన్నెత్తి చూచి యెఱుంగని నాహృదయేశ్వరుఁడు ఇట్లు వారకాంతకు దాసుడగుట యేమి? అంతయు నాదురదృష్టము. నాప్రారబ్ధకర్మము. నాపతి మదైకజీవితుఁడు అని గర్వించితిని; గాని నానాథుని హృదయమునందలి నాపదవినిఒక వెలయాలు ఆక్రమించినది. ఇఁక నీయిల్లుమాత్ర మాక్రమింపదా? పార్వతీ, ఇఁక నేను బ్రతుకుటకంటె చచ్చుట మేలుగాదా?

పార్వతి—అమ్మా, అట్లేల తలంచాలి? మీపుణ్యము మంచిదైతే దొరగారి హృదయము వెంటనే మారిపోఁగూడదూ?

లక్ష్మి—గాలేనది; గావుననే యిట్లు జరిగినది. పార్వతీ, నాకు వారకాంత సవతియా? జీవితేశ్వరుఁడు దాని సెలవు లేనిదే ఇఁక నాతో మాటలాడడూ? ఇఁక నాకు వారకాంత పసుబత్తె మిచ్చునా? తోడివారందఱూ ఇఁక నన్ను వ్రేలుపెట్టి చూపి ఈయభాగ్యురాలి మగఁడు భోగముదాని నుంచుకొనినాఁడని చెప్పుకొందురా? ఓసీ, నాతల తిరుగుచున్నది. పట్టుకోవే. (కన్నులు మూసికొని ఒఱగును)

పార్వతి—(పట్టుకొని) అమ్మా, ఏల మీకీ వెఱ్ఱి?

లక్ష్మి—(మూర్ఛిల్లిపడిపోవును)

పార్వతి—అమ్మ(చూచి) ఈమె మూర్ఛిల్లినట్లు ఉన్నది. ఏమి చేయుదును?

(అప్పుడు కేశవరావు ప్రవేశించును)

కేశవ—పార్వతీ,

పార్వతి—(అటుచూడకయే) వచ్చితివా? హా, చిన్నదొరా, ఎంత పని చేసినావు? చలి తేలువలె ఉండి ససాళ మంటబొడిచినావే.

కేశవ—పార్వతీ,

పార్వతి—(చూచి) ఎప్పుడు రాక బాబూ?

కేశవ—ఇప్పుడే వచ్చితినే. వాకిటసామానుఉన్నది. జాగ్రత్త చేసిరా

పార్వతి—(స్వగతము) జాగ్రత్తచేయడానికి ఇంకా సామాను మిగిలేవాలెండ్రీ?

(అని పోఁబోవును)

కేశవ—ఓసీ, నాయనగారెక్కడకు వెళ్ళినారు?

పార్వతి—(బొమలుముడిచి) ఇంటనే వున్నారు బాబూ.

కేశవ—లేరే. ఇప్పుడు నేను దిగిన బండిమీఁదనే ఎక్కడికో పోవుచున్నారు. ఎక్కడికో తెలియదూ?

పార్వతి—ఇదేమిటి? ఎవరికీ తెలియదు బాబూ ఎక్కడికి వెడుతున్నారో (స్వగతము) ఇంతలో ఇదేమి విపరీతము? పెద్దదొర ప్రయాణమేమిటి? (వెడలిపోవును)

కేశవ—(స్వగతము) నాయనగారెన్నిసారులు పిలిచినా పలుకలేదు. నేను చెన్నపురికి వెళ్ళిన కారణము వారికి తెలిసియుండునా? అందులకై కోపించియుండురా? తెలిసికొందును. (మంచముమీఁదనున్న లక్ష్మినిఁజూచి) లక్ష్మి నిద్రించుచున్నట్లున్నది. ఈమె పగ లెప్పుడును నిద్రించి యెఱుఁగదు. నేఁడిది యేమి? నాతోడి విరహము వలననా? అయియుండవచ్చును. (నవ్వి) పాపము. ఏమియు నెఱుఁగని బాల! నేను వెళ్లుట ఈమె కనులార ఎట్లు చూడలేదో అట్లే వచ్చుటగూడ చూడలేదు. ఇది గొప్ప మేలే.

(అని మంచము సమీపించి లక్ష్మిని ముద్దాడును. లక్ష్మి కదలక అట్లే యుండును)

కేశవ—[స్వగతము] నేనింత గాఢముగ చుంబించినను ఈమె మేల్కొనకున్న దేమి? మూర్ఛయై యుండునా? (పరీక్షించి బల్లమీఁది కూజాలో మొగముమీఁద పన్నీరు చిలికి చూచి) తేఱికొనుచున్నది. (మఱల ముద్దాడును)

లక్ష్మి—(లేచి కేశవరాయునిఁ జూచి నాథా, వచ్చితివా? అని యా

అని మెడ కౌఁగిలించుకొని మఱల మూర్ఛిల్లును)

కేశవ—(స్వగతము) ఈమె మఱల మూర్ఛిల్లినది. ఈమె విరహవ్యధ యెంతదుస్సహముగా నున్నది? ఇప్పు డేమి యుపాయము? పార్వతీ, పార్వతీ,

(అని పిలుచుచు క్రిందికి బయలుదేఱును)

తెరదించవలెను

చతుర్థాంకము—ప్రథమరంగము

కనకాంగి గృహము

(వసారాలో నారాయణశాస్త్రి పాప ప్రవేశింతురు)

పాప—దీనివాలకము చూచిన నాకేమీ తోఁచుట లేదు. "ఇదే సమయమే, రాత్రీ, పగలూ, ఆయన నిన్ను కనిపెట్టుకొనియున్నంతకాలమే నీవు ఏదికోరినా వచ్చునే. దాటిపోనీయకే" అని యెంత చెప్పినా వినదు. ఎప్పటికప్పుడే "ఇప్పుడు గాదు. అడుగుతానులే" అని యొంటిమాట పలుకుతుంది. మీరేనా కసింత కేకలు పెడుదురూ.

నారాయణ—పాపా, ఒక్క సంగతి విను. ఎంత సానియింట పుట్టినా మోహమనీ, ప్రణయమనీ, కొంతకాలమైనా నుండకతీరదు. ఇంతకూ కనకాంగి రసికురాలు. కేశవరావుగారు చక్కని సరసుఁడు. ఇద్దఱకూ సరిపోయినది. మదరాసులో నుండఁగా ఒకనాఁడు వారి సల్లాపము వింటినిగదా పూర్వకవుల వర్ణనమును మించియున్నది. "ఆహా, విధాత మంచి మిథునమును కూర్చె" నని పరమానంద మనుభవించితిని.

పాప—మీగురుత్వమే యింత చేసినదా?

నారాయణ—చివరకు ముక్తాయింపు నామీఁద నేనా?

పాప—ఇప్పుడే మేల్కొకపోతే యెట్లండీ? యౌవనము దాటిన

తరువాత సానిని చూచేదెవరు?

నారాయణ—అది నిజమే; గాని యుక్తాయుక్తవిచారణ వలదా?

పాప—మీదంతా మాఱుదారి. ఇంటికి వచ్చినవే తడవుగ రంగయ్యసెట్టి కబురుచేసినాడు. "సంగతి యిది" అని నేను మెల్లగా చెప్పబోగా కనకి "ఊహూ" అని గుఱ్ఱాలకళ్ళాలాగ మొగముత్రిప్పి అవతలకు లేచిపోయినది.

నారాయణ—రంగయ్యసెట్టి అంటే? సుబ్బిసెట్టి కొడుకా? ఏడిచినట్లే యున్నది. వాని యందమునకు, వాని కంఠస్వరమునకు, వాని వాలకమునకు వాని సరసమునకు సాని—అందును కనకాంగి కావలసివచ్చినదా? నీవు బలవంతముగ వానిని యింటికి దెచ్చితివంటే కనకాంగి అన్నహితవు తప్పి వంచము పట్టును.

పాప—మీమాటలు బాగానే యున్నవి. మీ వేదాంతాలు, మీమోహాలు, మీ ప్రణయాలూ నావద్ద చెప్పవద్దు. ఒక్క రంగయ్యసెట్టివల్ల సంవత్సరములో పదివేలు సంపాదింపవచ్చును. మీకేమి తెలియును ఈరహస్యాలు?

నారాయణ—నాకేమీ తెలియని మాట నిజమే. నీపుణ్యమాని ఇట్టి విషయాలు నాకు బోధించకు.

పాప—నాకూతురే నేను చెప్పిన మాట త్రోసివేయుచుండగా మీరా వింటారు?

నారాయణ—కనకాంగి నేడెంత బిఱ్ఱబిగిసినా తుదకు సాటిసానులలో కలియక మానదు. ఆరు మాసములైనా తాళుము.

పాప—(గుండెలు బాదుకొని) అమ్మయ్యో, ఆఱుమాసాలే? ఆఱుమాసాలు. సంవత్సరములో సగము. మూడు ఋతువులు. నూట యెనుబది రోజులు. అమ్మో. నావల్లగాదు. రంగయ్యసెట్టి కబురు వినినప్పటినుండీ నాకు ఏరోజు కారోజే తెల్లవారుట లేదు. రామరాజుగారు కనకాంగిని చూడాలన్నారట. కృష్ణమూర్తిగారు గడుసుతనముగా జాబు వ్రాసినారు.

శ్యామలరావుగారు చతురికతో ఏమో అవబోయినారట. వీరంతా కనకాంగికోసము తపస్సు చేస్తున్నవారే.

నారాయణ—నేను మాట్లాడకపూర్వము కేశవరావునకు ఇట్టి యూహయే లేదు. అతనికి నేను అనేకవిధముల బోధించి మెడలు వంచవలసి వచ్చినది. నీవు చెప్పినవా రందఱూ కనకాంగికోసము ఎదురు చూచేవారే అయితే కన్నెఱికము చేయుట కేల ముందుకు రాలేదు?

పాప—కొందఱు తాహతు లేక. కొందఱు ధైర్యములేక. కొందఱు ఆసుభము తెలియక. కామరాజుగారు పరమ రహస్యముగా ఒక్కరాత్రి గడపితే "ఇదిగో" అని నూఱేసి రూపాయల నోట్లు మూఁడు చూపినారు.

నారాయణ—సరే. ఈకబురులకు అంతముండదు. కనకాంగి సుగుణరాలు అనీ, దోషము లేని రసికురాలు అనీ, కుందనపు బొమ్మ అనీ, రూపాయలు చూపినవాండ్లా దాని పాదములవద్ద కూర్చుండుటకైన తగఁడనీ, యింత దూరము చెప్పినాను. ఆమీద నీయిష్టము. దాని భాగ్యము.

పాప—అంతేగాని మీరు తూకలు వేయరు.

నారాయణ—నీవు చెప్పిన "ఉహుఁహుఁ" అన్నది గాని నేను చెప్పిన "పోవయ్యా" అంటుంది. పైగా "కేశవరావుగారితో చెబుతాను" అంటుంది.

పాప—సరే. పైవాళ్లని ఎవరిని నమ్మినా యింతే. నాచారి యేదో నేనే చూచుకొంటాను లెండి. కన్నదానికి నాకు తప్పునా?

నారాయణ—ఇంతకును ఇప్పుడు పెద్దచిక్కు ఒకటి వచ్చినది. రామదాసుగారు ఏమయినారో ఎవరికీ తెలియుట లేదు. ఆయనను గురించి యింటికొక మాట చెప్పుచున్నారు. మనుష్యుని కొక యూహ చేయుచున్నారు. వెళ్లుచు వెళ్లుచు ఆయన నాతమ్ముని చెప్పుదెబ్బలు కొట్టినాఁడట. వాని యార్భాటము పట్టలేకుండ నున్నాడు. నూఱురూపాయలు ఇచ్చినఁగాని వాఁడు ఊరకుండ ననుచున్నాఁడు. ఇనుపపెట్టె తాళములకోసము ఇల్లంతా వెదకినా కేశవరావుగారికి దొరక లేదట. సుబ్బిసెట్టిగారికు వెళ్లఁగా నెలవిసములు తాళవలె ననుచున్నాఁడు.

పాప—ఇఁక నేమి? మీకిమ్ముడకు నూఱుపామాయలు ఇప్పించినఁగాని మీకు నిద్రపట్టను. ఈసందడిలో నామాటలు మీకెక్కడ వినబడతాయి?

నారాయణ—ఇదే సరసము తెలియనిమాట. మదరాసులో నీకు నూట పదాలు తెప్పించేదాఁకా నాకు నిద్ర పట్టినదా?

పాప—అయ్యకు చేతినరములు వెనుకకు లాగుచున్నవి. ఇఁక త్వరప డినగాని లాభము లేదు. (లోపలకుఁ బోవును)

నారాయణ—సరే. నీబుద్ధిని వినియోగించు. (అని ముందునకు వచ్చి గుండెలమీఁద చేయి యుంచుకొని) అన్నా, ఎంత గుండెలుతీసిన బంటురా యిది? ఇంటికివచ్చి మూఁడు రాత్రులైన గాలేదు. అప్పుడే పేరాలు. కనకాంగి యెంతటైన రసికురాలే. ఎంతకైనా ప్రణయవతియే, గాని యీరాకాసిముండ దానిని బ్రతుకనీయదు. ఈక్షణములో ఈముసలిది చచ్చిపోయినయెడల కన కాంగి బ్రహ్మానందపడును. మేమంతా పరమాన్నము చేసికొని తిందుము. కేశవ రావుచేత వేయి బ్రాహ్మణ్యమునకు సంతర్పణ చేయింతును.

(వెడలిపోవును.)

తెరదించవలెను.

చతుర్థాంకము—ద్వితీయరంగము

అంతఃపురము

(తివాసీమీఁద కూర్చుండి విచారగ్రస్తయై లక్ష్మి, ఎదుటఁగూర్చుండి ఆమె యన్నకల్లూరి వేంకటరాయఁడు, చెంగట నిలిచి పార్వతి (ప్రవేశింతురు)

వేంకటరాయఁడు—చెల్లాయీ, స్త్రీలకు ఇంతకంటెవిచారకారణము ఉండేను. అయినా మనకు సంగతిరోదించుకోవలెను; గాని యిట్లు విచా రించుచు గూర్చుండిన నెట్లమ్మా?

లక్ష్మి—(విచారముతో) అన్నా, నాకేమి తోచుట లేదు. తలంచు కొలది నా హృదయము దహించుకొనిపోవుచున్నది. నా బ్రతుకే నాకు భారముగా నున్నది. అమ్మగారిని నాయనగారిని చూచుటకుమాత్రమే నేను బ్రతికియున్నాను. అంతే.

వేంకట—వగచుటవలన నేమి ప్రయోజనమో చనిపోవుటవలనగూడ అదియే ప్రయోజనము. ఏదో యొక కారణమువలన వచ్చిన ఆపత్తును తప్పించుకొనలేక చనిపోవదలంచుటకంటెను, చనిపోవుటకంటెను మౌఢ్యమూ, చేతగానితనమూ మఱిలేదు. ఆపదలు శాశ్వతములా? అఖండవిపత్తులలోఁ గూలినవా రెందఱు ఇప్పుడు సుఖపడుట లేదు? ఇంతకును నాయన గారును అమ్మగారును నేఁడే తప్పితే రేపు వత్తురు.

వంటలక్క—(ప్రవేశించి) అమ్మా, (అని యెదుట వేంకటరాయునిఁ జూచి) ఎప్పుడు రాక నాయనా?

వేంకట—ఇప్పుడే వచ్చితినమ్మా.

వంటలక్క—మడికట్టుకొనవచ్చును. స్నానము చేయండి. అమ్మా, కేశవరావుగారు భోజనము చేసి వెళ్లినారు. మీరురారా?

లక్ష్మి—(తెల్లపోయి) అప్పుడే భోజనమే యైనదా?

వంటలక్క—అయినదమ్మా, వెళ్లియే అయిదునిమిషము లయినది.

లక్ష్మి—ఇప్పుడు రాను నేను.

వంటలక్క—నాయనా, మీరు లేవండి.

వేంకట—నాకింకను తొందర లేదు.

(వంటలక్క వెడలిపోవును)

లక్ష్మి—అన్నా, స్థితిగతులు ఇట్లున్నవి. ఇంకా యెప్పుడో బాగుపడతా నందు వేల!

పార్వతి—తల్లీ తరువాత మాట్లాడుకొనవచ్చును. నేఁడుగూడ అన్నము మానినచో జబ్బు చేయును. నామాట విని కొంచెము భుజింప వమ్మా.

వేంకట—(ఆశ్చర్యముతో) చెల్లీ, నీకన్నము తినుట లేదా?

లక్ష్మి—(కన్నులు నీరు గ్రుక్కుకొనుచు నూరకుండును)

పార్వతి—లేదండ్రీ, ఎన్నివిధాల చెప్పినా నామాట వినుటలేదు. ఇట్లు నిద్రాహారములు మాని విచారించితే ఏమి ప్రయోజనము?

వేంకట—చెల్లీ, ఇదేమమ్మా ఇంత విపరీతము?

లక్ష్మి—(పైటచెఱంగుతో కన్నులు తుడుచుకొనుచు) అన్నా, నా నాథునకెప్పుడీ దుర్బుద్ధి పుట్టెనో అప్పుడే నాకడుపు నిండిపోయినది నీవు పోయి భుజింపుము.

వేంకట—అయితే నేనుకూడ మానివేయవలసినదేనా?

నేపథ్యమున

పార్వతమ్మా, పార్వతమ్మా,

లక్ష్మి—వెంకన్న పిలుచుచున్నాడు. ఎందుకో పోయిరా.

(పార్వతి వెడలును)

వేంకట—రైలువచ్చెడి వేళ దాటినది. ఈబండిలో నాయనగారును అమ్మగారును వచ్చియుండవచ్చును.

పార్వతి—(ప్రవేశించి) ఏలూరుపాటి వెంకయ్యగారు చిన్నదొరకొరకు వచ్చినారు. మీరు వచ్చినారని చెప్పగా అవశ్యమూ మిమ్ము చూడాలి అంటున్నారు.

వేంకట—నీవు ఇక్కడనే నుండుము.

(అని క్రిందికిఁ బోవును. వేంకయ్యనిలిచియుండును.)

వేంకయ్య—(ఆనందముతో) ఇదిగో ఎప్పుడు రాక?

వేంకట—మెయిలులో వచ్చితిని. క్షేమమా?

వెంకయ్య—ఆ. న్యాయవాదము బాగుగ జరుగుచున్నదా?

వేంకట—చిత్తము. మీయాశీర్వచనమువలన.

వెంకయ్య—దైవానుగ్రహ మనుడు. మీనాయనగారి యాశీర్వచన

మనుఁడు. నేను వచ్చిన పని మఱి యేమియు లేదు. రామదాసుగారు కాశీనుండి తంతి యిచ్చినారు. వారు నిన్న సన్న్యసించినారఁట. పేరు బ్రహ్మానందభారతి. ఇదిగో తంతి. (ఇచ్చును)

వేంకట—(ఆశ్చర్యపడి ఆ దుఃఖించి) జరిగినదానికి చాల విచారము; గాని యిప్పుడు ఈసంగతి బయలుపఱుపవద్దని ప్రార్థన.

వెంకయ్య—వ్యవహార మంతయు తలక్రిందుగా నున్నది. ఇందు నావలన మీరు కావలసినంత సాయము పొందవచ్చును. కేశవరావుసంగతి మీ నాయనగారికి తెలిసియుండునా?

వేంకట—చెప్పవలెను. వారు నేఁడు రావచ్చును.

వెంకయ్య—సరే. వారితో మాట్లాడుటకు ఒక స్నేహితుఁడు వచ్చియున్నాఁడు. మాట్లాడి యిప్పుడే వచ్చెదను.

వేంకట—ఇప్పుడే దర్శన మీయవలెను.

వెంకయ్య—చిత్తము. (వెడలిపోవును)

వేంకట—(స్వగతము) వ్యవహార మింత అసందర్భముగా నుండఁగా రామదాసుమామగారు ఇప్పుడే యేల సన్న్యసించినారో తెలియదు. సహజముగ సంసారమునెడల విముఖులై యున్నా ఆయన మనస్సునకు కేశవరావు ప్రవర్తనవలన నొప్పి కలిగి యుండవచ్చును. అయినను ఆయన సమయమునకు వారికి తంతి యిచ్చుట కొంత మంచిదే.

(అప్పుడు వేంకటరాయని తండ్రి గోపాలశాస్త్రి, తల్లి పద్మాక్షి బండి దిగి లోనికి వత్తురు)

గోపాలశాస్త్రి—(కుమారునిఁజూచి) ఇదిగో చిట్టిబాబు వచ్చినాఁడు. (సమీపించి) నీవు ఎప్పుడు వచ్చితివోయీ?

పద్మాక్షి—(కుమారుని కౌఁగిలించుకొని) నాయనా, నెమ్మదిగానున్నావటోయీ? కోడలు సుఖముగా నున్నదా?

వేంకట—చిత్తము. నేను రెయిలులో వచ్చినాను. ఇక్కడి సంగతి

యేమీ బాగుగా లేదు. కేశవరావు వానిని ఉంచికొనినాఁడు.

పద్మాక్షి—అయ్యో. (అని కూలబడును)

గోపాల—ఏమీ? (వెళ్లిపోవును)

పద్మాక్షి—నాయనా, లక్ష్మి బ్రతికియున్నదా? నన్నామెయొద్దకు తీసికొనిపో. (కష్టముమీఁద లేచి నిలుచును)

గోపాల—ఘోరకలి.

వేంకట—రామదాసుమామగారు కలకత్తానుండి "నేను కాశికి వెళ్లుచున్నాను. ఇఁక రాను. మాయిల్లు వట్టిఁగకీసిపోవుటకు సిద్ధముగా నున్నది. పోయి కాపాడుము. దేవునిపైని భద్రము" అని తంతి యిచ్చినారు.

గోపాల—ఆయన నాకుగూడ ఇట్లే తంతి యిచ్చినారు.

వేంకట—నేను ఇచ్చిన తంతి మీకు చేరలేదా?

గోపాల—లేదు.

వేంకట—మామగారు కాశిలో నిన్న సన్న్యసించినారఁట. ఏలూరు పాటి వెంకయ్యగారు ఇప్పుడే ఆతంతి యిచ్చినారు.

గోపాల—తంతి ఆయనకు వచ్చెనా?

పద్మాక్షి—ఈలాటి సమయములోనా ఆయనకి సన్న్యాసము.

వేంకట—అవును.

గోపాల—అట్లయిన ఆయనవెంటను పోయిరా. ఈసంగతి యింకా వెల్లడి కాఁగూడదు.

వేంకట—నేను ఆకట్టుదిట్టమంతా చేసితిని.

గోపాల—అట్లయిన మనము మేడమీఁదికి—లక్ష్మి యెక్కడ నున్నది?

వేంకట—మేడమీఁదనే. దయచేయండి.

గోపాల—మీయమ్మను పట్టుకో.

(అందఱును మేడమీఁదికిఁబోవుదురు. అప్పుడు ఏలూరుపాటి వెంకయ్య వచ్చును)

వెంకయ్య—వేంకటరాయఁడుగారూ,

(అని పైకి చూచి పిలుచును)

నేపథ్యమున

వచ్చుచున్నాను.

వేంకట—(ప్రవేశించి) వారాయనగారు వచ్చినారు.

వెంకయ్య—అమ్మగారో?

వేంకట—వారును వచ్చినారు.

వెంకయ్య—అవును. తెలిసిన పిదప ఒక్క క్షణమైన నుండలేరు.

వేంకట—(పైకి చూచి) పార్వతీ, (అని పిలుచును)

నేపథ్యమున

ఏమి బాబూ?

వేంకట—ఇక్కడ వారాయనగారి పని యున్నది.

వెంకయ్య—తొందరలేదు. వారే వచ్చెదరు.

గోపాలశాస్త్రి—(ప్రవేశించి) ఇదిగో వెంకయ్యగారా?

వెంకయ్య—చిత్తము. వ్యవహార మంతయు తల్లక్రిందుగా నున్నది. సమయానికి మీరు వచ్చుట చాల మంచిదైనది.

గోపాల—అంతా మీచేతిలో నున్నది. రామదాసుభావగారు సన్న్యసించినవార్త ఇంకను వెల్లడి కానీయవద్దని ప్రార్థన.

వెంకయ్య—ప్రార్థన అనవద్దు. ఆజ్ఞాపన అనండి. మీ సెలవునకు బద్ధుఁడను. వారముదినములక్రిందట మా రామదాసు అన్నగారు నాపరముగా నొక బ్రాహ్మణునకు వేయిరూపాయలు బదులు ఇచ్చినారు. ఇదిగో ప్రోనోటు. జాగ్రత్త సేయుఁడు.

గోపాల—(వెంకయ్యను కౌగిలించుకొని) మీతండ్రిగారికిని నాకును గల స్నేహమును నిలిపినారు. మీ సౌజన్యమునకు ఆనందము. మీ సాహాయ్యము మాకు పూర్తిగా కావలయును.

వెంకయ్య—చిత్తము. భోజనము చేసివచ్చెదను. పిమ్మట సావకాశముగ మాట్లాడుకోనవచ్చును.

గోపాల—అవును.

వేంకట—మఱల శీఘ్రముగా దర్శన మీయవలెను.

వెంకయ్య—చిత్తము.

గోపాల—అబ్బాయీ, అది గాదు. వెంకయ్యగారూ, ఈపూట మాకు మీసహపంక్తి దయచేయవలెను. మీరు వెళ్లవద్దు. (అని చేయిపట్టుకొనును)

వేంకట—అవును. అది బాగుగా నున్నది.

వెంకయ్య—చిత్తము. మీసెలవు. స్నానము చేసి వచ్చెదను.

గోపాల—ఆనందము (చేయివిడుచును)

తెరదించవలెను.

చతుర్థాంకము—తృతీయరంగము

(నారాయణశాస్త్రి, రంగయ్యసెట్టి ప్రవేశింతురు)

నారాయణ—ఎందుకు చెప్పెదరు లెండి. ఇంకా కొన్నిదినాలదాఁకా వైవ్యవహారాలకి పాపరేమ అంగీకరింపదు.

రంగయ్యసెట్టి—ఆమాటకి నేను అంగీకరించను. పాప ఆటీలేటిన సాని. దానికి డబ్బే ప్రధానము. అందులోనూ నావిషయంలో అడ్డు చెప్పదు.

నారాయణ—మీరట్లు అనుకోవద్దు. కలిసిపదునైదు దినములుకాలేదు. ఇంతవఱకు కేశవరావుగారివల్ల మూఁడువేలు ముట్టినవి. ఇంకా బోలెఁ డంత ముట్టనున్నది. కనకాంగి అల్లరిచిల్లరిపనులు ఎంతమాత్రము చేసినట్లుతెలిసినా ఆయన మఱి ఆవైపు కన్నెత్తి చూడఁడు.

రంగయ్య—నన్నేమీ చేయలేదుగదా?

నారాయణ—ఏమో. అది నేనెట్లు చెప్పఁగలను?

రంగయ్య—ఇఁక ఆమాటలు కట్టిపెట్టండి. నోరెత్తితే నోట్లుకోర్టులో దాఖలుచేస్తాను. కామరాజుగారిమీఁద దావాచేసినప్పటినుంచీ సబుజడ్జీగారు మన చేతులలో వున్నారు. నిమిషంలో కేశవరావుమీఁద జప్తుకు వారంటు.

నారాయణ—సరే నాయనా. మీబలాబలాలు మీరు చూచుకోండి. మధ్య నాకెందుకూ ఈగొడవలు?

రంగయ్య—అవును. ఈగొడవలతో మీకు పని లేదు. మీగొడవలు వేఱు. చూడండి. (అని శాస్త్రిచేయి పుచ్చుకొని ఒక నోటు ఉంచి) ఇఁక మాటలాడకండి. గప్ చిప్. క్షణంలో వ్యవహారం ఫయిసలు కావాలి. మా అయ్యకు తెలవఁగూడదు.

నారాయణ—(స్వగతము) ఏబదిరూపాయల నోటు. ఇంతటితో తృప్తి పడుదునా! చాలదు. (ప్రకాశము) అయ్యా, నాకు అక్కఱ లేదు. నేను ప్రయత్నించెదను. అందుకు మీరు నాకు ఏమీ ఈయనక్కఱలేదు. మీనోటు మీరు పుచ్చుకోండి. ఈయఁబోవును)

రంగయ్య—అందుకోసంగాదు. నోటుమీవద్ద వుండనీయండి. (శాస్త్రిలు చేయి దూరముగ నుంచును)

నారాయణ—వద్దువద్దు. నామాట వినండి. (మఱల ఈయఁబోవును)

రంగయ్య—శాస్త్రిలుగారూ, నా సాహసము మీకు తెలిసింది గాదు. ఇదిగో పుచ్చుకోండి. (మఱియొక నోటు బలవంతముగా చేతిలో నుంచును)

నారాయణ—వద్దువద్దు. (అనుచునే పుచ్చుకొని స్వగతము) ఇంకొక నూఱు రూపాయలు. మొత్తము నూటయేఁబది. సంవత్సరగ్రాసము. ఎన్నిదినములు కష్టపడిన వచ్చును? (ప్రకాశము) సరే. నేను డబ్బే ప్రధానముఅయిన వాఁడనని మీరు తలఁచినట్లు ఉన్నది. అయినా బీదవాఁడను గనుక పుచ్చుకోవలసినది.

రంగయ్య—శాస్త్రులుగారూ, నాకు పనే ప్రధానంగాని డబ్బు గాదు. నాసంగతి యింకా మీకు బాగా తెలవదు. కొన్నాళ్లు పోనీయండి మీచేతనే "అప్పే, కేశవరావు" అనిపిస్తాను.

నారాయణ—అయితే వినండి మరి. కోటీర్రాత్రి వాళ్లు మేళానికి వెళ్లుచున్నారు. వారముదినములవఱకు రారు. వచ్చిన పిదపవివాహవ్యవహారము—

రంగయ్య—చూడండి. వెళ్లినచోట అయితే మనకి మరీ మంచిది. అయ్యకి అనుమానమే కలగదు.

నారాయణ—అయితే మూడో మేలు. ఇక క్షణము.

రంగయ్య—సరే. దయచేయండి. మీకు బట్టలు గిట్టలు ఏమయినా కావలిస్తే కొట్టుమీఁదికి వెళ్లండి. గుమాస్తాతో చెబుతాను రహస్యంగా. చూడండి. అక్కడి బేరం తగ్గాలిసుమండీ.

నారాయణ—ఆమాట నాకు చెప్పవలెనా? నాతో వ్యవహారము చెట్టు చెట్టులాగున ఉండవలసినదే. పైవాళ్లు రాలును గాయలలో తృప్తిపడవలసినదే.

రంగయ్య—ఆఁ. అట్లుండాలి వ్యవహారం. మీకు తెలవ దేముంది? అప్పే. సానోళ్లకి గురువులోను.

నారాయణ—అయినా కోమట్లవద్దవాళ్లి మతిపిలవు. (అని ముందునకు వచ్చి స్వగతము) ఎవఁడు ఎట్లు పోయిన నాకేమి? ఒక్క కేశవరావు నేనమ్ముకొని యుంటే లాభము లేదు. కనకాంగి నామాటకు అడుగుదాఁటుట లేదు గదా? ఈరీతిగా నలుగురు ధనమదాంధులను దాని పాదములవద్ద కూలవేసితి నంటే దానికి, నాకుగూడా రాజయోగమే. ఇక పైవాళ్ల సంగతి నాకెందుకు? ఈసమయములోనే మేలుకొంటే నాలుగురాళ్లుకొరకును. కామరాజు ఒకఁడు వెంటఁ బడుచున్నాఁడు. ఆయనచేయి ఇంత పెద్దది గాదు. బుణాలలో పడి ఉన్నాఁడు. పైగా ఇంటివద్ద భార్య పెత్తనము. అయినా వదలఁగూడదు. కనకాంగి మేళములో కాకినాడలో ఉన్న వారముషిమములు దానికి కాసులతో అభిషేకము అయితే నాకు రూపాయలతో. నాప్రజ్ఞ యెక్కడ

ఉన్నదంటే? పాప ఎంత ధనవంతుని—ఎంత పదులుచేయువానిని తెచ్చినా కనకాంగి నాయాజ్ఞ లేనిదే మఱి మాట్లాడఁగూడదు. నలుగురువిషయములో ఇట్లు జరిగినా మఱి పాపగూడ నన్ను విడువదు. నాకేమీ అభ్యంతరము చెప్పదు. కనకాంగికి మాత్రము బంగారము కురిపించవలెను. నాకేమి నష్టము? అది నాకుగూడ లాభకరమే. కాకినాడనుంచి మేము వచ్చునంతవఱకు కేశవ రావు మాయింటఁబడి తినుచుండుఁగాక. ఈతఁడు పిల్లవలె వెంటఁబడిరాకుండ మంచి అడ్డే తగిలినది.

తెరదించవలెను

చతుర్థాంకము—చతుర్థరంగము

నారాయణశాస్త్రియిల్లు

(ఒక గదిలో నులకమంచముమీద కూర్చుండి కేశవరావు పుస్తకముచూచుకొనుచు నుండును)

కేశవ—(చూచుచున్న పుస్తకము నొకచేతఁబట్టుకొని) ఎంత మంచి కల్పన యెత్తినాఁడు కాళిదాసు "యువతిజనేషు శనైశ్శనై రనంగః" అంటూ ముగ్గురుకవులకు తోఁచని ముఖ్యమైన భావము ఇది. ఇది లేకుంటే తక్కిన శ్లోకము కేవలము శబ్దముల సమూహామే. దీనితో ఎందుకలైె చిగిర్చినట్లయినది. అయితే యీకల్పన యెత్తిన కాళిదాసు గొప్పవాఁడా? కాళిదాసు కవనమునందలి ప్రత్యేకతను గ్రహింపఁగలిగిన భోజుఁడు గొప్పవాఁడా? ఇదీ విషయము. కల్పన, గ్రహణము ఇక్కడతూఁచవలసిన వస్తువులు. కల్పన అంటే చిన్నదో, పెద్దదో, నీరసమైనదో, సారసమైనదో యేదో యొకభావము ప్రతివానికి—(అర్థోక్తిలో నల్లికుట్టఁగా దిగ్గున ఉలికిపడిలేచి) ఎంత గట్టిగాకఱచి నదీ నల్లిపోతు? నలుసంత నల్లి. అణువుకంటెచిన్ననోరు; గాని కాటు మాత్రము

ముకుందగిరి బల్లెపుపోటును మించినది. నల్లగుండెకు వాడిబాణము నాటినట్లయినది. దీనిబాధ యింత దగుటచేతనే కాఁబోలు నల్లులను నాశనము చేయు మందుల ప్రకటనలు ప్రతివార్తాపత్రికయందును కుప్పతిప్పలుగా నుండును— ఈమంచముమీఁద రాత్రి పరుండుట యెట్లు? తాటాకుల చాపమీఁద పరుండవలసినదేనా? (యోచించి) జమీందారుల మందిరములను మించు దివ్యభవనము ఉండఁగా నాకీగతి యేమి? సన్నబియ్యపుటన్నము, వేపుడు కూరలు, అప్పుడు కాచిననేయి, మీగడతోడి పెరుగు వెండిపళ్లెము నుండఁగా నాకీపాట్లేమి? కుషనుసీటుకుర్చీలు, హంసతూలికాతల్పము నుండఁగా నాకీయవస్థ యేమి? నాకు ఈయజ్ఞాతవాస మేల? నాయింటిముందియే నేను కనకాంగి యింటికి బోయిన—అథవా, దానిని నామేడకే తెచ్చుకొనిన నాకడ్డు చెప్పఁగలవాఁడెవఁడు? లోకులు వ్రేలుపెట్టి చూపిన మగవాఁడను నాకు బాధ యేమి? ఛీ, సాంకయూరున—దివాలాకోరువలె—అప్పులవాళ్లకు జడిసి దాఁగినవానివలె యీపరాయియింట—ఒక బీదవానితాటియాకుల కొంపలో—రహస్యముగా నేనిట్లేల పడియుండవలెను? నేను నాయింటికే పోయి సుఖముగా నుందును. (అని చట్టున కొంచెము ముందునకు నడిచి నిలిచిపోయి) ఏమితోఁచినది; ఇంటికిఁ బోయి ఏమొగము పెట్టుకొని లక్ష్మిని చూడఁగలను? పార్వతీపరమేశ్వరులవంటి అత్తమామలయెదుట ఎట్లు నిర్భయముగా సంచరింపఁగలను? యౌగంధరుని మించిన నయశాలి వేంకటరాయఁడుబావయెదుట చైతన్యముతో నెట్లు నిలువఁగలను? నేనెంత తెలివితక్కువ పని చేసితిని? నారాయణశాస్త్రి చెప్పుట, నేను చేయుటయునా? ఏమి మందికార్యమని సాహసించి యీ పని చేసితిని? సానులకు కన్నెఱికముచేసినవారు అనేకు లున్నారు. సానుల నుంచుకొనినవారనేకు లున్నారు. కన్నెఱికపు దినములలో లేని భీతి నాకు ఇపుడేల? ఛీ, ఇంత మూర్ఖుఁడనైపోయితినేమి? పిల్లజమీందారుఁడను, సకల వ్యవహారముల నెఱిఁగినవాఁడను, సంస్థానములను పాలింప శక్తి గలవాఁడను— ఒక వేశ్యాగురువు—తార్పుడు కాఁడు చెప్పినట్లు నడువనా? ఎంత పొరపాటు?

ఎంత తప్పు? ఎంత తెలివిమాలిన పని? (క్రిందికిఁజూచి) గోతిలో పడిపోయితిని. అంధకారబంధుర మగు పాడునూతిలో కూలఁబడితిని. ఇఁక నింటికి పోయినను ఈమచ్చ పోదు. ఈవార్త మాయదు. ఈమరక మాసదు. "కేశవరావు సాని నుంచుకొని భార్యను అత్తమామలను చూచుటకు మొగము చెల్లక కొన్ని దినములు ఒక దరిద్రుని యింట దాఁగివాఁడు" ఈవాదు ఇఁక నీజన్మములో పోదు. (శిరముగొట్టుకొని) అయ్యో, చెడితిని. (నుదుట చేతి నుంచుకొనిరోదించి) నా బ్రతుకు ఎన్ని విధముల పాడైనది? ఏలూరిసాటివారి యింటఁబుట్టి, కల్లూరివారి దౌహిత్రుఁడనై, వారి పిల్లను పెండ్లియాడుట యేమి? సానిదానికి కన్నెరికము చేయుట యేమి? ఎంత పాడుపని? ఎంత నిర్భాగ్యపుకార్యము? ఆ సేవలకు వేళకొలఁది అప్పుపెట్టఁగలవాఁడను ఒకనివద్ద అప్పు పుచ్చుకొని పొందుట యెఱుఁగనివాఁడను మాయపన్ని, పాదసేవకు తొందరపడుచున్న కులకాంతను ఎడమకాల తన్ని ఈపాడుఁపని నిమిత్తము చెన్నపట్టణముపోవుటా? అయ్యో, భ్రష్టుఁడ నైతిని. దేవగురుపుష్పంటి నాయనగారి వార్త తెలియదయ్యెను. జానకిని బోలు లక్ష్మి యింట నిద్రాహారములు మాని కుందుచుండెను. నేను వారకాంత యింట వాసమా? దానిని విడిచి యుండలేకపోవుటా? కాకినాడనుండి అది వచ్చునంతవఱకు ధిక్పాత మెట్లని తీఱని బెంగయా? దానితోఁగూడ కాకినాడ వెళ్లుటకువీలులేక ఇక్కడ ఇట్లు క్రుళ్లుటా? ఛీఛీ, ఏమి పని యిది? ఇంతకంటె మరణము మేలేమో. (కండ్లు మూసికొని రోదించి) కనకాంగి—నేను కన్నెరికము చేసిన సానిపిల్ల త్రోసివేయవలసినదేనా? నేనన్న నెంత భక్తి? ఎంత ప్రేమ?—గాని అదినాయొక్కనితోడనే యుండిపోవునా? పాప అట్లుండనిచ్చునా? కనకాంగికి ఈపీడ నిలుచునా? కాకినాడలో రసభంగము కాకుండ ఇంటికి చేరునా? అయితే నారాయణశాస్త్రి మేళముతోఁగూడ వెళ్లవలసినపని యేమి? మొన్న రంగయ్యసెట్టికబురు చేయఁగా పోయివచ్చి బదులుఁగ గతి మాట్లాడుట కని చెప్పెను. అది నిజమే యగునా? రంగయ్య కనకాంగిమీఁద కన్ను వేసియుండునా? (ధ్యానము దెస

జూచి) సుబ్బయ్యా. (అని పిలుచును)

సుబ్బయ్య—(ప్రవేశించి) ఎందులకు?

కేశవ—చూడు. రంగయ్యశెట్టిదగ్గరకు బోయి నా పేర ఖర్చు వ్రాసి కొని యేబదిరూపాయ లిమ్మని తీసికొనిరా.

సుబ్బయ్య—సరే. (వెడలిపోవును)

కేశవ—(స్వగతము) రంగయ్య సంగతి దీనితో కొంత తెలియవచ్చును. అతని బుద్ధి మంచిది గాదు. కొంతకాలము నుండి తాగుడు నేర్చుకొని యిప్పుడు సుఖజాడ్యములతో బాధపడుచున్నాడు. సుబ్బిశెట్టిమాట కొడుకువద్ద గడ్డిపోచయు అగుట లేదు. అతని సంపాదన ఇతని ఖర్చునకు చాలుట లేదు. (యోచించి) ఈవిషయమున నేను రంగయ్య నాక్షేపించుటా? నెల మీద పదిదినములలో నాలుగువేలు బూడిద చేసినవాడను ఒకని ఖర్చును గురించి నేను విమర్శించుట యేమి? నాయనగారి నిర్వాహకత్వము నంట గలుపుచున్న నేను సుబ్బిశెట్టికొడుకు నాక్షేపించుట యెందులకు?

సుబ్బయ్య—(ప్రవేశించి) రంగయ్య గ్రామములో లేడు. కాకినాడ వెళ్లినాడట. వారముదినములవరకు రాడన్నారు. (వెడలిపోవును)

కేశవ—సరే. (స్వగతము) తేలినదిసంగతి. (ఉద్వేగముతో) కనకాంగి చెడిపోయినది. ఈకుట్ర శాస్త్రి పన్నినాడు. లేకుంటే శాస్త్రి కిప్పుడు కాకినాడలో నేమి పని? అన్నా, ఎంత పని చేసినాడు శాస్త్రి? ఇంతకంటె కృతఘ్నత యుండునా? ఇంతకంటె ద్రోహము ఉండునా? శాస్త్రి నుప్పు పాతర వేసినను పాపము లేదు. సరే. ఇంటికి రానిమ్ము—శాస్త్రి గద్దితంటే, పాప పూరి మేస్తే, కనకాంగిదైన అన్నముతినదా? ఏమో? చెప్పలేము. ఎటు నిశ్చయించుటకును వీలు లేదు. చెడుటకు మాత్రము అవకాశములు చాల గలవు. ఇంతకూ నిజము తేలుట యెట్లు?—(ప్రకాశముగా) సుబ్బయ్యా,

సుబ్బయ్య—(ప్రవేశించి)ఎందుకు?

కేశవ—(యోచించి) సరే. ఇప్పుడు కాదు పో.

సుబ్బయ్య—(స్వగతము) ఇతనికి మతి పోవుచున్నట్లున్నది. (వెడలి పోవును)

కేశవ—(స్వగతము) నాకీ కంగారు ఎందులకు? అవి యెట్లు పోయిన నేమి? ఇంకను కనకాంగితో సుఖింతునా? (యోచించి) ఎట్లయినను నారాయణశాస్త్రి వచ్చువఱకును ఈయేకాంతవాసము తప్పదు. ఎప్పుడో చేసిన పాపము ఇప్పుడు అనుభవించుచున్నాను. నాయనగారివార్త కొంచెము తెలిసిన ధైర్యముతో నుందును. లక్ష్మి కుశలవార్తరవంత తెలిసిన ఈయలజడి లేకపోవును; గాని ఏమి చేయవచ్చును? తొందరవద్దు.

తెరదించవలెను.

పంచమాంకము—ప్రథమరంగము

కేశవరాయని గృహము

(తివాసీలమీఁద కూర్చుండి గోపాలశాస్త్రి వేంకటరాయఁడు ప్రవేశింతురు)

వేంకట—రొక్కము ఎనిమిదివేల మూఁడువందల డెబ్బది రూపాయల మూఁడు అణా లున్నది.

గోపాల—పత్రములు?

వేంకట—దస్తావేజులు ఇరువదివేల కున్నవి. అందు అనేకములు తన భూమీఁద పుట్టినవి. ప్రోనోట్లు పదివేల కున్నవి. ఈయంకెలు అసలు, వడ్డీ రూపాయకు తక్కువ లేదు.

గోపాల—తీరుమానము లెట్లున్నవి?

వేంకట—దస్తావేజుల తాలూకు వాయిదాలు ఒకటిరెండు మాసములు హెచ్చుతక్కువగా సరిగా వసూలుచేయఁబడుచున్నవి. ప్రోనోట్లు రెండు సంవత్సరములు మించినచో తిరిగి వ్రాయించుకొనఁబడుచున్నవి. వసూళ్లుగూడ

సరిగానే యున్నవి.

గోపాల—ఇంతలో కొందోవముపట్టునవి లేవుగదా? సరిగా చూచితివా?

వేంకట—లేవు. చూచితిని. పదివేల రూపాయలు తాకట్లుమీఁదనున్నవి. అన్నియు బంగారువస్తువులు. వానిపరిశీలనముగూడసరిగనే యున్నది.

గోపాల—సంచిరిలువ చిత్తానికిలువ సరిపోయినవా?

వేంకట—లేదు. రెండు వందల పదిరూపాయలు సంచిలో లోటు. అవి మామగారు కాశికి పోవునపుడు తీసికొన్నారేమో. పార్వతి చెప్పిన మాటలు చూడఁగా ఆయన చేత చెంబు పుచ్చుకొనుటకుఁగూడ వీలులేనంత తొందరగా ఇల్లు విడిచినట్లు తోఁచుచున్నది. ఆకారణముచేత ఆఖాతకు ఏదో చిత్తాలో వ్రాయఁబడలేదు.

గోపాల—ఈసంవత్సరము పాడకు ఎట్లున్నది?

వేంకట—పదునొకండువందల ముప్పది రూపాయలు ఖర్చు ఉన్నది. నెలకు నూఱు రూపాయల చొప్పున తేలుచున్నది.

గోపాల—బాగానే యున్నది. మనకు నూటయేఁబది యగుచున్నవి.

వేంకట—చెల్లాయి యిన్నుపపెట్టె చూచితిరా?

గోపాల—అన్నియు నున్నవి. చంద్రహారముమాత్రము లేదు.

వేంకట—చంద్రహారమే?

గోపాల—అవును. అమ్మాయి తెలియదనుచున్నది.

వేంకట—వేయిరూపాయల హైచిల్లక. అది పోనిపోలై యుండును. ఇది శోధింపఁదగిన విషయమే.

(అప్పుడు ఏలూరుపాటి వెంకయ్య ప్రవేశించును)

వేంకట—దయచేయండి. (తాను జరిగి తివాసీ చూపును)

గోపాల—ఇక్కడిక్కడ. (తనవద్ద చూపును)

వెంకయ్య—(గోపాలశాస్త్రివద్ద కూర్చుండును)

గోపాల—ఎట్లున్నది?

వెంకయ్య—జోరుగా నే యున్నది.

గోపాల—ఏమాగ్రము?

వెంకయ్య—ప్రోనోటు మూడువేల కున్నది. నాలుగువందల లోక బావకు, రెండు వందలలోక బాపకు చిరాలో ఖర్చున్నది.

గోపాల—ఏమంటాడు శెట్టి?

వెంకయ్య—"మోసపోయినాను. క్షమించండి." అని చేతులు పట్టుకొన్నాడు.

గోపాల—(కొడుకు దెసజూచి) మొత్తము అయిదు వేలకు మించినది.

వెంకట—అవును.

వెంకయ్య—ఎట్లు?

గోపాల—ఇంట చంద్రహారము కనిపించదు.

వెంకయ్య—శ్రీహరీ, అది లక్ష్మిని విడిచి ఎక్కడనుండిన అక్కడ సర్వనాశమే.

గోపాల—కావలెను.

వెంకయ్య—అగును. నేడు కాకుంటే రేపు. మాసములు దాటవు.

వెంకట—ఆర్థికవిషయ మిట్లున్నది. ఇంక నడుపవలసిన తంత్రము?

గోపాల—యోచింపుము.

వెంకయ్య—యుగంధరులు. మీకు మేము చెప్పుటా?

వెంకట—ఇది స్వవిషయము. పైగా మీరు స్థానికులు.

వెంకయ్య—ఏమయినను మీరు చెప్పినది గూడ మేము గ్రహింపలేము. మా తెలువు లంతటివి.

గోపాల—కేశవరావు సంగతి? కాకినాడ వెళ్లకున్న ఏమయినట్లు?

వెంకట—ఈయూరనే యున్నాడు. వెంకయ్యమామగారూ, మీరు శ్రమపడవలెను.

వెంకయ్య—నిద్రాహారములుకూడ విడిచి పనిచేసెదను.

వేంకట—ముందు పూటకూటియిండ్లన్నీ చూడవలెను. పానియింటనే కూడ ఉండవచ్చును. నామనస్సు నారాయణశాస్త్రి యింటిదెసకు పరుగెత్తు చున్నది.

గోపాల—అది కేశవరావువంటివానికి నివాసయోగ్యమా? నిలుచుటకు కూడ అర్హత లేని దని విన్నాను.

వేంకట—దివ్యభోగము విడిచి ఉన్న యీయన పూటకూటియింట తిన్నవాడు ఇంద్రభవనము విడిచి గుడిసెలో నుండుటలో సందేహము లేదు.

వెంకయ్య—కాని యొక టున్నది. శాస్త్రిభార్య పసుమపిల్ల. కొంచె మందగత్తె. శాస్త్రి సంశయాత్ముడు.

వేంకట—కేశవరావువిషయమున అభ్యంతరము లుండవు. పైగా చెప్పుదెబ్బలు తినిన సుబ్బయ్య కాపుండును.

వెంకయ్య—బాగున్నది ఆలోచన. కానవచ్చును. మీ సెలవయినది. ఇంక నీయూరున ఇండ్లే గాదు. భూమికూడ తిరుగవేసెదను.

గోపాల—మీశ్రమ చెప్పనలవి గాకుండ నున్నది. మీఋణము తీర్చు కొనుటకు మార్గములు లేవు.

వెంకయ్య—(చేతులు జోడించి) మహానుభావా, అట్లనవద్దు. ఇది వేదమూర్తికి సేవ. పతివ్రతాశిరోమణికి పాదసేవ. తపస్సు చేసినను లభింపనివి యివి. రామదాసుఅన్నగారు నాకు చేసిన సాహాయ్యముముందు ఈసేవ అణువును బోలదు.

గోపాల—(వెంకయ్య మోదుపుకేలు పట్టుకొని) మీసౌజన్యము దేవలోకమునకూడ లోభమును పుట్టించును.

వెంకయ్య—వారముదినములలో కేశవరావును ఇంటికి తీసికొనివచ్చు భారము నాది.

గోపాల—ఇప్పటి స్థితిలోనా?

వెంకయ్య—కాదు. సంపూర్ణ మయిన పశ్చాత్తాపముతో. గాని యొక ప్రార్థన.

గోపాల—ఏమి టది?

వెంకయ్య—కేశవరావు యింటికి వచ్చుటయేమో తథ్యము; గాని వానిని ఎవరును ఏమీనా—

గోపాల—ఎందుకు? ఏమీ అవసరము లేదు. అతని గుణము చాల మంచిదండీ. దుర్గ్రహదోషములవలననో యీమచ్చ తటస్థించినది. నయముననే అతని బుద్ధి త్రిప్పవచ్చును.

వెంకయ్య—అదే నాయభిప్రాయము.

వేంకట—అసలు అతఁడు మామాయనగారి యెదుటఁబడుటకే సంకోచించును. ఎదుటఁబడిన తరువాత ఇఁక సానియింటికి పొమ్మనినను పోఁడు.

వెంకయ్య—అవును.

గోపాల—నాకు స్నానమునకు సెలవీయుఁడి. మీరు శీఘ్రముగా రావలెను. అబ్బాయీ, ఆలోచనలోఁబడి బావగారికి ప్రొద్దుపోనీయకు.

వెంకయ్య—బాధలేదు బావగారూ, మీరుదయచేయండి.

వేంకట—ఆలోచనయే లేదు.

గోపాల—(నిష్క్రమించును)

వేంకట—మామగారూ,

వెంకయ్య—ఏమి సెలవు?

వేంకట—మీరట్లనవద్దు. గ్రామములో మీపలుకుబడి యెట్లున్నది.

వెంకయ్య—ఏమీ లోటు లేదు. కూలికి పని—

వేంకట—అయితే చాలు. మీరు అవులించిన ప్రేవులు లెక్కింతురు. పైగా నన్ను కొండ యెక్కింతురు.

వేంకట—గరుడుని యెదుటి గ్రద్దవు. ఏలూరులో మీయింట కొన్ని దినములుండి శుశ్రూష చేయ నభిలాష గలదు. ఎప్పుడో యొకప్పుడు యీ భారము మీమీఁద పడును.

వేంకట.—పూర్వాహ్ణము పావన మగును. "మహాత్ముల పాదధూళి శాశిరముసఁ దాల్తు" గాని దేలూరు వచ్చిన మావీధికి రారన్నమాట.

వెంకట—ఎప్పుడో జరిగిన పొరబాటు మాటిమాటికి ఉద్ఘాటించుట ధర్మము గాదు.

వేంకట—క్షమింపవలెను. వీరు స్నానము చేసి దయచేయుండి.

వెంకయ్య—నిమిషము. (వెడలిపోవును)

వేంకట—(స్వగతము) ఎంత పని జరిగినది? లక్ష్మి చంద్రహారమేమి? దానిని ధరించుటకు పరాయివాళ్లకు ఎన్నాళ్ల కుండెలుండవలయును? అయిదువేల ఋణము. ఇందులకై నేనా యినుపపెట్టె తాళము త్రవ్వుదును?

గీ. వస్తుతత్వమ్ము తెలియఁగ వసలు లంద
వంటయూమధ మేల? అర్థకము మేల?
అడవి యుసిరిక నూరించి కడలి యుప్పు
తెచ్చి కలిపించి రోగార్త తృష్ణ తీర్తు.

తెరదించవలెను.

పంచమాంకము—ద్వితీయరంగము

ఊరిబైట శివాలయప్రక్కఁ జెరువుగట్టు

(సుబ్బారాయఁడు కూర్చుండి యుండును. వేంకటరావు ప్రవేశించును)

వేంకట—ఓహో, సుబ్బారాయఁడుగారు ముందే వచ్చినారే.

సుబ్బా—దయచేయండి. ప్రతిదినము వీరు గుడివద్దకు వత్తురు; గాని గుడిలో మాత్రము అడుగు పెట్టరు కాఁబోలు.

వేంకట—ఔనండీ. అది నాకు వ్రతము. పామరులవలె మనముకూడ రాతిబొమ్మకు మ్రొక్కుట యేమిటండీ? ఈగుడిలో తప్ప ఈశ్వరుఁడు మరి యెచ్చటా లేఁడా?

సుబ్బా—ఆహా, ఎంతయుసిద్ధాన్తమండీమీది? మెచ్చుకొనవచ్చును.

వేంకట—కాకుంటే ఇట్టి మూర్ఖపు పని యెవఁడు చేయునండీ?

సుబ్బా—చూడండి పాశ్చాత్యులను?

వేంకట—ఏమి?

సుబ్బా—వారు చర్చికి ఎందుకు పోవుదురు?

వేంకట—దేవుని ప్రార్థించుటకు. వారికి దైవభక్తిమెండు.

సుబ్బా—అయితే చర్చికి పోయి ప్రార్థించవగాని దేవునకు వినిపించదా? దేవుని చెవులు చర్చిలోమాత్రమే యున్నవా?

వేంకట—ఏమన్నారు?

సుబ్బా—కోపించిన చెప్పఁజాలను. ఇంట నెట్టి శూన్యస్థల మున్నదో చర్చిలోఁగూడ నట్టి శూన్యస్థలమే యున్నది. ఎక్కడకు వెళ్ళినా శూన్యమే యగునప్పుడు ఇంటనున్న శూన్యతనే యంగీకరింపఁగూడదా?

వేంకట—ఇది యోచింపఁదగినదే; గాని మీరు ఎప్పుడూ అడ్డప్రశ్నలే వేయుచుందురు. ఏమయిననుసందును మీరు సంస్కారమును అంగీకరింపరని తోఁచుచున్నది.

సుబ్బా—మీయభిప్రాయమున పూర్వులు చేసిన నియమముల నన్నిటిని తల్లక్రిందుగా రద్దిచేయుటయే సంస్కారమని తోఁచుచున్నది.

వేంకట—మీప్రశ్నలకు బదులు చెప్పలేను; గాని యీప్రశ్నలే మఱి యొకరు వేసిన నేను శాంతమును నిలుపుకొనలేకపోయియుందును. మీరు నాకు కేవలము వ్యతిరేకముగ వాదించినను మీమాటలు వినిన నాకు ఆనందముగు చుండును.

సుబ్బా—అయితే నేను అదృష్టవంతుండనే.

వేంకట—మీరు మావలె సంఘసంస్కరణవాదు లైతిరా? దేశమంతా మీకు బ్రహ్మరథము పట్టుదురు.

సుబ్బా—అట్లు కాకపోవుటవలనఁగూడ నేను అదృష్టవంతుండనే.

దీనికేమి గాని మనవు భోగమువాళ్లవిషయము ఇంకా పూర్తికాలేదు. దయ చేయండి.

వేంకట—(కూర్చుండి) మీరు భోగమువాళ్లను విడువరు కాబోలు.

సుబ్బా—మీరు వాళ్లను బ్రతుకనీయరు కాబోలు.

వేంకట—మీమాటలు వింటే నాకు నవ్వు వచ్చును. కానిండు.

సుబ్బా—ఏలూరుపాటి రామదాసుగారి కుమారుడు కనకాంగి అనే సానిపిల్లను కన్నెరికము చేసినాడు.

వేంకట—అవునట. విన్నాను. ఎంత మంచి కుఱ్ఱవాఁడు చెడి పోయినాఁడండీ!

సుబ్బా—అందుకే నేను విచారించుచున్నాను.

వేంకట—మఱి భోగమువాళ్లు ఉండాలంటారు?

సుబ్బా—ఎందుకు ఉండఁగూడదు? ఎవఁడో ధనయౌవనమత్తుఁడు ఇట్లు అగు పని మనము విద్యలను చంపుకొందుమా?

వేంకట—ఇందాఁకటినుండియు మీవాదము చాల గట్టి పునాదిమీద నే యున్నది. ముఖవిధానము చేయుటకు మంచి యుక్తి పన్నినారు. విద్యను మాటుపెట్టి వారకాంతల వ్యభిచారమును సమర్థించుచున్నారు మీరు.

సుబ్బా—మీరు యోచించి మఱీ మాట్లాడవలెనండి. వ్యభిచారము మంచి దని సమర్థించుటకు నాకేమి పట్టినది!

వేంకట—క్షమింపవలెను. అది నా యభిప్రాయము.

సుబ్బా—మఱి విద్యలు నశింపఁగూడదనటకు? మన కళలు అన్ని నశించిపోయిన వని యిప్పుడు దేశీయులు ఆవేదనలు చెందుచున్నారు. నూలు వడకుట, అద్దకము, సంగీతము, చిత్తరువులు వ్రాయుట, చెక్కడాలు, ఇంక నిట్టి పలు కళలను పునరుద్ధరింపవలె నని అందఱును చెప్పుచున్నారు.

వేంకట—కళలను తప్పకుండ ఉద్ధరించి తీరవలెను. దేశాభిమానియైనవాఁడు మున్ముందు చేయవలసిన దిదియే.

సుబ్బా—మీమాటలు వినిన నాకు నవ్వు వచ్చును. పెండ్లికిఁబోవుచు పెండ్లి కూఁతురును మఱచి పోయినారఁట. కళలను ఉద్ధరింపవలెనంటారు మీరు. అయితే మీరు దేనిని ఉద్ధరింపవలెననుచున్నారో ఆకళలలో అభినయముకంటె గొప్పది యేదో చెప్పండి. మనసాహిత్యముయొక్క మార్గము వేఱు. ఇపుడు ఈసంస్కరణ పరాయణులకు ఆంగ్లేయమే గాని స్వకీయము తెలియకపోవుటచేత అభినయమును అర్థము చేసికొనలేకుండ నున్నారు. ఒకమాఱు వ్రతభంగమునకై నఅంగీకరించి వారకాంతలను ముట్టుపెట్టఁజూచుచున్న యీసంస్కరణపరాయణు లాదఱును పేరుపొందిన వేశ్యచే అభినయము చేయించి చిత్తగించిన బాగుండును. అప్పుడయిన వారికి తాము ఎట్టి మనోహరమయిన కళను నాశనము చేయుటకు దీక్ష పూనినదియు అట్లు చేయుట ఎంత అనాలోచిత కృత్యమైనదియు తెలిసివచ్చును.

వేంకట—మీరు చెప్పినది నిజమే కావచ్చును. అయితే అభినయమునకు వ్యభిచారసంపర్కము కలుగుచున్నది. అదీ మేము వలదనుటకు కారణము. భోగము మేళములు చూచుటవలన అనేకుల మనస్సులు చలించిపోవచ్చును. కేశవరావువంటి యువకులు పాడయిపోవుచున్నందుల కయిన మీరు వగవరు.

సుబ్బా—కావలసినంత వగచుచున్నాను. భోగమువాళ్లవంటి ప్రత్యేక జాతి లేని ఇతరదేశములలో యువకు లెందఱు చెడిపోవుట లేదు? ఏమి చేయవచ్చును? రామశాస్త్రులుగారు బెల్లపువర్తకములో నేలమట్టము అయినారు. ఇతరులు ఆవృత్తిని మానినారా? కొండమాచార్యులుగారి కోడలు దూడీకుల వానితో లేచిపోయినది. మొదటిభార్య ఇట్లయ్యెనని ఆయన కొడుకు రెండవ పెండ్లి మానుకొనియెనా? వీనిలో దేని మంచి దండుగో దానియందు మంచికంటె చెడ్డ అధికముగ నున్నది. దేనిలో చెడుగు లేదో మీరు చెప్పండి.

వేంకట—అవును.

సుబ్బా—మనదేశమున భోగమువాండ్రు ఉన్నారు.

వేంకట—కుప్పతిప్పలుగా.

సుబ్బా—ఇతరదేశములలో వ్యభిచరించు స్త్రీలకు పెద్దపెద్ద కంపెనీలు ఉన్నవి.

వేంకట—అవును. విన్నాను. మాబావ చెప్పినాఁడు. అదిమఱీఘోరము.

సుబ్బా—ఏమి? ఇతరదేశములలో మన భోగమువాళ్లవంటి ప్రత్యేక జాతిస్త్రీలు లేని లోటు తీఱినదా?

వేంకట—(యోచించి) అవునండీ. ప్రపంచమునందలి సకలజాతుల వారి యాచారములకు సమన్వయము చేయుద మన్న అంధకార బంధుర మగు పాడు నూతిలో కూలినట్లగుచున్నది. యోచించిచూడఁగా "భారతదేశమునకు ప్రత్యేకత యున్న" దని మీరు చెప్పినమాటలో యథార్థముకాన్పించుచున్నది.

సుబ్బా—సంతోషము.

వేంకట—ఇతరదేశములవారు తమ యాచారములే యెట్లు మంచి వని భావించుచున్నారో అట్లే మన యాచారములుగూడ మంచి వను భావనతో ఇతరుల యాచారములను పరిశీలించిన అనేకములు ఏవగలిగించునవి గలవు.

సుబ్బా—మనలను జూచి వారు మార్చుకొనుచున్నారా?

వేంకట—లేదు. పోషించుకొనుచున్నారు.

సుబ్బా—ఏల?

వేంకట—స్వధర్మ మని. దేశమున పారంపర్యముగ నున్న ఆచారమని. ధారావాహికముగ వచ్చు సాంప్రదాయ మని.

సుబ్బా—అవివేకము మనకు వలదా?

వేంకట—తెలియుచున్నది. మన సంస్కర్తల దృష్టి కేవలము పశ్చిమాభిముఖమై యున్నది. భోగమువాళ్లవిషయమునందే గాదు. సకలవిషయములయందును మనవారు బహిర్ముఖులుగ నేయున్నారు. ఇంకను అంతర్ముఖులు కాలేదు.

సుబ్బా—మీహృదయమున ఇదివఱకే ప్రజ్వలింపఁ దొడఁగియున్న దనుకొనిన జ్ఞానజ్యోతి ఇప్పుడే ప్రారంభ మైనది.

వేంకట—అవును. తెలియుచున్నది. తలంచికొనిన సిగ్గగుచున్నది. నేను గూడ సంస్కర్తనే. సంఘము ఇట్టిల నిర్మింపబడినదో తెలియదు. తెలిసికొనుటకు ప్రయత్నము లేదు. సంఘమును దిద్దుటకు మాత్రము మహోత్కంఠ్యమున్నది. ఎక్కడ దిద్దవలెనో, ఎట్లు దిద్దవలెనో, ఏల దిద్దవలెనో, ఎట్లు దిద్దిన ఎట్లు పరిణమించునో తెలియదు. దిద్దఁబడిన ఆచారములు ఎదురుతిరిగి మీఁద పడుచుండుటగూడ తెలియుట లేదు.

సుబ్బా—చిత్తము.

వేంకట—నాతప్పు తెలిసినది. నాయపరాధము బోధపడినది. ఈజ్ఞానోత్పత్తికి ఉదాహరణముగ ఇప్పుడే స్వామిని సేవించెదను. ముందు సంధ్యావందనము నేర్పండి.

సుబ్బా—దయచేయండి. మీకు స్వధర్మనిష్ఠ కలిగినందులకు ఆనందము. ఇక సంస్కర్త శిఖామణులు కొందఱు వారకాంతలకు దాసులైయుండుట మీకు ప్రత్యక్షముగ చూపవలసియున్నది.

వేంకట—అవును. అది నాకు గొప్పసందేహమే.

సుబ్బా—నాలుగుదినములలో తీర్చెదను. దయచేయండి. సంధ్యావందనము చేసికొందము.

తెరదించవలెను.

పంచమాంకము—తృతీయరంగము

—::O::—

కేశవరావు గృహము

(తివాసీలమీద కూర్చుండి గోపాలశాస్త్రి వేంకటరాయఁడుః ప్రవేశింతురు)

గోపాలశాస్త్రి—అట్లను; గాని వెంకయ్యగారు లేకున్న వ్యవహారములు ఇంత సులభముగా తేలకపోవును.

వేంకట—అవును. ఆయన రాత్రింబగళ్లు నిద్రాహారములుగూడ సరిగ చూచుకొనుట లేదు.

గోపాల—మంచివాఁడు.

వేంకట—కాకున్న పెదతండ్రి మనుమఁడు చెడిపోవుచున్న ఇంత వెంగ యేదాయాలి కుండును?

గోపాల—రామదాసుగారుగూడ వెంకయ్యగారి నట్లే చూచినారు. ఆయన వెంకయ్యగారిని, కేశవరావును ఒక్క భావముతో చూచినారు. వెంకయ్యగారు అవిశ్వాసమును చూపుచున్నారు.

(అప్పుడు ఏలూరుపాటి వెంకయ్య ప్రవేశించును)

గోపాల—దయచేయండి. మీ సౌజన్యమునే మననము గావించుకొను చున్నాము.

వెంక—మీరు పెద్దలు. నావిషయమునఇట్లుమాట్లాడుటధర్మముగాదు.

గోపాల—పెద్దవాఁడను; గావున ఆశీర్వదించుచున్నాను.

వెంకయ్య—చిత్తము. అదే నాకు కావలసినది. మఱి ప్రకృతము. కేశవరావు శాస్త్రియింట నున్నట్లు ఆమాకే తెలిసినది. ఇఁక క్షణములో తెచ్చెదను; గాని ముందు నేను శివాలయమునకు పోవలయును. బ్రహ్మానంద భారతీస్వాములవారు వచ్చి కబురు చేసినారు.

వేంకట—(తండ్రితో) జ్ఞాపక మున్నదా? బ్రహ్మానందభారతు లంటే రామదాసుమామగారు.

గోపాల—(శిరము ఊపి) అవునవును. బావగారు తొందరపడి రసాభాసము చేసినారు. పోయి తీసికొనిరండు.

వెంకయ్య—(చేతులు జోడించికొని) ఒక ప్రార్థన. వారు ఇక్కడ మకాము చేయుటకు వీలు లేదుగదా? మాయింట భిక్ష చేయుదురు. మీరు ఉభయులు అక్కడకు దయచేయవలెను.

గోపాల—చిత్తము. అందుల కేమి అభ్యంతరము? నాకు మేడమీఁద

కొంచెము పని యున్నది. సెలవు. (వెడలిపోవును)

వెంకయ్య—మామగారూ, వ్యవహారముచాలవఱకు తేలిన దన్నమాట. స్వాములవారిని తెచ్చిన ఉత్తరక్షణమున కేశవరావు తమ సన్నిధి నుండును. కేశవరావు ఉంచుకొనిన కనకాంగి మేళము ముగించుకొని కాకినాడనుండి రైలుదిగి వచ్చుచుండఁగా ఊరికి అర్ధమైలుదూరములో దొంగ లడ్డుకొని కొట్టి కట్టుగుడ్డలదగ్గరనుండీ దోచుకొన్నారు. సుబ్బిసెట్టికొడుకు రంగయ్య రహస్యముగా కనకాంగిని కాకినాడలో వలపఱచుకొన్నాఁడట.

వేంకట—ఇది మనకు శుభవార్త.

వెంకయ్య—ఏల?

వేంకట—ఈసంగతి తెలిసిన కేశవరావు మఱి దానిని చూడఁడు.

వెంకయ్య—వాని స్వభావ మట్టిదే. కనకాంగి రంగయ్య ఒక బండిలో నున్నారఁట. దెబ్బలకు జడిసి పాని నగ లన్నీ యిచ్చివేసినదఁట. రంగయ్య బీరములు పలుకఁగా చావుదెబ్బలు కొట్టి విడిచిపెట్టినారు దొంగలు.

వేంకట—శాస్త్రి ఏమయినాఁడు?

వెంకయ్య—వానికి చేయి విరిగినది.

వేంకట—ఇఁక కేశవరావు చెప్పుదెబ్బలు కొట్టును. తప్పదు. ముందు మనము జాగ్రత్తపడవలెను.

వెంకయ్య—ఎట్లు?

వేంకట—ఈయూరున సర్కిల్ ఇన్‌స్పెక్టరెవఁడు?

వెంకయ్య—సాహేబుగారు. పేరు రహిమాన్ ఖాన్.

వేంకట—ఇతఁడేనా? అయితే మనకు బాధ లేదు.

వెంకయ్య—ఏమి?

వేంకట—ఇతఁడు నన్ను నమ్మిన శిష్యుఁడు. ముందుగ మీరు ఆతనికడకు వెళ్లి నేను ఈయూరున ఉన్నానని యీపనిమీద వచ్చితి నని సంగతి యంతయును చెప్పి మఱిపొండు.

వెంకయ్య—అయితే మూఁడో మేలు. సెలవిదే వెళ్లుచున్నాను.

వేంకట—చిత్తము.

తెరదించవలెను.

పంచమాంకము—చతుర్థరంగము

నారాయణశాస్త్రియిల్లు

(పూర్వపుగదిలో కేశవరావు ప్రవేశించును)

కేశవ—(స్వగతము) కనకాంగిమేళమువచ్చి వెళ్లి నేఁటికి వారముపూర్తి యైనది. ఇంకను రాలేదు. శాస్త్రిగూడ రాలేదు. మేళముమీఁద మేళముతగిలి యుండునా? రంగయ్య—తప్పితే మరియొకఁడు నిలిపివేసెనా? ఏమయినను ఫల మొక్కటే. కనకాంగి చెడుట యేమో యథార్థము. అంటే ఇప్పటికెన్న దురదృష్టదేవత విడిచిన దన్నమాట. దాని కేమి? అది దాని కులవిద్య. శాస్త్రి కేమి పోగాలము వచ్చినది? (తలయూపి) సరే. నేఁడు—తప్పితే రేపు వాళ్లు వత్తురుగదా? అంతవఱకును నాకు ఈవిచార మేల? (అని పుస్తకముతీయును)

నేపథ్యమున

౧. దండాలు బాబయ్యగారూ, రాత్రి ప్రాణాలుపోయేదే బాబయ్యా. ఇంకా యేలికోరిపాదాలు కొలుచుకోటానికియోగంవుండడంచేత ఈఘనానికి ఇలా వున్నాను.

౨. ఏమిరా సంగతి?

కేశవ—(స్వగతము) మావెంకయ్యబాబుకంఠస్వరమువినవచ్చుచున్నది. ఇప్పటికి మావాళ్లు నాకొఱకు వెదకుచుండుట తెలిసినది. ఎదుటికి పోదునా?

నేపథ్యమున

౧. రాత్రి పదకొండుగంటల బండిలో కనకాంగి మేళం దిగిందండి. మూఁడుబళ్లు కుదిర్చేరు. సగందారిలోనికి వచ్చేటప్పటికి పదిమంది దొంగలు

కఱ్ఱలతోటీ, కత్తులతోటీ అడ్డుకొన్నారండి.

౨. ఏమి జరిగినది?

కేశవ—(స్వగతము) దోచుకొన్నారా యేమి? రాత్రియే వచ్చిన నాకేల తెలుపలేదు? శాస్త్రి యింటి కేల రాలేదు?

నేపథ్యమున

౧. అందర్నీ చితకకొట్టేరండి. బల్లోళ్లకి కూడా తగిలేయండి బాబయ్యా దెబ్బలు. నాకు ఈపుమీద రెట్టు లేచిందండి.

౨. నీబండిలో ఎవరున్నారురా?

౧. కనకాంగి రంగయ్యసెట్టిగారు ఉన్నారండి.

కేశవ—(ఉలికిపడి స్వగతము) ఏమి? రంగయ్యయేనా? తలంచినది యథార్థమైనది. కనకాంగి ఇఁక ఏమయిన నగుఁగాక.

నేపథ్యమున

౧. కనకాంగిని, రంగయ్యగారినిపద్దంటూంటే నారాయణశాస్త్రుల్లుగారు నాబండిలో ఎక్కించేరండి.

కేశవ—(స్వగతము) ఇది శాస్త్రి పనియే.

నేపథ్యమున

౧. కనకాంగి జడిసి నగలన్నీ యిచ్చేసిందండి. రంగయ్యగారు మాత్రము "ఎవఁడ్రా" అనేటప్పటికి పడిపోయేరండి కఱ్ఱదెబ్బలు. ఆయనకి తలమీద గాయమైందండి. కాలిరిగిందండి.

౨. ఇంక నెవరెవరికి తగిలినవిరా దెబ్బలు?

౧. పిడేలోటిబద్దలాసిపోయిందండి. మద్దెల చెక్కలై పోయిందండి. పాపముక్క చితికి పోయిందండి. ఇంకో సానిదవడవాంగిపోయిందండి. నారాయణశాస్త్రుల్లంగారి చెయ్యిరిగిందండి. దొంగలుదమ్మిడీకూడా లేకుండా—నల్ల పూసలకాణ్ణించీ దోచుకొన్నారండి బాబయ్యా.

కేశవ—(స్వగతము) శాస్త్రికి ఆశతు చాలదు. నేను పూర్తిచేసెదను.

నేపథ్యమున

అ. ఇంక నేమిరా?

ర. అర్ధరాత్రి కాడే బకె తెల్లిపోయిందండి. రెంటి నే పోలీసోరొచ్చేరండి.

అ. ఇప్పుడు నీవు ఎక్కడకు రా?

ర. నాబండిచక్రం ఇరిగిపోయిందండి బాబయ్యా. ఏగినాటితో చెప్పుకోని పదిరూపాయలు బదు లట్టుకుపోదా మని బయలుదేరేనండి. ఇక్కడ వున్నారేం బాబూ?

అ. మావస్తువు ఒకటి తప్పిపోయినదిరా. వెదకుటకు వచ్చినాను.

ర. ఎవఁడు తీసేఁడు బాబయ్యా? ఎక్కడనున్నా అడిగుండేలు పగల్దన్ని తీసికొస్తాను సెలవీయండి దొరగారూ,

కేశవ—(స్వగతము) హా, మావాళ్లయవస్థ ఇంక నున్నాటా? (ప్రకాశము) బాబయ్యా, మీవస్తువు ఇక్కడ నున్నది. (అని తలుపు తీయును)

(వెంకయ్య బండివాఁడు లోపల ప్రవేశింతురు)

వెంకయ్య—(కేశవుని కౌఁగిలించుకొని) ఎన్నాళ్లకు దొరకినదీ? కళ్లు చల్లఁబడినవి.

కేశవ—(విచారముతో) పాపాత్ముఁడను. పశ్చాత్తాపము గలిగినది. క్షమించవలెను.

వెంకయ్య—నాయనా! క్షమించుట కేమున్నది? విచారించకు.

కేశవ—బాబయ్యా, లక్ష్మి బ్రతికి యున్నదా?

వెంకయ్య—కొనయూపిరితో.

కేశవ—(నెత్తిమీద బాదుకొని) ఎంత దుర్మార్గుఁడను.

సీ. కనలేనొ సింగార మని ముందునకు వచ్చి
ముసిముసినవ్వుల మురియు బాల
వినలేవొ యని కోర్కి "వినరు? వినరూ" అంచు
మాటిమాటికి బతిమాలు గోల

పిలుతునో యని ముందె "సెల వేమి" యని భావ
మెఱింగి కోర్కెలు ఘటియించు లోల
కినిసెదనో యంచు వణఁకుచు బెంబేలు
పడి నాయెదురమ్మున వ్రాలు వేళ

గీ. తపసు చేసిన దొరకని తరుణి, కులము
పూత మొనరించు నిల్లాలు, ముద్దులాడి
సేవలో నండ త్రోసివచ్చితిని; మఱల
పాపకర్ముఁడ మొగ మెట్లు చూపువాఁడ?

వెంకయ్య—అబ్బాయీ, మఱియొక సర్వనాశము సంభవించినదోయీ!

కేశవ—(ఆత్రముతో) ఏమిటి బాబయ్యా?

వెంకయ్య—మీ నాయనగారు సన్న్యసించినారు.

కేశవ—హా, తండ్రీ, (అని క్రిందఁబడి)

సీ. జనకుని సర్వనాశము గోరు వీఁ డని
పించుటకై సన్న్యసించినావె?
పాపకర్ముఁడు ప్రేమ చూపరా దని నిశ్చ
యించి ఛీయని సన్న్యసించినావె?
పరలోకములకు నాపత్ని బంధమ్ము
త్రెంచికొంటకు సన్న్యసించినావె?
నాయధః పతనమ్మునకు సమగ్రతఁ గూర్ప
నెంచి చట్టున సన్న్యసించినావె?

గీ. అనుఁగుకోడలు, లక్ష్మి, చూలాలు, పౌత్రు
నెత్తుకొనుసంతసముకేని చిత్తవృత్తి
వశమునం దుంచుకొనక యీపగిది భ్రాంతి
పడితి వేటికి? తొందరపడితి వేల?

వెంకయ్య—కేశవా, ఇఁక నెందులకు? ఎంత వగచినను ప్రయోజనము లేదు. లెమ్ము.

కేశవ—(లేచిచూచుచుండి) బాబయ్యా, వారు ఉన్నారు; గానియింక "నాయనగారూ" అని పిలుచుటకు లేదు. యావజ్జీవము నాయనగారి కెంత దూరము చేసికొన్నాను? ఎంత నిర్భాగ్యుడ నైతిని?

వెంకయ్య—అబ్బాయీ, ఈలోప మింక తీఱునది గాదు. ఈసంగతి నీకు తెలియనిదా?

కేశవ—వారెక్కడ సన్న్యసించినారు?

వెంకయ్య—కాశిలో.

కేశవ—(లేచి నిలిచి) అవును. నేను మదరాసునుండి వచ్చునపుడు ఏబండిమీఁద దిగినానో ఆబండిమీఁదనే వారు బయలుదేఱినారు. గ్రహింపలేకపోయితిని.

వెంకయ్య—నేఁటి ఉదయమే వారు మాయింటికి వచ్చినారు. నేఁడు మాయింట భిక్ష యైనది.

కేశవ—ఇది మఱీ విచారకరము.—అవును. ఇంక నేమి లాభము? అనుభవింపక తప్పదు. బాబయ్యా, భోజనము లైనవా?

వెంకయ్య—ఎంత సేపు నాయనా? నీకు భోజన మైనదా?

కేశవ—దలిదిభోజన మయినది. ఇంక నిక్కడ నెందులకు? కొట్టసీతట్టిని వారి సన్నిధికే వచ్చెదను. నాకు ఆవేదన పుట్టి అయిదు దినము లయినది. ఒక పనినిమిత్తము ఇక్కడ నుండిపోయినాను. (చెవియొగ్గి ఆలకించి) శాస్త్రి వచ్చుచున్నాఁడు. మీరిరువురు నీగదిలో నుండుఁడు.

(వారు గదిలోనికిఁ బోవుదురు)

కేశవ—(స్వగతము) చెప్పులు వదులుగా నున్నవా లేవా? (చూచి) సమయను గ్రహించియే యున్నవి.

(అప్పుడు నారాయణశాస్త్రి ప్రవేశించును)

నారాయణ—(కేశవునిఁజూచి) క్షేమముగదా? ఈసంగతి యంతయు దెలిసినదా?

కేశవ—అంతయుఁ దెలిసినది. (జోడునుండి ఎడమకాలు మెల్లగ దీయును)

నారాయణ—అందులకు చావుదెబ్బలు తగిలినవి. ప్రాంతగుడ్డదగ్గరనుండీ పోయినవి. కనకాంగిమీఁద దెబ్బ పడకుండఁజూచుట బ్రహ్మాండ మయినది. నాచేయి విరిగినది. (అని కట్టు చూచుకొనుచుండును)

కేశవ—(జోడుచేఁ బుచ్చుకొని) చండాలుఁడా, నీకు చాలదు. (అని దవడమీఁద చెప్పుదెబ్బ కొట్టును)

నారాయణ—హరిహరీ,—(అని నోరు మూసికొని కూలఁబడి (చేతిలో పళ్లు రాలుట, చేయి అంతా రక్త మగుట చూచి తెల్లవోవును)

కేశవ—(శాస్త్రిగుండెలమీఁద తన్ని పడద్రోసి వక్షస్థలమున అడుగు వేసి త్రొక్కి నిలిచి) పాపీ, కనకాంగిని రంగయ్యకు కూర్చితివి గాదా? (మరల తన్నును)

నారాయణ—(నెత్తిబాదుకొని) గడ్డితిన్నాను. క్షమించండి. (చేతులు జోడించి మ్రొక్కును)

(వెంకయ్య వైటికి వచ్చును. నారాయణశాస్త్రి సిగ్గుచేత మొగము త్రిప్పుకొనును)

వెంకయ్య—నాయనా, పండ్లూడినవి. రక్తము కారుచున్నది. ఇఁక స్వారస్యము లేదు. విడువుము.

కేశవ—నీకు చాలునా?

నేపథ్యమున

సుబ్బశాస్త్ర్యా, వాకిట్లో కొంప మునుగుతూంటే దొడ్లో దాసీదాంతో సరసా లేమిటోయి?

వెంకయ్య—చచ్చినపాము. ఇఁక విడువుము.

(అప్పుడు రభసముతో సుబ్బయ్య ప్రవేశించును)

సుబ్బయ్య—కడిచి ప్రాణాలతో ఎక్కడికి పోతాఁడు?

బండివాఁడు—(కిటాలున ఇవ్వలకు వచ్చి సుబ్బయ్య కెదురుపోయి) నోరెత్తితే పళ్లూడఁగొడతాను. కదిస్తే గుండెలు పగల్దన్నుతాను.

సుబ్బయ్య—(తెల్లవోయి నిలిచిపోవును)

వెంకయ్య—(సుబ్బయ్యను చూచి) ఒకసారి నీకు మంగళాష్టకాలు అయినవి. చాలదా?

బండివాఁడు—సెలవియ్యండి దొరగారు.

వెంకయ్య—ఊఁడుముండరా. వానిమీఁదనా నీసాము?

కేశవ—బాబయ్యా, (నారాయణశాస్త్రిని చెప్పులకాళ్లతో దొక్కించి) వీఁడు బ్రాహ్మణచండాలుఁడు. తాఁకగూడదు. ఇఁక పోదమా?

వెంకయ్య—రా నాయనా.

కేశవ—శివాలయమునకుఁ బోయి స్వామిదర్శనము చేసికొనిగాని నేనింటికి రాకూడదు.

వెంకయ్య—అక్కఱలేదోయి. సాలగ్రామతీర్థ మిచ్చెదనులే.

కేశవ—సరే.

(కేశవరావు, వెంకయ్య, బండివాఁడు నిష్క్రమింతురు. శాస్త్రి లేచి కూర్చుండును. సుబ్బయ్యసమీపించును)

నారాయణ—కమ్మేఁదూ. ముందుఆసుపత్రికి వెడదాము.

సుబ్బయ్య—తరవాత?

నారాయణ—మేజిస్ట్రీటుకు చేరికే. కనకాంగినాచేతి బొమ్మనైయున్నది మేజిస్ట్రీటు రంగేళీపురుషుఁడు. కేశవరావునకు ఖైదు తప్పదు.

తెరదించవలెను.

షష్ఠాంకము—ప్రథమరంగము

—::O::—

కేశవరావుగృహము

(శివాసీమీదగోపాలశాస్త్రి, వేంకటరాయఁడు, బ్రహ్మానందభారతీస్వాములవారు ప్రవేశింతురు)

బ్రహ్మానందభారతి—బావా, నిజముగా నేను తొందరపడినాను. బండి యెక్కుచుండఁగా కేశవుఁడు పదిసారులు పిలిచెను. కోపమునుపట్టజాలకపోయినాను. కలకత్తా చేరిన తరువాత "అయ్యో, పలుకకపోయితినే" యనితహతహపడినాను.

గోపాలశాస్త్రి—మనస్సునరవంతయైనఁ లోఁగదీసికొనలేనపుడు సన్న్యాశ్రమములేల? మీమాటలు, మీపిలుపులు, మీయలజడి యివియే నైజసన్న్యాసులకు అర్హములై యున్నవా? ఎవరయినఁ జూచిన భిక్షుకులైనఁ జేయుదురా?

బ్రహ్మానంద—నీవు చెప్పినది నిజమే. అయితే జరిగిపోయినదానికి ఏమి చేయవచ్చును? నేను ఎక్కడికీ భిక్షకే పోను. శివాలయమువద్ద మఠమునిర్మించుకొని శిష్యులకు పాఠములు చెప్పుచునుందును. మా వెంకయ్యద్వారా ఇంటిలోని క్షేమసమాచారములుమాత్రము తెలిసికొనకుండ నుండలేను.

వేంకట—మఠములో నుండుటయే మంచిది. తమ దినపాఠమునకు కేశవరావు ఏర్పాటు చేయును.

బ్రహ్మానంద—అవును. వాఁడట్టివాఁడే. వాఁడు ఇంటిపెత్తనము చూచుకొనుచుండఁగా పైగానుండి పర్యవేక్షణము చేయు యోగముమాత్రము నాకులేకపోయినది. కావైతే యిప్పుడు సంసారభారమంతా వానిమీఁద నపడినది. నేను మాత్రము దూరముగానుండవలసివచ్చినది.

గోపాల—కడచినదానికి ఏమిలాభము? ఈస్థితియైనఁ చెడకుండ చూచుకొనుటమంచిది.

(అప్పుడు వెంకయ్యకేశవరావుప్రవేశింతురు. కేశవ రావు అందఱకు సాష్టాంగపడును.)

గోపాల—(లేవదీసి) నాయనా, విచారింపకుము. ఏదో గ్రహము వక్రించుటచే ఇట్లు జరిగిపోయినది.

బ్రహ్మానంద—నాయనా, ఇట్లయిపోయినావు. నేను తొందరపడి నిన్ను ఒంటిగానినిఁ జేసినాను.

వెంకట—బావా, దౌర్భాగ్యదేవత రెండుమాసములు నిన్ను బాధించినది. దాని శక్తి సన్నగిల్లినది. ఇఁక వగపు వలదు.

కేశవ—(తలవంచుకొని) పశ్చాత్తాపము గలిగినది. బుద్ధి వచ్చినది. అందఱూ క్షమింపవలెను.

గోపాల—క్షమించుట కేమున్నది? కుత్సితము, దుస్సహవాసమును. ఇంత వేగముగా మేల్కొనినందులకు మాకు సంతోషముగా నున్నది.

కేశవ—(తండ్రియొద్దకుఁ బోయి శిరము వంచుకొనియే చేతులు మోడ్చి) "నాయనగారూ" అనుటకుమాఱుగా "స్వామీ" అని పిలువవలసి వచ్చినది. ఇది నాకు స్వయంకృతాపరాధము. మీరిఁక నెక్కడకూ పోవద్దు. వారము దినములలో శివాలయమునొద్ద మఠము తయారగును. అందు ఉండి మమ్ము కాపాడుచుండఁగోరెదను.

బ్రహ్మానంద—(కేశవుని శిరమునఁ జేయిడి) వత్సా, విచారము వలదు. అట్లే చేసెదను.

గోపాల—(వెంకయ్యతో) బావగారూ, అప్పుడుగాదిప్పుడు చెప్పండి. మీ ఋణము తీర్చుకొనుటకు మార్గములున్నవా?

వెంకయ్య—(చేతులు జోడించుకొని) మహాత్మా, అట్లనవద్దు. నేను చేసిన దేమీ లేదు.

వెంకట—అంతా మీరు చేసినదే. మీరు నడుము కట్టుకొనకున్న కేశవరావు ఇంత సులభముగా తేలకపోయియుండును.

వెంకయ్య—మీరు గోరంతలు కొండంతలు చేయుచున్నారు. శాస్త్రగ్రాహకత్వము ప్రజ్ఞాకత్వంత లేదు. ఒక్క ప్రార్థనామార్గము గలదు. కోర్టులకెక్కి కేసి వారముగూడ గాలేదు. మజిల తెలియనంతవరకును మీరిక్కడనుండి నన్ను కేశవరావును దిద్దుకొనెదను.

బ్రహ్మానంద—అవీ కొంచముసిగినవే. అల్లుడా, వయసున నీవు చిన్నవే; గాని బుద్ధికి బృహస్పతివి. కేశవుని మార్గమును నిష్కంటకము గావింపుము.

గోపాల—పెద్దల యానతి మీఱరాదు. ఉండి వారిని సంతోషపెట్టవోయి నాయనా!

వెంకట—చిత్తము. వెంకయ్య మామగారికి నామీద ఇంత అక్కసు ఏలనో తెలియదు. వారు మాటిమాటికి నాకు ముందరికాళ్లకు బంధము వేయుచుందురు.

వెంకయ్య—అను కేమన్నను సంతోషము. రేపే ఏలూరు వెళ్లి నాతో మాత్రను దీసికొనివచ్చెదను. (గోపాలకృష్ణ స్త్రీదెస జూచి) తామున్ను, అక్కగారును గూడ వారము దినములవఱకు ప్రయాణ ప్రస్థానము సేయునద్దు.

బ్రహ్మానంద—అవును.

గోపాల—కమ శలవు.

వెంకట—మామగారూ,

వెంకయ్య—సెలవీయవలెను.

వెంకట—ఎవని జీవితమున మొదటి పొరపాటే గొప్పదగునో వాని జీవితమున మఱి పొరపాటులు జరుగవు. కేశవరావు కన్నులు తెఱచిన తరువాత చేసిన పని యిదియే. ఇదియే గొప్పపొరపాటులలో చేరిపోయినది. ఇంక ఈతండు పొరపాటుపడడు.

వెంకయ్య—చిత్తము. చాల విలువగలైనమాట సెలవిచ్చినారు.

వెంకట—మేడమీదలక్ష్మి ఇకనినిమిత్తము నిమిషములు యుగములుగా గడుపుచున్నది. సెలవీయవలెను.

బ్రహ్మానంద—నకళ్యము తీసికొనిపొమ్ము.

వెంకయ్య—ఇదే ముఖ్యమైనది.

గోపాల—నాయనా, లక్ష్మి పసిబిడ్డ. మర్యాదగా మసలుకొనుమనుము.

బ్రహ్మానంద—బావా, నీవు ఇప్పుడు ఉపదేశింపనక్కఱ లేదు. మీ వంశమున అందఱియందును ఉన్న సుగుణములు అన్నియూ ఒక్క లక్ష్మియందే యున్నవి.

వెంకయ్య—ఇంత చిన్న వయస్సులో ఇంత సౌజన్యమును చూడలేదు. మాయింటికి దీపముగా నున్నది లక్ష్మి.

గోపాల—ఇంత స్వల్పకాలములో వివాహానుగ్రహమును పూర్తిగా సంపాదించుకొనిన మా లక్ష్మి అదృష్టవంతురాలు.

వేంకట—బావా, రమ్ము. (కేశవుని చేయి పట్టుకొనును)

కేశవ—బావా, మొగము చెల్లుట లేదోయి.

వేంకట—పెద్దవాడా, మనము చిన్నవాళ్లము. పొరపాటులు వచ్చుచునే యుండును. బెంగపెట్టుకోకు. (అని కౌగిలించుకొని తీసికొనిపోవును)

వెంకయ్య—స్వామీ, వేంకటరాయుడుగారిని జూచిన నాకు బ్రహ్మానంద మగుచుండును. ఇంత చిన్నతనమున ఇంత సౌజన్యము పొందుట చూడము. బుద్ధిలో ఇంతవాడు మఱిలేడు.

బ్రహ్మానంద—నీవు చెప్పునది హీనోక్తి గాని అతిశయోక్తి గాదు.

గోపాల—అంతా పెద్దల యాశీర్వచనము.

(అప్పుడు వేంకటరాయుడు ప్రవేశించును)

బ్రహ్మానంద—వేంకటరాయని వెంకయ్యను జూచి) వీరు మాట్లాడుచుండుడు (గోపాలశాస్త్రితో) బావా, నీతో కొన్ని సంగతులు చెప్పవలసి యున్నవి. ఇటురమ్ము.

గోపాల—నాతోకంటె మాచిట్టిబాబుతో చెప్పుటమంచిది. అయినా రండు.

(ఇరువురు నిష్క్రమింతురు)

వేంకట—మామగారూ, ఇఁక సెట్టిబాకీ నిలిపియుంచుట యెందులకు, వడ్డీనష్టము.

వెంకయ్య—క్షణము ఉంచగూడదు. ఉంచవలసిన పనిలేదు.

వేంకట—మీవద్ద కేమాత్రము చేరినది?

వెంకయ్య—రొక్కము ఐదువందల పైచిల్లర మాత్రమే. బంగారము ఇప్పుడు కదుపవద్దు.

వేంకట—దానిసంగతి తరువాత యోచింతము. తరువాయి ఇచ్చెదను. సెట్టివద్దకుఁబోయి "కేశవరావువంటికుమారుఁడు నీకును కలఁడు. ఎప్పుడుతండ్రి చాటువానికి ఋణము పెట్టవద్దు. అది ముందుముందు సర్వనాశమునకు హేతువగు" నని చెప్పిసొమ్ము ఇచ్చివేసిరండు.

వెంకయ్య—అక్కఱలేదు. సెట్టికి ఈయవస్థ చాలదినములక్రిందటనే ప్రారంభమైనది నిన్నరాత్రిపాపపుకుండ బ్రద్దలైనది.

వేంకట—ఈమాట ఉగ్ఘాటించి మఱీ రండు.

వెంకయ్య—చిత్తము.

తెరదించవలెను.

షష్ఠాంకము—ద్వితీయరంగము

అంతఃపురము

(సాష్టాంగపడికేశవరావు అతనిని లేవనెత్తుచు లక్ష్మి ప్రవేశింతురు)

లక్ష్మి—అయ్యో, నాకీపాపము నేలఅంటఁగట్టెదరు! నేను మీయెడల నేమి అపరాధము చేసినాను? (లేవనెత్తును)

కేశవ—(లేచిపోవుచుండి) లక్ష్మీ, నేను చండాలుఁడను. ఏమియు నెఱుఁగని నిన్ను యమయాతనపాలు చేసినాను.

లక్ష్మి—(భర్తచేతులు పట్టుకొని) మీరిట్లనవద్దు.

కేశవ—నీపాదములంటుటకైన నాకర్హత లేదు. నేను పాపాత్ముఁడను.

లక్ష్మి—నేను మీపాదములు పట్టవలసినదానను. మీరు నాశిరమున మీపాదమును ఉంచవలసినవారు.

కేశవ—అయ్యో, పతివ్రతా, నేను నీశిరమున పాదము పెట్టి నిన్ను పాతాళమునకు త్రొక్కి వేయలేదా?

లక్ష్మి—మీరిట్లనవద్దని మఱల ప్రార్థన. మీరేమి చేసిన అదియే నాకు పరలోకమున ఆధారము.

కేశవ—గోలా, నీయెదుట నిలుచుటకేని నాకర్హత గలదా?

లక్ష్మి—నన్నేల శూలములతో నొప్పించెదరు?

కేశవ—అమృతకలశమును కాలితోఁ దన్నివేసి మద్యభాండమును చేఁబట్టిన అధముఁడను. సిరిని నిరాకరించి పెద్దమ్మనాశ్రయించిన అభాగ్యుఁడను. నీపేరు ఉచ్చరించుటకైన నాకు అధికారము గలదా?

లక్ష్మి—అయ్యో, ఇదేమి విపరీతము? ఇంకను నామీద అనుగ్రహము కలుఁగలేదా? (పాదములు పట్టుకొనును)

కేశవ—లక్ష్మీ, నామీఁది కోపమును మానవా? నాయెడల ననుగ్రహము పూనవా? నన్ను క్షమింపవా?

లక్ష్మి—అకటా! మీమాటలు నేను వినలేను. నాహృదయము బ్రద్దలయి పోవుచున్నది.

కేశవ—లక్ష్మీ, వలదువలదు. నీహృదయమును నేను ఎఱుఁగుదును. ఎఱిఁగియుండియే చెడితిని. నీవు నాహృదయక్షేత్రమున ప్రవహింపఁజేసిన ప్రణయవాహినిలో విషము కలుపుకొన్నాను. అయినను నీవు తొల్లిటి ప్రణయస్వరూపమవే. శక్తి నీపట్టినయుంటె మాహాత్మ్యమునకు గుఱుతు.

లక్ష్మి—నేను మీయెదుట మాటలాడఁజాలను. నన్ను ఆయాసపెట్ట వద్దు. నన్ను రక్షింపుఁడు. (మఱలపాదములు పట్టుకొనును)

కేశవ—(చేతులుపట్టుకొని) లక్ష్మి, వలదు. ఇది నేనుచేయవలసిన పని. మీయమ్మగారు ఎక్కడనున్నారు.

లక్ష్మి—పిలుతునా?

కేశవ—వలదువలదు. నన్నే వారిచెంతకు గొనిపొమ్ము. నన్ను వారి పాదములమీద పడవేయుము. నాయెడల అనుగ్రహము చూపవలసిన దనినీవు ప్రార్థింపుము.

లక్ష్మి—పార్వతీ,

నేపథ్యమున

ఏమి తల్లీ,

లక్ష్మి—అమ్మగారి దర్శనమునకు వచ్చుచున్నాము.

నేపథ్యమున

రావచ్చును తల్లీ.

కేశవ.—ముందు నీవు నడువుము.

లక్ష్మి—దయచేయండి. (చేయి పట్టుకొనును)

తెరదించవలెను.

షష్ఠాంకము—తృతీయరంగము

వేశ్యావాటిక

(ఒక యింటియెదుట సుబ్బారాయుఁడు వేంకటరావు ప్రవేశింతురు)

సుబ్బారాయఁడు—వేంకటరావుగారూ,

వేంకట—ఏమి సెలవు?

సుబ్బా—ఒక ప్రయోజనము నిమిత్తము నేఁడు మిమ్ము పోలీసుస్థలమునకు తీసికొనిపోవుచున్నాను.

వేంకట—ప్రయోజనము సిద్ధించినచో బెంగ ఉండదు.

సుబ్బా—ఉన్నవానిలో మంచి స్థలము. నాజీవితమున ప్రప్రథమమున ఒక్కమారుమాత్రమే గురుదక్షిణ స్వీకరించుట కొప్పుట కలిగితినో అక్కడకే మిమ్ము కొనిపోవుచున్నాను.

వేంకట—అయితే మరీ సంతోషము.

సుబ్బా—ఇదిగో ఈయిల్లు సుభద్రాచలము అను సానిది. ప్రఖ్యాతి పొందిన సానులలో నిది యొకతె. ఈలోపలకే మనము పోవలయును. దయ చేయండి.

(ఇరువురు గుమ్మమెక్కి లోపల ప్రవేశింతురు)

సుబ్బా—మన మెవరికోసము వచ్చితిమో వారితో మాత్రమే యింటి వాండ్రతో మీరు మాట్లాడ నక్కఱ లేదు.

వేంకట—చిత్తము.

(అప్పుడు సుభద్రాచలము ప్రవేశించును)

సుభద్రాచలము—నమస్కారములు. కూర్చుండవలెను.

(ఆగంతుకులు కూర్చుందురు)

సుభద్రాచలము—అలస్యమైనదే యని యెదురు చూచుచున్నాను. ఇక లోపలకు పోదునా?

సుబ్బా—ఏమి వేంకటరావుగారూ, మీరు సిద్ధముగ నున్నారా?

వేంకట—చిత్తము.

సుబ్బా—ఇటురా. (అని సుభద్రాచలమును కొంచెము దవ్వునకుఁ గొనిపోయి చెవిలో నేమో చెప్పును)

సుభద్రాచలము—(మందహాసము చేయుచు) అయ్యో. సిగ్గులచేటు.

సుబ్బా—తప్పదు. మేము చూడవలసిన స్థితి యదే.

సుభద్రాచలము—(అర్థాంగీకారముతో) సరే మరీ. మీయాజ్ఞ తప్పదు నన్ను ముందు పోనిండు. తరువాత అయిదు నిమిషములు తాళుండు.

(వెడలిపోవును)

సుబ్బా—నీవే ముందు పొమ్ము. మేముపోయిన కేమున్నదీ? (వేంకటరావును తనవద్దకు పిలిచి) మీరు గదిలో ముందు ప్రవేశించవలెను. ఇక్కడ నుండుడు. (అని తన ముందు నిలువుకొనును)

వేంకట—నాకు కాళ్లు వడకుచున్నవి.

సుబ్బా—ఏల?

వేంకట—రారానిచోటికి వచ్చితి మనీ.

సుబ్బా—ఈభయ మెప్పుడూ ఉండునట్లు చూచుచున్నాడు. (అంతట ఒక తెర లేచును. ఎదుట కుర్చీమీద సాంబశివరావు కూర్చుండియుండును. సాంబశివరావు ఒడిలో సుభద్రాచలము కూర్చుండియుండును. ఒకబల్లమీద తోలుపెట్టె, పైతస్కూపు ఉండును)

సుభద్రాచలము—(పరసుని చుబుకము దువ్వుచు) రాజా, నాకుబనారసు చీర కొనిపెట్టవూ?

సాంబశివరావు—అలాంటి విదేశీగుడ్డలు ఇక పనికిరావు. రాట్నము కొనితెస్తాను. నూలు వడకుము. చీర నేయింతును.

సుభద్రాచలము—నేను కట్టలేను బాబూ ముతకచీరలు.

సాంబశివరావు—మఱియెట్లు? విదేశీగుడ్డ కట్టనని నాకు వ్రతం.

సుభద్రాచలము—ఇప్పుడేమి కట్టినావు?

సాంబశివరావు—నీపోరు పడలేక నీయింట నున్నంతకాలం గ్లాస్గో కట్టుచున్నాను.

సుభద్రాచలము—కనుక బనారసు చీర కొను. నీవ్రతము నీవు కట్టుకొనిన పెండ్లాము వద్ద చెల్లించుకో. ఇక్కడకు గత సంవత్సరములనుండి సంవత్సరమునకు మూడు బనారసు చీరలు కొంటున్నావు. ఇప్పుడీ వికారమేం? బనారసు చీర రేపు కొనక తప్పదు. ఊఁ. ఇదిగో ఇదేచెప్పడం

సాంబశివరావు—సరేలే. ఏదీముద్దు?

సుభద్రాచలము బుగ్గ ఇచ్చును. సాంబశివరావు ముద్దుగొనును. ఈ సమయములో సుబ్బారాయుడు వేంకటరావును ముందునకు త్రోసి

తాను వెనుకకుఁ బోవును,

వేంకట—(ధైర్యముగా నిలిచి) శివరావు? (అనినిలుచును)

(సాంబశివరావు వెల్లవోవును. సుభద్రాచలము లేచినిలుచును. పిగ్గువడిన సాంబశివరావు లేవలేక కూర్చుండియే యుండును)

వేంకట—సాంబశివరావు!

సుభద్రాచలము—(మహాకోపముతో) ఎవరు మీరు?

వేంకట—సాంబశివరావు!

సాంబశివరావు—అసమయమున వచ్చుటయే గాక ఇంకను వెంటిగొద వేల? (కుర్చీలో సరిగా కూర్చుండును)

వేంకట—నీవు ఇక్కడి కేల వచ్చితివి?

సాంబశివరావు—వైద్యమునకు. నీ వెందుకు?

వేంకట—నిజము చెప్పుము. ఇక్కడి కెందులకు వచ్చితివి?

సాంబశివరావు—నాగరికత తెలియని పూర్వకాలపు మనుష్యునివలె—కోయవానివలె—కొండవానివలె ప్రవర్తించుచున్నావు. (కొంచెము కోపముతో) నీ వెందులకు వచ్చితివి?

వేంకట—నిన్ను చూచుటకు (చిఱునవ్వు నవ్వును)

సాంబశివరావు—నేను నీకొఱకే వచ్చి యిక్కడ కనిపెట్టుకొని యున్నాను

వేంకట—తోచినది యిప్పటికి యుక్తి. అయితే ముందు వచ్చి యేమి చేయుచున్నావు?

సాంబశివరావు—ఇంక సహింపఁజాలను. అవతలకు పోయెదవా లేదా?
(కుర్చీమీదనుండియే యార్భాటము సేయును)

వేంకట—నీ భేషజములకు నేను జడియను.

సుభద్రాచల—అయ్యో, పాపి, సరకు మూసరపాలాడుకొనుచుండగా—

సాంబశివరావు—(చేయి జాడించుకొని తనలో) చంపేసిందిరా!?

సుభద్రాచలము—ఇట్టిసమయములో వచ్చుటయే గాక పైగా పోటు

మాట లాడెద రేల?

వేంకట—నీకు కోపము వలదు. ఇదే పోవుచున్నాను. క్షమింపుము.

(బయలు దేఱును)

సుభద్రాచలము—(వెంటగుమ్మముకడకును వచ్చి) సరసం తెలియక పోతే సరి. చదువుకోంగానే సరా? ఇలాంటి మొంగాలే సానియింటికి రావలసినవి. (అని తలుపు వేసికొనును)

వేంకట—(ఇవతలకు వచ్చి సుబ్బారాయునిఁ గలిసికొనును. సుబ్బారాయఁడు నవ్వుచుండును)

వేంకట—చాలునిఁక దయచేయండి.

సుబ్బారాయఁడు—తీఱెనా మీ గొప్ప సందేహము?

వేంకట—తీఱినది. ఇక్కడ కాదు. రండి.

(అని యిరువురు వీధిలోనికి వత్తురు)

వేంకట—హరహరా, ఏమి కాలమండీ. ఏమి పోగాల మండీ వీనికి? సానులను నాశనము చేసెదనని వ్రతము. సానిని ఒడిలో కూర్చుండఁబెట్టుకొని ముద్దులాట. ఛీ, ఎవనిని నమ్మకూడదండీ.

సుబ్బా—మీపుణ్యమూరొ ఈదెబ్బ అందఱిమీఁదికి విసరకండి.

వేంకట—అంతా ఇట్టివాళ్లే యుంటారా? వేశ్యాబహిష్కారమునుగుఱించి వైద్యము ప్రారంభించినప్పటినుండీ అనగా పదునైదేండ్లనుండీ వీఁడు చేయు ఆర్భాటమునకు మేర లేదు.

సుబ్బా—పదియేండ్లనుండి యీయన ఈవృత్తిలో నున్నట్లు సాని మాటలవలనమీరు గ్రహించియే యుందురు.

వేంకట—అవును. హృదయమును దహించుకొని పోవుచున్నది. గ్లాస్గో మల్లుగూడ కట్టినాఁడు.

సుబ్బా—అది సానియింటి వేషము

వేంకట—వీని పిండాకూడు. మొన్న మదరాసులో జరిగిన కాంగ్రెసు

మిటీమీటింగులో వేశ్యాబహిష్కారము జనులకు బోధించు నుపాయములను సూచించుటకు ఒక కమిటీ యేర్పఱుపఁబడినది. దానికి వీనిని జనరల్ సెక్రటరీగా నియమించినారు.

సుబ్బా—చిత్రము.

వేంకట—వీఁడు దొమ్మలాడి అపదవి పుచ్చుకొన్నాఁడండీ.

సుబ్బా—చూచినారా?

వేంకట—ఛీ, వీనిబ్రతుకు కాలా.

సుబ్బా—సెల వయితే ఇంకొక చిత్రము చూపెదను.

వేంకట—ఏమిటది?

సుబ్బా—ఈయనకు అవీధిని ఒక భోగముది ఉన్నది. ఇది సానిది.

వేంకట—అది యొకటా?

సుబ్బా—ఇది శిష్యురాలు గనుక చెప్పిన మాట వినునని యిక్కడకు తీసికొనివచ్చినాను. అక్కడఁగూడ అభ్యంతరముండఁగూడదు. పోవుదమా?

వేంకట—వలదువలదు. ఇది చాలును. రెండు మాటలు పరీక్ష సేయుటకుఁ బోయిన మూఁడవ మాటు మనస్సు స్వాధీనము తప్పి పోవచ్చును.

సుబ్బా—అవును. తరువాత ఏమనుకొనినను ప్రయోజనము లేదు. మిమ్ము వ్రతము చెఱచి సానియింటికి తీసికొని వెళ్లినందులకు క్షమింపవలెను. (చేతులు పట్టుకొనును)

వేంకట—అక్కఱలేదు స్వామీ, మీరు మూసికొనిపోయిన నాకన్నులు తెఱచినారు. లోకములో ఎన్ని చిత్రాలు ఉన్నవండీ?

సుబ్బా—నాయనా, మీరేమి చూచినారు? ఇలాటివాళ్లు నాకండ్ల యెదుట లక్ష లైనారు.

సీ. "ఇదె రాజమండ్రి వెళ్లెద" నంచు బండెక్కి
వేశ్యవాకిలి తట్టు క్రీడ రోకఁడు
"పవళింపు, చీట్లాడి వత్తు" నంచు నిశీథ

గణిక యింటికేగ దేయు కరణి మూకలను
"గంధి చెప్పిన గణికల జాడవ" వ్రతము
స్వయముంచుకొను వలెంటియరులకంటు,
"డ్యూటీ" కటకల్లు దాటి రాగసుల సాని
తో సుఖంబుండు పోలీసు లోకంబు.

సీ. వైద్యాగారమందు సరస్సు-స్త్రీ బదులు గానిరో
కనుగొనెద నంచు కాంగ్రెసు కమిటీ కధిపుర
దేవుడు, రేయెలా యుటంచు చీకటి నెంద కోని
చనుచునే యింగ్లీషు భోగాల సరసములకు.

వేంకట—ఎన్ని తమాషాలైన నుండవచ్చును.

సుబ్బా—కావున నాయనలారా! భారతజాతియొక్క సాంప్రదాయము మరియింత కాలము వేశ్యాభోగానికేమియు సాధ్యము గాదు. ప్రయత్నించినకొలంది చెడును. దాని కనువేసిన యుక్తులన్నియూ, వెచ్చించినధనమూ, గడచిన కాలమూ వ్యర్థములు. మీదేశమున వేశ్యాజాతియనునది యుండదేని గ్రామాదులని తిలంగాణ లేని పాశ్చాత్యుల సంఘసంస్కరణములన్నిటిని అనలంభింపుడు.

వేంకట—అట్లయిన భారతీయుల పద్ధతియే పోవును. అది వలనుపడదు.

సుబ్బా—కానిచో ఇది సాధ్యపడదు.

వేంకట—నిశ్చయమే.

సుబ్బా—సౌశీల్యవంతులైన మీసత్ప్రవర్తనములు కల్గినదులకానందము. దయచేయుండి స్వామిధర్మకములకు చేసే యానందిస్తుని.

...గదించవలెను.

...సంపూర్ణము

DBA000005244TEL

National Library,
Calcutta-27